ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, డిసెంబర్ 23, 2025 | సంపుటి - 22 | సంచిక 91 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

మీరు హైప్‌లో ఉన్నారు

# మేం ప్రజల్లో హోప్ సృష్టిస్తున్నాం



- 'గేట్ పాస్' సంస్కృతిని రద్దు చేసి, అందరినీ కలుపుకొని పోతున్నాం
- బీఆర్ఎస్ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు ఘాటు వ్యాఖ్యలు



హైదరాబాద్, డిసెంబరు 22 (నినాదం):

తెలంగాణలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ సమ్మిట్ రాష్ట్ర ప్రతి ష్టను ప్రపంచ స్థాయిలో గణ నీయంగా పెంచిందని ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ సమ్మిట్ వల్ల ప్రపంచవ్యాప్త పారిశ్రామికవేత్తలు తెలంగాణపై ఆకర్షితులవుతున్నా రని ఆయన పేర్కొన్నారు. అయి తే, సమ్మిట్ విజయాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు (కేసీఆర్) తక్కువ చేసి మాట్లాడ టాన్ని మంత్రి తీవ్రంగా ఖండిం చారు. రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేదని ఆయన వ్యాఖ్యలు సూచిస్తున్నాయని శ్రీధర్ బాబు మండిపడ్డారు. సమ్మి ట్‌లో 5 లక్షల కోట్ల రూపాయ లకు మించిన పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయని మంత్రి వెల్లడించారు. వీటిని కేసీఆర్ తేలికగా తోసిపుచ్చడం సరికాదని ఆయన అన్నారు.

## తెలంగాణా లైఫ్ సైన్సెస్ డైరెక్టర్, సిఇఓగా సర్వేశ్ సింగ్

లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణా నూతన ఆవిష్కరణల్లో మరింత వేగంగా దూసుకె ళ్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణా బయోసైన్సెస్ డైరెక్టర్, సిఇఓగా బాధ్యతలు స్వీకరించిన సర్వేశ్ సింగ్ సోమవారం నాడు సచివాలయంలో తనను కలిసిన సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

వివరాలు 2

భారత్, న్యూజిలాండ్‌ల మధ్య

# స్వేచ్ఛా వాణిజ్యం

## ఇరు దేశాల మధ్య కుదరిన ఒప్పందం



6

న్యూఢిల్లీ,డిసెంబర్22(నినాదం):

భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకు న్నాయి. భారత్` న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు.

## అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

25 ఎకరాలు కేటాయింపుకు ప్రభుత్వం అనుమతి

కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంక టేశ్వర స్వామివారి వైభవాన్ని, ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడిరది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది.



6

## ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రెండు నౌకలు

### రష్యా అధికారుల ధృవీకరణ

మాస్కో, నినాదం:

ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రెండు నౌకలు దెబ్బతి న్నట్లు రష్యా అధికారులు సోమవారం తెలిపారు. డ్రోన్ దాడిలో రెండు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నా యని, నౌకల్లో మంటలు చెలరేగాయని అన్నారు.

## రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష

### ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్

ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

పగలు మున్సిపాలిటోళ్లు

# రాత్రి కాంగ్రెస్ గూండాలు

- పేదల ఇండ్లను కూలుస్తున్నరు
- ఇద్దరివీ ఇల్లీగలే,అన్నీ దుర్మార్గాలే
- బీఆర్ఎస్ నేత కౌశిక హరి
- ఆగని నిరసన, బాధితులకు పెరుగుతున్న ఆదరణ



ధర్నాలో కూర్చున్న మహిళలు



గోదావరిఖని,డిసెంబరు22(నినాదం):

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కూల్చివేత లపై విపక్షాల నిరసన దీక్షకు దినదినం మద్దతు పెరుగుతోంది.ఉన్న ఉపాధిని కోల్పోయిన బాధితుడు మల్లేష్ కుటుంబానికి అఖిలపక్ష నేతలతోపాటు జనం మద్దతుకూడా తోడవుతోంది. దీనిలోభాగంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ధర్నాలో రాష్ట్ర నేత కౌశిక హరి మాట్లాడారు. రామ గుండం ప్రాంతంలో పగలు మున్సిపాలిటీవాళ్లు, రాత్రి కాంగ్రెస్ గూండాలు పేదల బతుకుల్ని కూలు స్తున్నారని ఆరోపించారు. వేల కుటుంబా ల నీడను కూలుస్తుంటే వారి పిల్లల మనసుల్లో సమాజ వ్యవస్థపై దుశ్చభావం పడే అవకాశ ముందన్నారు. అధికారులు ఇది అర్థంచేసు కుని ఈ విధ్వంసాన్ని ఆపాలని హరి విజ్ఞప్తిచే సారు. మూడు సార్లు ఓడిపోయినందుకే నీవూ నీ పిల్లలు ఏడిస్తే, 30 ఏండ్ల పేదల శ్రమను,వారి బతుకులను కూలిస్తే వారెంతబా ధపడతారనేది నీకు తెలియదా అని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ను ప్రశ్నించారు.కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు సైతం ఆలోచించుకోవా లని హరి సూచించారు. ఏదో ఆశకో,భయా నికో పక్కనే గల కుటుంబం కూలిపోతున్నా స్పందించకుంటే తమ రాజకీయ భవిష్యత్తూ కనుమరుగవుతుందన్నారు.ఇకనైనా మక్కాన్ సింగ్ జపం మానండని ఆయన హితవు పలికారు.

### ఎమ్మెల్యే ప్రజల్ని గోసపెడుతున్నడు

**- బీజేపీ నేత కొండపర్తి సంజీవ్ కుమార్**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి పేరుతో గోదావరిఖనిలో జరు గుతున్న కూల్చివేతల పర్వానికి బిజెపి ఏనాడు అడ్డు తగలలేదని బీజేపీ నేత కొండపర్తి సంజీవ్ తెలిపారు. ప్రజల ద్వారా మెజార్టీతో గెలిచిన తమని ప్రతిపక్షాలు

▸▸తరువాయి2లో..

ప్రత్యామ్నాయం చూపకుండా

## పేదల్ని రోడ్డున పడేస్తున్నరు

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రోడ్డుపై ధర్నా, పోలీసుల రాకతో తీవ్ర ఉద్రిక్తత

గత రెండేళ్లుగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేతల పర్వం కొనసాగుతుంద న్నారు. అభివృద్ధి పేరిట దుకాణాలు కుల్చుతూ వారికి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా సామాన్యుల జీవితాలను రోడ్డున పడే స్తున్నారన్నారు. కమీషన్ల కోసమే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కూల్చివేతలకు పాల్పడు తున్నారని చందర్ ఆరోపించారు. గతంలో గాంధీ మార్కెట్, ఎన్టీపీసి, లక్ష్మీ నగర్, ఓల్డ్ ఆశోక్ టాకీస్ సహా స్థానిక చౌరస్తాలో కుల్చిన దుకణాలకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఆ దుకాణాలు తిరిగి నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా ఎమ్మెల్యే కారణంగా రోడ్డున పడ్డ లలిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీగా అండగా ఉంటామని వెల్లడించారు.లలిత న్యాయం కోసం చేస్తున్న పోరాటం కేవలం తనకోసమే కాదని, ఈ ప్రాంతంలోని అనేక కుటుంబాలకు జరిగిన అన్యా యానికీ వర్తిస్తుందన్నారు. ఇందుకు అందరూ



సహకరించి కూల్చి వేతల కారణంగా రోడ్డున పడ్డ కుటుంబాలు ఆమెకు మద్దతుగా నిలవాలని చందర్ పిలుపు నిచ్చారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేవరకు కదిలేదిలేదని రోడ్డుపై బైటా యించారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొ నగా, స్థానిక పోలీసులు చందర్ ను అరెస్టు చేసి ఎన్టీపీసీ ఠాణాకు తరలించారు.

# సారధులొచ్చారు..

## పండుగ వాతావరణంలో ప్రమాణ స్వీకారం

### పంచాయతీ ఆఫీస్లు సందడి

- గెలుపు దాహంతో ఇష్టమొచ్చిన హామీలు.. లక్షల్లో ఖర్చు
- రెండేళ్లు పాలకవర్గాలు లేక నిండుకున్న నిధులు
- అభివృద్ధి బాట పట్టిస్తారా.. ఆగం పట్టిస్తారా..!?
- ఐదేళ్లు సుపరిపాలన అందిస్తేనే భవిష్యత్
- నూతన ప్రజాప్రతినిధుల పాలన షురూ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్21(నినాదం)

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చాలా మంది సర్పంచ్ అభ్యర్థులు రూ.లక్షలు కుమ్మరిం చారు. గ్రామాల్లో ప్రచార సమయంలో అనేక హామీలు ఇచ్చారు. మరికొందరు ఓ అడుగు ముందుకేసి హామీలు అమలు చేస్తామంటూ బాండ్ పేపర్లు రాసిచ్చారు. ఇంకొందరు పెద్దలు, గ్రామ యువత ముందు ప్రమాణాలు చేశారు. వాటిని అమలు చేస్తామని మాటిస్తూ.. సోమవారం కొత్త పాలకవర్గాలు కొలువు దీరాయి. రెండేండ్లుగా బోదిపోయినా పంచాయతీ ఆఫీస్లు కొత్త కార్యవర్గం రాకతో సందడిగా మారాయి. ఇక నుండి పల్లెల్లో ప్రజా ప్రతినిధుల పాలన మొదలైంది.

### సవాళ్ల నడుమ సర్పంచ్ ల బాధ్యతలు..

జిల్లాలో 471 గ్రామ పంచాయతీలు ఉండగా..రెండు పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వచ్చే ఐదేళ్లు అనేక సవాళ్లను దాటాల్సి ఉంది. ఇప్పటికే గ్రామ పంచాయతీలకు నిధులు లేక కటకట నెలకొంది. ఇంటింటికి తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, రోడ్లు ఇతర మరమ్మతులతో




పాటు రోజువారీ నిర్వహణకు చిన్న చిన్న పంచాయతీలు ఇబ్బంది పడుతున్నాయి. గతంలో సర్పంచ్లు, ఇతర ప్రజాప్రతినిధులు చేపట్టిన పనులకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. కార్యదర్శులు సైతం కొన్ని చోట్ల డబ్బులు ఖర్చు చేసి ఎదురు చూస్తున్నారు.

### నిధులు వస్తేనే ముందుకు..

జిల్లాలో 471 గ్రామ పంచాయతీలు ఉండగా.. వీటిలో చాలా చోట్ల గ్రామాల్లో ఆదాయ వనరులు లేవు. జాతీయ రహదా రుల వెంట ఆనుకుని ఉన్న గ్రామాలు, గోదావరి, వాగుల తీరాల్లో ఇసుక రీచ్లు, సిమెంటు, ఇతర ఫ్యాక్టరీలు, ఖనిజ

▸▸తరువాయి2లో..

# అభివృద్ధి పనులపై ఆరా

## సీఆర్‌డీఏ అధికారులతో చంద్రబాబు సమావేశం

### జరుగుతున్న పనుల ప్రగతిపై సమీక్ష

2



అమరావతి,డిసెంబరు 22(నినాదం):

రాజధాని అమరావతిలో జరుగుతన్న అనేక పనులు, అభివృద్ధి పనులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీసారు. సోమవారం సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అమరావతి క్వాం టం కంప్యూటింగ్ సెంటర్ భవనాల టెండర్లను పిలిచే అంశంపై అథారిటీ సమావేశంలో చర్చించారు.

## బెల్టు షాపుల బెల్ట్ తీయండి

- ఆదాయం కాదు.. ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- అధికారులతో సిఎం చంద్రబాబు

5

లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధి కారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఎపిలో నిర్మించే చిత్రాలకు

## రాయితీలు ఇస్తాం

- ఉగాదికి నంది నాటకోత్సవాలను నిర్వహించే ఆలోచన
- జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ్ ఉత్సవాలు
- పోస్టర్ ఆవిష్కరణచేసిన మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి, నినాదం:

వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వీటిని తిరిగి అత్యంత వేడుకగా నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించను న్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు.

## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు.

వివరాలు 5



వివరాలు 5

ఎంజి నరేగాకు

# తూట్లు పొడవడం దారుణం

జిరామ్‌జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి • ఆర్ఎసెస్ భావజాలంతో పనిచేస్తున్న మోడీ

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగిన లెఫ్ట్ పార్టీలు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి `జి రాం జి 2025 (వికసిత్ భారత్`గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

## చెవిరెడ్డిని విచారించిన సిట్

### కల్తీ నెయ్యి వ్యవహారంలో

టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సోమవారం విచారించింది.

## అభివృద్ధి పనులపై ఆరా

రాజధానిలో అఖిలభారత సర్వీసు అధికారుల నివాసాలు, న్యాయమూర్తుల నివాసాల వద్ద అదనపు నిర్మాణాలపైనా సీఆర్డీఏ అథారిటీ సమీక్షించనున్నది. ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో మాట్లాడారు. రాజధానిలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖకు చెందిన యోగా, నేచురోపతి సెంటర్ నిర్మాణంతో పాటు పలు భూ కేటాయింపులకు సంబంధించి మంత్రుల ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలపై చర్చించారు. అమరావతిలో పంపింగ్ స్టేషన్లు, జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ఈ క్రమంలోనే జరీబు మెట్ట భూముల వర్గీకరణపై రాష్ట్ర స్థాయి కమిటీని నియమించే అంశంపై నిర్ణయం తీసుకోనుంది అథారిటీ సమావేశం. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్, సీఆర్డీఏ, ఏడీసీఎల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పగలు మున్సిపాలిటోళ్లు రాత్రి కాంగ్రెస్ గూండాలు

పనిచేయకుండా ఆపుతున్నాయని అధికార పార్టీ ఆరోపించడం సరి కాదన్నారు.అక్రమంగా, అన్యాయంగా చట్టానికి విరుద్ధంగా జరుగుతున్న చర్యల మూలంగా ప్రజలు గోసపడుతుంటే చూడలేక బిజెపి ప్రస్తుతం ఎదురు తిరిగిందన్నారు. ప్రజలకు ఇప్పటికే కాంగ్రెస్ యొక్క నిజస్వరూపం అర్థమైందని తెలిపారు. ప్రజల ద్వారా గెలిచిన ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేయాలంటే ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, ప్రజలను ఒప్పించి మెప్పించి ఆపై ముందుకెళ్లాలన్నారు. లేదా ఓ పైలెట్ ప్రాజెక్టు కింద ముందు నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు షాపులు కేటాయించి ప్రజలను అభివృద్ధి వైపు నడపవచ్చునని సూచించారు.కానీ దానికి వ్యతిరేకంగా కూల్చివేతలే అభివృద్ధి అనే విధంగా సొంత ఇండ్లను, షాపులను కూల్చి, వారి సొంత జాగాల నుండి వారిని వెల్లగొట్టి స్థానిక ఎమ్మెల్యే ప్రజలను గోస పెడుతున్నారని సంజీవ్ ఆరోపించారు.

## నియంతల్లా వ్యవహరించినోళ్లంతా కొట్టుకుపోయారు.

**కార్మిక నేత అంబటి నరేష్ యాదవ్**

గోదావరిఖనిలో రేక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదల షాపులు కూల కొట్టడం సరైన పద్ధతి కాదని అంబటి నరేష్ అన్నారు. ఇటుక ఇటుక పేర్చి కట్టుకున్న షాపును కూల కొట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే మల్లన్నకు గవర్నమెంట్ తరపున షాపు కట్టించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని నరేష్ హెచ్చరించారు. ఇలా నియంతల్లా వ్యవహరించినోళ్లంతా కార్మికక్షేత్రంలో కొట్టుకుపోయారని ఈసందర్భంగా గుర్తు చేశారు.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన

**జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు**

**హైదరాబాద్ :** జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరపు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

**మంచిర్యాలలో ముగ్గురు, ఖమ్మంలో ఒకరు మృతి**

**మంచిర్యాల/ఖమ్మం :**

రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మంచిర్యాల, ఖమ్మంలలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. తాజాగా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడిరది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయిడు పేట బైపాస్ రోడ్డు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న పాముల కేశవులు అనే ద్విచక్ర వాహనదారుడిని ఖమ్మం నుంచి నాయుడు పేట వైపుగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీ కొట్టింది. దింతో తీవ్ర గాయాలపాలైన కేశవులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాల మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన

హైదరాబాద్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండిరగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు.

# మీరు హైప్‌లో ఉన్నారు.. మేం ప్రజల్లో హోప్ సృష్టిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

"కేసీఆర్ పాలనలో కూడా అనేక ఒప్పందాలు జరిగాయి కానీ చాలావరకు అమలు కాలేదు. మేం అప్పుడు ఎలాంటి విమర్శలు చేయలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం కుదుర్చిన ప్రతి ఒప్పందాన్ని కింది స్థాయిలో అమలు చేయడానికి కచ్చితమైన ఫాలో–అప్ చర్యలు తీసుకుంటున్నాం" అని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, మరో 2 లక్షల మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.హైదరాబాద్ దేశంలోనే కాకుండా ప్రపంచానికి 'గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ) క్యాపిటల్'గా మారబోతోందని మంత్రి ప్రకటించారు. గత ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి ఆకర్షించామని ఆయన వివరించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ ఉత్పత్తి రంగాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, ప్రపంచ అవసరాల్లో మూడింట రెండు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతవుతున్నాయని గుర్తు చేశారు. వ్యాపార సంస్కరణల అమలులో (BRAP) కేంద్రం నుంచి అవార్డు అందుకోవడం ప్రస్తుత ప్రభుత్వ పనితీరుకు గొప్ప ఉదాహరణ అని ఆయన అన్నారు.వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను బీఆర్ఎస్ తమ పేటెంట్‌గా చెప్పుకోవడంపై స్పందించిన మంత్రి, రక్షణ రంగంలో DRDO, DRDL వంటి సంస్థలకు, అలాగే ఐటీ, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే అని స్పష్టం చేశారు. ఈ పార్క్ పనులు అసంపూర్తిగా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పూర్తి చేయించారని, పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుంచి 30 కోట్ల రూపాయలు తెచ్చింది ప్రస్తుత ప్రభుత్వమే అని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి ఘాటుగా మాట్లాడిన శ్రీధర్ బాబు, "మీరు హైప్‌లో ఉన్నారు... మేం ప్రజల్లో హోప్ (నమ్మకం) సృష్టిస్తున్నాం" అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' సంస్కృతిని రద్దు చేసి, అందరినీ కలుపుకుని పారిశ్రామిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. పరిశ్రమలతోపాటు స్థానిక యువతకు ఉద్యోగాలు దక్కేలా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ATC) మార్చామని, ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీ తీసుకొచ్చామని తెలిపారు. పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపుతూ కక్షలు లేని పాలన అందిస్తున్నామని చెప్పారు.రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు.

**తెలంగాణా లైఫ్ సైన్సెస్**

**డైరెక్టర్ & సిఇఓగా సర్వేశ్ సింగ్**



లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణా నూతన ఆవిష్కరణల్లో మరింత వేగంగా దూసుకెళ్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. తెలంగాణా బయోసైన్సెస్ డైరెక్టర్, సిఇఓగా బాధ్యతలు స్వీకరించిన సర్వేశ్ సింగ్ సోమవారం నాడు సచివాలయంలో తనను కలిసిన సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తనకున్న 22 సంవత్సరాల అపార అనుభవాన్ని రాష్ట్రంలో మంచి ఎకో సిస్టంను నెలకొల్పేందుకు వినియోగించాలని సూచించారు. ప్రపంచానికి సరఫరా అవుతున్న వ్యాక్సిన్లలో మూడో వంతు రాష్ట్రం నుంచే ఎగుమతి అవుతున్న విషయాన్ని శ్రీధర్ బాబు గుర్తు చేసారు. ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా హైదరాబాద్ ఎదిగిందని తెలిపారు. ఫార్మా ఎగుమతుల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నామని తెలిపారు. జినోమ్ వ్యాలీని మరింత విస్తరించి, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ద్వారాలు తెరుస్తున్నామని చెప్పారు.




# సారధులొచ్చారు

**మొదటిపేజీ తరువాయి**

ఆధారిత కార్య కలాపాలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు ఉన్న గ్రామాల్లోనే కాస్తోకూస్తో ఆదాయం వస్తోంది. చాలాచోట్ల నిబంధనల మేరకు కాకుండా గ్రామాలకు పన్నులు ఎగ్గొట్టి నిర్వహిస్తున్ననే ఉన్నాయి. దీంతో పంచాయతీ ఖజానాకు తక్కువే ఆదాయ వనరులు ఉన్నాయి. అధికంగా కేంద్ర, రాష్ట్రాల నిధులపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఉపాధి హామీ పథకం, కేంద్ర ఆర్థిక సంఘం నిధులే అధికంగా ఖర్చవుతున్నాయి. వీటితో పాటు జిల్లాలో డీఎంఎఫ్ టీ, ఎమ్మెల్యే, ఎంపీ ల్యాడ్స్ పరిధి నిధులు ఖర్చు చేస్తున్నాయి. అయితే ఇవి సర్పంచ్ ల ఆధీనంలో ఉండవు. ఇక రోజువారీగా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు, మోటార్లు, పైపులైన్లు తదితర సమస్యలు ఉన్నాయి. ఇక వీధి దీపాల నిర్వహణ, మరమ్మతులు, కొత్తవి బిగించడం, బిల్లుల చెల్లింపులు, ట్రాక్టర్లకు ఇంధనం, పంచాయతీ కార్మికుల జీతాలు, పారిశుధ్య నిర్వహణలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నియంత్రణ తదితర వన్నీ చేయాల్సి ఉన్నా నిధులు లేక నామ మాత్రంగా మారాయి. పంచాయతీ కార్యాలయ నిర్వహణ చేపట్టాలి. ఇక పక్కా భవనాలు లేక అద్దె చెల్లించాల్సిన చోట్ల మరింత ఇబ్బందిగా మారింది. శ్మశాన వాటికలు, క్రీడాప్రాంగణాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్వహణతో పాటు పచ్చదనంలో భాగంగా మొక్కల పెంపకం ఇతర అనేక కార్యక్రమాలు చేపట్టాలి. వీటన్నింటికీ నిధులే ప్రధానం కావడంతో ఆదాయ వనరులు లేని చోట్ల ఇబ్బందిగా మారింది.

**అంత సులువేమీ కాదు సుమీ..!!**

గతంలో ఎన్నడూ లేనంతంగా ఎన్నికల్లో హోరాహోరీగా తలపడిన అభ్యర్థులు ఇష్టమొచ్చిన హామీలు ఇచ్చారు. వీరికి వచ్చే ఐదేళ్లు పాలన సాగించడం కత్తిమీద సాము లాగే మారింది. రాజకీయ వైరాలతో పాటు అధికారులతో సమన్వయం చేస్తూ పాలన సాగించాల్సి ఉంది. అడ్డగోలుగా హామీలు ఇచ్చిన వారికి మరింత ఇబ్బందిగా మారనుంది. మరోవైపు సర్పంచ్, ఉప సర్పంచ్ తోపాటు వార్డు సభ్యుల ఆమోదంతోనే కార్య కలాపాలు సాగనున్నాయి. గ్రామసభ, పాలకవర్గాల తీర్మానాల్లో ఏకాభిప్రాయం లేనిచోట్ల విభేదాలు రానున్నాయి.

**చెక్ పవర్ పై రాని స్పష్టత..**

చెక్ పవర్ ఈ సారి ఉపసర్పంచ్ కి ఉంటుందన్న భావనతో పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవితో పాటు ఉప సర్పంచ్ పదవికి కూడా ఫుల్ డిమాండ్ ఏర్పడింది. దీంతో ఒక సర్పంచ్ స్థానాన్ని మాత్రమే గెలుచుకోవడం వల్ల ప్రయోజనం లేదని, ఉపసర్పంచ్ స్థానాన్ని కూడా దక్కించుకుంటే గెలుపునకు పరిపూర్ణత సిద్ధిస్తుందని ఆయా పార్టీలు భావించి తీవ్రంగా శ్రమించాయి. దీనిని కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదిపి దక్కించుకున్నాయి. సర్పంచ్ పాటు ఉప సర్పంచు కూడా కైవశం చేసుకోకపోతే పార్టీలు రాజకీయంగా ప్రతి కూలతలను ఎదుర్కో వలసి ఉంటుందని భావించి ఈ రెండు పదవులను దక్కించుకున్నారు. కొన్ని చోట్ల సర్పంచ్ ఒక పార్టీ అయితే ఉప సర్పంచ్ పదవులు ప్రత్యర్థులకు దక్కాయి. మహిళా సర్పంచ్ స్థానాల్లో ఉపసర్పంచ్ దక్కించుకుని పెత్తనం చేయొచ్చన్న ఆశతో కూడా కొందరు పావులు కదిపారు. అనేక ఘర్షణలు, వాదనలు, నిరసనలు సైతం నడిచాయి. అయితే ప్రభుత్వం చెక్ పవర్ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శిలో ఎవరికి అధికారం కట్టబెడుతుందో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

**ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు నిల్..**

గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా అందరి సమన్వయంతో ఏకగ్రీవమైన పంచాయతీలకు అదనంగా ప్రభుత్వం రూ.10లక్షలు నిధులు మంజూరు చేస్తుంది. కానీ గతంలో ఏకగ్రీవమైన పంచాయతీలకు రావల్సిన నిధులు ఇంత వరకు రాలేదు. ఇక ఈసారి ఏకగ్రీవమైన పంచాయతీలకు సంగతి చెప్పనక్కర్లేదు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామ అభివృద్ధికి గుడిణ బడి, ఇలా గ్రామ అవసరాలను బట్టి నిర్మాణాలు చేపిస్తామని హామీలు ఇచ్చారు. కానీ ప్రభుత్వం నుండి సహకారం అందుతుందా లేదా అన్న ఆందోళనలో ఉన్నారు.

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి**

**రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?**

**పాలమూరు `రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు**

**ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి**

**పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన**

**కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు**



పెద్దపల్లి, నినాదం:

కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు` రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండిరగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు `రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండిరగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు `రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు ` రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.



## ఒంటరి మహిళపై అత్యాచార యత్నం

**బీహార్‌కు చెందిన ఇద్దరు యువకుల అరెస్ట్**

మహబూబాబాద్, : మహిళ ఒంటరిగా కనిపిస్తే చాలు... కామాంధులు రెచ్చిపోతున్నారు. వయసుతో సంబంధం లేకుండా వారిపై దారుణానికి పాల్పడుతున్నారు. ఎన్ని కఠిన శిక్షలు అమలు చేస్తున్నా కూడా ఇలాంటి అకృత్యాలు ఆగడం లేదు. నిత్యం ఎక్కడో చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, మహబూబాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. రైస్ మిల్లులో పని చేస్తున్న మహిళపై బీహార్‌కు చెందిన యువకులు అసభ్యకరంగా ప్రవర్తించారు. ఇనుగుర్తి మండల పరిధిలోని ఓ రైస్ మిల్లులో దారుణం చోటు చేసుకుంది. ఓ మహిళ రైస్ మిల్లులో పని చేస్తుంటుంది. అయితే ఇటీవల ఆ మహిళ మిల్లులో పని చేస్తుండగా.. బీహార్‌కు చెందిన ఇద్దరు యువకులు ఆమెపై కన్నేశారు. ఒంటరిగా ఉన్న సమయంలో రైస్ మిల్‌లోకి చొరబడి ఆమెపై అత్యాచార యత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా షాకైన ఆ మహిళ తీవ్రంగా ప్రతిఘటించింది. ఎలాగోలా వారి నుంచి తప్పించుకుని స్థానికులకు విషయం తెలియజేసింది. స్థానికులు వారిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు..కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..

# రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు**

**హామీలపై మాయ మాటలు చెబితే ఎలా**

**ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు**

**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



హైదరాబాద్ :

రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీట్ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము ఫార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ఘనంగా మోంట్రిడ్జ్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**
**విద్యార్థులు ఇష్టంతో చదివితే లక్ష్యాలు చేరుకోవచ్చు**
**సైకాలజిస్ట్ సుదీర్ సంద్ర, జీడిమెట్ల సీఐ మల్లేష్**







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురంలోని మోంట్రిడ్జ్ సీ బీ ఎస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం కె వి ఎస్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. జరిగాయి. ఈ కార్యక్రమానికి సుధీర్ సంద్ర (సైకాలజిస్ట్, పేరెంట్స్ మెంటార్ ) జి, మల్లేష్ జీడిమెట్ల స్టేషన్ ఇన్చార్జి, పాఠశాల కరస్పాండెంట్ ఎన్ వెంకటరాజు తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా సుదీర్ సెంటర్ జీడిమెట్ల సీఐ జీ మల్లేష్ లు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే పాఠశాలలో అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఇష్టంతో చదివితే లక్ష్యాలు చేరుకోవచ్చని తెలిపారు. హైస్కూల్ విద్య విద్యార్థుల దిశా నిర్దేశాన్ని ఎంచుకునే అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. క్రమశిక్షణ అలవర్చుకొని, పెద్దలను గౌరవించే తత్వాన్ని నేర్చుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు అత్యవసర పరిస్థితులలో ప్రమాదాలు సంభవించిన సమయంలో సురక్షితంగా బయటపడే విధంగా ఆలోచనలు చేయాలని సూచించారు. సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సామాజిక మాధ్యమాలలో వచ్చే అంశాలు విద్యార్థుల జీవితాలు ఉన్నత స్థాయికి చేర్చే విధంగా ఉన్న వాటిని మాత్రమే స్వీకరించాలని అనవసరమైన అంశాలను త్యజించాలని వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వెంకటరాజు, ప్రధానోపాధ్యాయులు శారదా యాదవ్ మాట్లాడుతూ మోంట్రిడ్జ్ పాఠశాలలో చదివే విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ మేధోసంపత్తి పెంపొందించుటకు సులభతరమైన పద్ధతులను అవలంబిస్తూ బోధన అందించడమే ప్రధాన లక్ష్యంగా విద్యార్థులకు విద్యనందిస్తున్నామన్నారు. పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులను క్రీడలలో సాంస్కృతిక వేడుకలలో పోటీపరీక్షలలో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తూ తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక శిక్షణ ఇస్తూ వెనుకబడిన విద్యార్థులను చురుకైన విద్యార్థులతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రత్యేక తరగతుల నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు భవిష్యత్తులో తమ లక్ష్యాలు చేరుకొనుటకు కావలసిన విజ్ఞానాన్ని అందిస్తూ మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలకు సంసిద్ధులను చేయడం, అత్యుత్తమ ఫలితాలు సాధించడం తమ విద్యాసంస్థ లక్ష్యమని వివరించారు. పూర్వ ప్రాథమిక ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఎటువంటి మానసికమైన ఒత్తిడి లేకుండా తల్లి ఒడిని తలపించేలా లాలాంచుతూ ఆటపాటలతో విద్యనందించి ఆనందంగా పాఠశాలకు రావడానికి కావలసిన వాతావరణాన్ని కల్పించడం మోంట్రిడ్జ్ విద్యాసంస్థ ప్రత్యేకతగా అభివర్ణించారు. తమ పాఠశాల ఉన్నతికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాభిమానులు, నాయకులు అధికారులు సన్నిహితులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అకాడమిక్ కౌన్సిలర్ రాజేశ్వరి, ఇన్చార్జి చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు

**కాంగ్రెస్ సర్కార్లో విద్యకు ప్రాముఖ్యత....**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**






**సుల్తానాబాద్, డిసెంబర్ 22(నినాదం):** సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థుల కోసం దాదాపు 45 రోజు ల పాటు తన సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజ న పథకాన్ని సోమవారం రోజున స్థానిక నాయకు లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట వి జయ రమణారావు ప్రారంభించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ,విద్యార్థులు మధ్యాహ్న భో జనం కోసం వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఇ బ్బందులు పడి సమయం వృధా కాకుండా ఉండ టం కోసం తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమా న్ని చేపట్టినట్టు చెప్పారు. విద్యార్థులు దీనిని స ద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ల క్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానిని సాధించేందుకు తపనతో కృషి చేసి తల్లిదండ్రుల ఆశయాలను ని జం చేయాలన్నారు. ప్రభుత్వ కాలేజీలలో లెక్చర ర్లు మంచి విద్యాభ్యాసం చేస్తున్నారని, ప్రైవేట్, కా ర్పోరేట్ విద్యాల యాలకు దీటుగా గవర్నమెంట్ విద్యాలయాలు పనిచేస్తున్నాయని చెప్పారు. అ యితే వీటిని సద్వినియోగం చేసుకుని విషయం లో ప్రైవేటు సంస్థల ఆకర్షణకు గురికాకుండా ఉం డాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. వి ద్యార్థులు తమ చదువులు చదువుతూనే నీట్, ఐఐటి, ఇతరత్రా పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకో వాల న్నారు. లెక్చరర్లు ఈ దిశగా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ఉపా ధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.

# కొలువుదీరిన కొత్త ప్రథమపౌరులు (పాలకవర్గాలు)

**పలు పంచాయతీల్లో నూతన ఒరవడికి**
**శ్రీకారం చుట్టిన కొత్త సర్పంచులు**
**లోకేశ్వరంలో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్**
**వర్కర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన సర్పంచ్**



**నిర్మల్ (ప్రతినిధి,(లోకేశ్వరం) డిసెంబర్.22(నినాదం) :** లోకేశ్వరం మండలంలో సోమవారం కొత్త పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆయా పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల నుండి గెలుపొందిన సర్పంచులు పదవి బాధ్యతలు స్వీకరించారు. మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా,నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు.

**- నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన పలువురు కొత్త సర్పంచులు.**

పాలనలో ప్రత్యేకతను చాటేందుకు ఇరువురు సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన రోజే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. లోకేశ్వరం సర్పంచ్ ధార్గాడి కపిల్ గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు రూ.15 లక్షల ప్రమాద బీమా కల్పించేందుకు సొంత డబ్బులను వెచ్చించారు. అలాగే మండలంలోని ధర్మోరా గ్రామ సర్పంచ్ మామిడి సంజీవరెడ్డి నెలకు కేవలం ఒక రూపాయి మాత్రమే గౌరవ వేతనం తీసుకొని మిగతా మొత్తాన్ని గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేస్తానని ప్రమాణ స్వీకారం అనంతరం హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు తాను నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని అన్నారు. అబ్దుల్లాపూర్ సర్పంచ్ గడిగె జయలలిత - భోజన్న మాట్లాడుతూ ఈ ఆదర్శ గ్రామం ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతోందని, అన్ని వర్గాల ప్రజలు,గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.


# సొంత నిధులతో పాఠశాల అభివృద్ధి

**అల్లవాడ ప్రాథమిక పాఠశాలలో**
**రూ.50 వేలతో ప్రధాన గేట్ ప్రారంభం**



**చేవెళ్ల,డిసెంబర్ 22 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మాజీ ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల పరిధిలోని గుండాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తన సొంత నిధులు రూ.50 వేలతో నిర్మించిన ప్రధాన గేట్ ను సోమవారం ఉపాధ్యాయులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీరమణారెడ్డి మాట్లాడుతూ... గతంలో కూడా తమ సొంత నిధులు రూ.3.5 లక్షలతో పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అందరూ కలిసి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు చదువులో మంచి విద్యను పొందుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, అల్లవాడ సర్పంచ్ జుట్టు లావణ్య యాదయ్య, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు విజయ, ప్రసన్న, మాణిక్ ప్రభు, రాధిక, శ్రీనివాస్, పద్మమ్మ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. అలాగే గ్రామస్థులు యాలాల కరుణాకర్ రెడ్డి, బి.కృష్ణ, భీం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, దర్శన్, సత్యానందం, శేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్‌కు సమస్యలపై వినతి పత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ దేవేందర్ నగర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) ఈటల రాజేందర్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం నవాబ్ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను, వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను, నాలెడ్జ్ సిటీ సమస్యలపై వినతి పత్రాన్ని బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల వృద్ధిష్, నవాబ్ భాయ్, పీట్ల మల్లేష్, ఆంజనేయులు, రవికాంత్, మురళీకృష్ణ, హసన్ బాయ్, కృష్ణవేణి, జీనత్, శివానంద్, విట్టల్, దాస్ (శ్రీను, పోలమ్మ, లక్ష్మమ్మ, ప్రసాద్ రెడ్డి, భాస్కర్, గోపాల్ గౌడ్, హనుమంతు నాయక్, నాగభూషణం, మహేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గణపతి, రాజు,శ్రీనివాస్, మధు, అంబదాస్, లక్ష్మణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్ట్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (05170)
2వ అంతస్తు, ఇండియన్ రెడ్ క్రాస్ బిల్డింగ్స్, నెం. 32, మోంటిత్ రోడ్, ఎగ్మోర్, చెన్నై-600008.
ఫోన్: 044-28881082/34, ఇ-మెయిల్: sbi.05170@sbi.co.in

**రుణగ్రహీతలకు, హామీదారులకు నోటీసు (డిమాండ్ నోటీసు)**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద).

దిగువ తెలిపిన రుణగ్రహీత బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయంకు సంబంధించి అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు సదరు రుణాలు తేది: 30.04.2024 నాటికి నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఏ)గా వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద వారు ఆఖరిగా తెలిపిన చిరునామాలకు నోటీసులు జారీచేయడమైనది. కానీ మీకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండానే మాకు తిరిగి వచ్చినవి కావున బహిరంగ నోటీసు రూపంలో తెలియజేయడమైనది..

**రుణగ్రహీత/లు ల పేరు & చిరునామా: 1) ఐబిసి లిమిటెడ్** – CIN: U24111TN1985PLC011627 దాని మేనేజింగ్ డైరెక్టర్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది. రిజిస్టర్డ్ కార్యాలయం: వాన్‌గార్డ్ హౌస్ నెం. 148, సెకండ్ లైన్ బెంచ్, చెన్నై–600001. **మరియు** నెం. 27(14), కామరాజ్ నగర్, 1వ మెయిన్ రోడ్ (వెస్ట్), తిరువాన్మియూర్, చెన్నై 600041. **2) శ్రీ కె. రాజా మోహన్ రెడ్డి,** మేనేజింగ్ డైరెక్టర్ ఐబిసి లిమిటెడ్ నెం. 27(14), కామరాజ్ నగర్, 1వ మెయిన్ రోడ్ (వెస్ట్), తిరువాన్మియూర్ చెన్నై 600041. మరియు 1/397, కోర్టు రోడ్, కడప 516001. **3) శ్రీ కె. మురళి మోహన్ రెడ్డి, తండ్రి కె. రాజమోహన్ రెడ్డి,** విల్లా నెం. XII, ఎ టైప్, ప్రెస్టీజ్ సిల్వర్ స్ప్రింగ్స్, ECR లింక్ రోడ్, షోలింగనల్లూర్, చెన్నై 600119. **4) శ్రీమతి కె. మహేశ్వరి భర్త శ్రీ కె. రాజమోహన్ రెడ్డి,** 1/397, కోర్టు రోడ్, కడప 516001. **5) శ్రీ ఎస్. వెంకట శివ రెడ్డి** (మరణించిన శ్రీ ఎస్. శంకర్ రెడ్డి యొక్క చట్టపరమైన వారసుడు) తండ్రి లేట్ (శ్రీ ఎస్. శంకర్ రెడ్డి, ఫ్లాట్ నెం. 23, ఆదిత్య ఫోర్ట్ వ్యూ విల్లాస్, పుప్పాలగూడ, ప్రతిభ హై స్కూల్ దగ్గర, మణికొండ, పుప్పాలగూడ, కెవి రంగారెడ్డి–500008. **6) శ్రీమతి ఎస్ పద్మావతమ్మ** (మరణించిన శ్రీ ఎస్. శంకర్ రెడ్డి యొక్క చట్టపరమైన వారసురాలు) భర్త లేట్ (శ్రీ శంకర్ రెడ్డి, ఇంటి నెం. 1–397, కోర్టు రోడ్, వైఎస్ఆర్ జిల్లా కడప–516001. **7) శ్రీమతి జి. శకుంతలమ్మ భర్త జి. వెంకట రాఘవ రెడ్డి,** ఫ్లాట్ నెం. 103, విఘ్నేశ్వర హెవెన్స్ పవర్ నగర్, మూసాపేట, బాలానగర్, కెవి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ 500018. తెలంగాణ. **8) శ్రీమతి ఎస్. లక్ష్మీదేవి, భర్త ఎస్. రామ ముని రెడ్డి,** ఫ్లాట్ నం. 501, వాసవి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, కడప 516003 (ఏపి). **9) శ్రీమతి కె. రాజేశ్వరి** (భర్త లేట్ (శ్రీ కె. శివానంద రెడ్డి) ఇ.నెం. 8–3–966/16, కెటిఆర్ అపార్ట్‌మెంట్స్, నాగార్జున నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్–500073. **10) శ్రీ కె. మదన్ మోహన్ రెడ్డి** (లేట్ (శ్రీ.కె.శివానంద రెడ్డి కుమారుడు) 1/397, కోర్ట్ రోడ్, కడప–516001. **11) శ్రీ కె. చంద్ర ఓబుల్ రెడ్డి,** (లేట్ (శ్రీ.కె.శివానంద రెడ్డి కుమారుడు) ఇ.నం. 8–3–966/16, కెటిఆర్ అపార్ట్‌మెంట్స్, నాగార్జున నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్ 500073. **12) మెస్సర్స్ సుప్రీమ్ స్టార్ షిప్పింగ్ కో. ప్రై. లిమిటెడ్.** కార్పొరేట్ ఆఫీస్ నెం.27(14), కామరాజ్ నగర్, 1వ మెయిన్ రోడ్ (వెస్ట్), తిరువాన్మియూర్ చెన్నై–600041.

**ఖాతా నెం. 31384589778–సిసి,** బ్రాంచ్ ఓవర్‌సీస్ బ్రాంచ్, **బకాయి మొత్తం: 06.11.2025 నాటికి రూ. 13,78,01,277/– (రూపాయలు పదమూడు కోట్ల డెబ్భై ఎనిమిది లక్షల ఒక వెయ్యి రెండు వందల డెబ్భై ఏడు మాత్రమే)** 07.11.2025 నుండి అదనపు వడ్డీ మరియు ఇతర వర్తింపు ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో సహా.

సెక్యూర్డ్ ఆస్తి వివరణ:
**పార్ట్–I: తనఖాపెట్టిన ఆస్తులు:** ఆంధ్రప్రదేశ్–516101, కడప, కోడూరు, రైల్వే స్టేషన్ ఎదురుగా, వారి యూనిట్ వద్ద మరింత వివరంగా తెలిపిన విధంగా రావాణాలో ఉన్న లేదా అక్క ఉన్న అన్ని కనబడే చరాస్తులు, ముడి పదార్థాలు అన్ని స్టాకులతో సహా, ప్రాసెస్‌లో ఉన్న స్టాక్, మొత్తం పూర్తి అయిన వస్తువులు, స్టోర్స్, వినియోగ ఐటంల విడిభాగాలు, ప్యాకింగ్ మెటీరియల్స్ మరియు అన్ని ఇతర ఆర్టికల్స్, వస్తువులు, స్టాక్స్, ప్లాంట్ మరియు మిషినరీ మరియు చరాస్తులతో సహా మరియు మొదటి ప్రతివాది యొక్క బుక్‌డెట్స్, బిల్స్/నగదు మొత్తాలు/ వసూలు చేయదగిన క్లెయిములతో సహా ఉన్నవి.
**పార్ట్–II: తనఖాపెట్టిన ఆస్తి: ఐటం 1: సదరు ఆస్తి శ్రీ శంకర్ రెడ్డి (మరణించారు) మరియు శ్రీ కె. శివానంద రెడ్డి (మరణించారు) పేరున ఉన్నది:** ఎ) కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో వైఎస్ఆర్ జిల్లా, కడప మండలం, నాగరాజుపల్లి గ్రామం, కోర్ట్ రోడ్, పాత డోర్ నెం. 1/595, కొత్త నెం. 1/397 కలిగిన గృహము మరియు సర్వే నెం. 233–1ఎ1లో ఉన్న ఎ. 0.55.56 సెంట్లు, 0.224 హెక్టార్లకు సమానమైన విస్తీర్ణము, ప్రహరీ గోడ కలిగి ఉన్న భూమి యావత్తులోని 1/4 వంతు వాటా. **సరిహద్దులు: ఉత్తరం:** సిఎస్ మిషన్ ప్రహరీ గోడ, 101, **దక్షిణం:** జిల్లా కోర్టుకు వెళ్ళే పక్కీరుపల్లి రోడ్డు, **తూర్పు:** శ్రీ నుసి జూసఫ్ యొక్క ఇ.నెం. 1/594, 256', **పడమర:** శ్రీ హబిబుల్లాసాబ్ యొక్క ఇ.నెం. 1/596, 256'.
బి) కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో వైఎస్ఆర్ జిల్లా, కడప మండలం, నాగరాజుపల్లి గ్రామం, కోర్ట్ రోడ్, పాత డోర్ నెం. 1/595, కొత్త నెం. 1/397 కలిగిన గృహము మరియు సర్వే నెం. 233–1ఎ1లో ఉన్న ఎ. 0.55.56 సెంట్లు, 0.224 హెక్టార్లకు సమానమైన విస్తీర్ణము, ప్రహరీ గోడ కలిగి ఉన్న భూమి యావత్తులోని 1/4 వంతు వాటా. **సరిహద్దులు: ఉత్తరం:** సిఎస్ మిషన్ ప్రహరీ గోడ, 101, **దక్షిణం:** జిల్లా కోర్టుకు వెళ్ళే పక్కీరుపల్లి రోడ్డు, **తూర్పు:** శ్రీ నుసి జూసఫ్ యొక్క ఇ.నెం. 1/594, 256' **పడమర:** శ్రీ హబిబుల్లాసాబ్ యొక్క ఇ.నెం. 1/596, 256'.
సి) కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో వైఎస్ఆర్ జిల్లా, కడప మండలం, నాగరాజుపల్లి గ్రామం, కోర్ట్ రోడ్, పాత డోర్ నెం. 1/595, కొత్త నెం. 1/397 కలిగిన గృహము మరియు సర్వే నెం. 233–1ఎ1లో ఉన్న ఎ. 0.55.56 సెంట్లు, 0.224 హెక్టార్లకు సమానమైన విస్తీర్ణము, ప్రహరీ గోడ కలిగి ఉన్న భూమి యావత్తులోని 1/4 వంతు వాటా. **సరిహద్దులు: ఉత్తరం:** సిఎస్ మిషన్ ప్రహరీ గోడ, 101, **దక్షిణం:** జిల్లా కోర్టుకు వెళ్ళే పక్కీరుపల్లి రోడ్డు, **తూర్పు:** శ్రీ నుసి జూసఫ్ యొక్క ఇ.నెం. 1/594, 256' **పడమర:** శ్రీ హబిబుల్లాసాబ్ యొక్క ఇ.నెం. 1/596, 256'.
డి) కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో వైఎస్ఆర్ జిల్లా, కడప మండలం, నాగరాజుపల్లి గ్రామం, కోర్ట్ రోడ్, పాత డోర్ నెం. 1/595, కొత్త నెం. 1/397 కలిగిన గృహము మరియు సర్వే నెం. 233–1ఎ1లో ఉన్న ఎ. 0.55.56 సెంట్లు, 0.224 హెక్టార్లకు సమానమైన విస్తీర్ణము, ప్రహరీ గోడ కలిగి ఉన్న భూమి యావత్తులోని 1/4 వంతు వాటా. **సరిహద్దులు: ఉత్తరం:** సిఎస్ మిషన్ ప్రహరీ గోడ, 101, **దక్షిణం:** జిల్లా కోర్టుకు వెళ్ళే పక్కీరుపల్లి రోడ్డు, **తూర్పు:** శ్రీ నుసి జూసఫ్ యొక్క ఇ.నెం. 1/594, 256' **పడమర:** శ్రీ హబిబుల్లాసాబ్ యొక్క ఇ.నెం. 1/596, 256'.
**ఐటం 2: సదరు ఆస్తి శ్రీ కె. శివానంద్ రెడ్డి (మరణించారు) పేరున ఉన్నది:** పులివెందుల రోడ్, పాత బిటిఐ 13వ వార్డు స్పిన్నింగ్ మిల్, వెంపల్లిలోని గ్రామ పోలాలు మరియు దాని పంచాయతీ బోర్డులో సర్వే నెం. 494/1 సర్కారు పుంజిలో వెంపల్లి సబ్ జిల్లాలో కడప జిల్లాలో ఉన్న భూమి మరియు భవనము, వరండాతో పాత మిల్లు గోడౌన్ గదులు మొదలైనవి యావత్తు. (ప్రస్తుతం కూల్చివేసి మరియు కొత్తగా నిర్మించబడిన షాపింగ్ కాంప్లెక్స్ (గ్రౌండ్ ఫ్లోర్ 15000 చ.అ.లు మరియు మొదటి అంతస్తు 15000 చ.అ.లు) మొత్తం విస్తీర్ణము 2 ఎకరాలు 13 సెంట్లు లేదా 10309.2 చ.గ.లు. **సరిహద్దులు: తూర్పు:** మహమ్మదీయుల శ్మశానవాటిక, **పడమర:** మద్దల ఓబులం శెట్టి, పుల్లయ్య శెట్టి, తొండమునాటి సదాశివచారి, ఆకేటి వెంకటపతి మరియు ఇతరుల యొక్క భూమి, **ఉత్తరం:** పబ్లిక్ రోడ్ మరియు మద్దల ఓబులం శెట్టి, పుల్లయ్య శెట్టి, తొండమునాటి సదాశివచారి, పందిల్లపల్లి నీలం శేషయ్య మరియు ఇతరుల యొక్క భూమి, **దక్షిణం:** అర్ నారాయణ రెడ్డి మరియు కుమారుల యొక్క భూమి మరియు ఇల్లు.

నోటీసు ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలు తీసుకొనబడినవి. ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుంచి 60 రోజులలోగా రావలసిన బకాయి మొత్తాన్ని చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీత(లు) (వర్తించు విధంగా) కోరడమైనది. విఫలమైతే సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకునేందుకు లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడమైనది.
చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది: 20.06.2025న జారీచేయబడినది మరియు దాని క్రింద తీసుకున్న అన్ని తదుపరి చర్యలు ఉపసంహరించుకోవడమైనది.

**తేది: 06.11.2025,**
ప్రదేశము: చెన్నై
అధీకృత అధికారి,
ఎస్‌బిఐ, ఎస్ఏఆర్‌బి, చెన్నై



**VEDAVAAG SYSTEMS LIMITED**
రిజిస్టర్డ్ ఆఫీస్: 1–89/జి/113 ఎన్ఆర్, 3వ అంతస్తు పార్క్ వ్యూ, గఫూర్ నగర్, మాదాపూర్ హైదరాబాద్, షేక్‌పేట్, తెలంగాణ, ఇండియా, 500081, ఫోన్: +91 70324 95959
E-mail: info@vedavaag.com CIN: L72200TG1998PLC029240

**కంపెనీ వాటాదారులకు నోటీసు**
**ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (IEPF) అకౌంట్‌కు వాటాల బదిలీ కొరకు (కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 124(6) ప్రకారం.**

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (IEPF) అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ మరియు రిఫండ్) రూల్స్ 2016 ("ది రూల్స్") కాలానుగతంగా సవరించిన విధంగా చదవబడుతూ కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 124 (6) యొక్క ఆవశ్యకతలను అనుసరిస్తూ కంపెనీ వారు వరుసగా ఏడు సంవత్సరాల కాలానికి చేయబడని లేదా క్లెయిమ్ చేయని డివిడెండ్‌కు సంబంధించి అన్ని వాటాలను కేంద్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన IEPF కు బదిలీ చేయుచున్నారు.

2016–17 మరియు 2017–18 ఆర్థిక సంవత్సరానికి డివిడెంట్‌లను నగదుగా మార్చుకోలేదని వాటాదారులందరికీ విడిగా సమాచారం పంపబడుతుంది. మరియు కంపెనీచే తదుపరి ప్రకటించిన మరియు చెల్లించిన డివిడెండ్‌ను సదరు రూల్స్ ప్రకారం IEPF కు బదిలీ చేయబడతాయి.

వరుసగా 7 సంవత్సరాల కాలానికి వారి డివిడెండ్లను నగదుగా మార్చుకోలేని మరియు అందువలన IEPF అకౌంట్‌కు బదిలీ చేయబడి అట్టి వాటాదారుల జాబితా కంపెనీ వెబ్‌సైట్ **https://www.vedavaag.com** లో లభించును.

వాటాదారులు క్లెయిమ్ చేయబడని డివిడెండ్ మొత్తాన్ని మరియు వాటాలను క్లెయిమ్ చేయుటకు కంపెనీల రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ) కు పైన తెలిపిన సమాచారం ప్రకారం అవసరమైన డాక్యుమెంట్లను పంపవలసిందిగా కోరబడుచున్నారు. వాటాదారుల ద్వారా చెల్లుబాటగు క్లెయిమ్ స్వీకరించని సందర్భంలో కంపెనీ వారు సదరు రూల్స్‌లోని ఆవశ్యకతకు అనుగుణంగా తదుపరి నోటీసు లేకుండా IEPF కు అకౌంట్‌కు సదరు వాటాలను బదిలీ చేస్తారని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అటువంటి వాటాదార్ల మరియు IEPF కు బదిలీ చేయబడవలసిన వాటాల పూర్తి వివరాలను కంపెనీ సదరు రూల్స్‌కు అనుగుణంగా క్లెయిమ్ చేయని డివిడెండ్ మొత్తం మరియు IEPF కు బదిలీ చేయబడే వాటాలకు సంబంధించి కంపెనీపై ఎటువంటి క్లెయిమ్ ఉండదని గమనించవలెను. అట్టి బదిలీ తర్వాత, వాటాదారులు/ క్లెయిమ్‌దారులు IEPF అథారిటీ నుండి డివిడెండ్లతో పాటు బదిలీ చేసిన వాటాలను క్లెయిమ్ చేసుకోవచ్చును. అందుకు సబంధించిన వివరాలు వెబ్‌సైట్‌ను **www.iepf.gov.in.** లో లభించును.

ఈ విషయంపై ఏదేని తదుపరి సమాచారం/ స్పష్టీకరణ కొరకు సంబంధిత వాటాదారులు/ క్లెయిమ్‌దారులు కంపెనీ at **cs@vedavaag.com** కు వ్రాయవచ్చును లేదా RTA, **M/s. VENTURE CAPITAL & CORPORATE INVESTMENTS PRIVATE LIMITED,** చిరునామా "ఆరం" డోర్ నెం. 4-50/P-II/57/4F & 5F, & ప్లాట్ నెం.54, 4వ మరియు 5వ అంతస్తులు, జయభేరి ఎన్‌క్లేవ్, ఫేజ్–2, గచ్చిబౌలి, హైదరాబాద్ 500032, తెలంగాణ, ఇండియా. సంప్రదించు నెం. 040-23818475/23868257/35164940, E-mail ID: **investor.relations@vccipl.com.** కు వ్రాయవచ్చును.

**Vedavaag Systems Limited** తరపున
సం/–
జె. మురళీ కృష్ణ
మేనేజింగ్ డైరెక్టర్
**DIN: 00016054**
ప్రదేశం: హైదరాబాద్
తేది: 22.12.2025


# గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలి : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, డిసెంబర్ 22 (నినాదం):** అంతర్గాం మండలంలోని అంతర్గాం, గోలివాడ, బ్రాహ్మణపల్లి, ముర్మూర్, సోమనపల్లి, ఆకెనపల్లి, ఎల్లంపల్లి, అంతర్గాం టిటిఎస్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవాల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలను ఆయన ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ సర్పంచులు ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందించే ప్రజా పాలనను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రైతులకు సాగు, తాగునీరు, గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నూతన పాలకులు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలేని, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు.


**ప్రకటన**
**అంజని ఫుడ్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: విష్ణుపూర్, గరగారపర్రు రోడ్, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆం.ప్ర.- 534202**

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సెబి సర్క్యులర్ SEBI/HO/MIRSD/DOS3/CIR/P/2018/139 తేది: 6 నవంబర్ 2018 ప్రకారం దిగువ పేర్కొన్న వ్యక్తుల నుండి కంపెనీకి ఒక అభ్యర్థన అందజేయబడినది.

| ప్రతిపాదిత బదిలీ గ్రహీతల పేరు(లు) | నివాసం |
|---|---|
| శ్రీ ఆదిత్య విస్సాం కళిదిండి | ఫ్లాట్ నెం. 10, రోడ్ నెం. 9, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ |
| శ్రీ గోపాల కృష్ణా కొలచెన | 10–1–517, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్– 500026 |
| శ్రీ కళిదిండి నరసింహ రాజు | ఫ్లాట్ నెం. 302, మాఘ్నసదన్ అపార్ట్‌మెంట్, వెంగల్ రావు నగర్, మున్సిపల్ పార్క్ ఎదురుగా, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్– 500038 |
| శ్రీ సూర్య ప్రకాష్ చింతలపాటి | 9–111, రఘు హోమ్స్ కాలనీ, బాలాపూర్, హైదరాబాద్– 500005 |
| శ్రీ సీతారామ చంద్ర రాజు అల్లూరి | ఫ్లాట్ నెం.502, ఫ్లాట్ నెం.202, యశో రవి నిలయం, మాతృశ్రీ నగర్, మియాపూర్, హైదరాబాద్– 500049 |
| శ్రీ నడింపల్లి కళ్యాణ చక్రవర్తి | ఫ్లాట్ నెం.302, ఫ్లాట్ నెం.662, వెంకట సాయి రెసిడెన్సీ, హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ, మియాపూర్, హైదరాబాద్– 500049 |

దిగువ పేర్కొన్న సెక్యూరిటీ హోల్డర్(ల) పేరు(ల)పై ఉన్న, దిగువ వివరించిన సెక్యూరిటీలను అతని/ఆమె/వారి పేరు(ల)కు బదిలీ చేయడానికి. ఈ సెక్యూరిటీలను అతని/ఆమె/వారే కొనుగోలు చేశారని పేర్కొనబడింది మరియు వాటిని అతని/ఆమె/వారి పేరున బదిలీ చేయలేకపోయారు.

| ఫోలియో నెం.లు | హోల్డర్(ల) పేరు(లు) మరియు రిజిస్టర్డ్ చిరునామా | సెక్యూరిటీ రకము మరియు ముఖ విలువ | సెక్యూరిటీల నెం.లు | డిస్టింక్టివ్ నెం.లు నుండి-వరకు |
|---|---|---|---|---|
| V001650 and V001651 | మెస్సర్స్ వనిత ఫైనాన్స్ & ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 8–2–293/82/ఎ/170/1 రోడ్ నెం 13ఎ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500033 | ఈక్విటీ మరియు రూ.2/– | 2,00,000<br>55,000 | 25866651 – 26066650<br>26313876 - 26368875 |
| S000514 | మెస్సర్స్ శ్రీ రామప్రియ డెవలపర్స్ (పి) లిమిటెడ్ 8–2–120/122/ఎ/14 రోడ్ నెం 9, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ – 500033 | ఈక్విటీ మరియు రూ.2/– | 4,52,500 | 24460151 - 24912650 |
| L000065 and L001544 | మెస్సర్స్ లక్ష్మీప్రియ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ 6–3–596/77/11/జి నవీన్ నగర్ కాలనీ, ఖైరతాబాద్ పిఓ, హైదరాబాద్ – 500004 | ఈక్విటీ మరియు రూ.2/– | 25,250<br>5000 | 14151801 – 14177050<br>14177551 - 14182550 |
| S001837 | కె సత్యనారాయణ రావు ఆర్‌టిసి కాలనీ, విజయవాడ | ఈక్విటీ మరియు రూ.2/– | 1,00,000 | 12531951 - 12631950 |
| S001840 | కె శ్రీనివాస్ ఆర్‌టిసి కాలనీ, విజయవాడ | ఈక్విటీ మరియు రూ.2/– | 1,00,000 | 12631951 - 12731950 |
| K001656 and K001657 | మెస్సర్స్ కొండపల్లి ట్రాన్స్‌పోర్ట్ కో. ప్రి లిమిటెడ్ అశోక్ నగర్, హైదరాబాద్– 500020 | ఈక్విటీ మరియు రూ.2/– | 1,00,000<br>1,00,000 | 14407026 – 14507025<br>14507026 - 14607025 |
| G001569 | కె గీతాంజలి ఆర్‌టిసి కాలనీ, విజయవాడ | ఈక్విటీ మరియు రూ.2/– | 1,00,000 | 10684901 - 10784900 |
| K01661A | కె కస్తూరి ఆర్‌టిసి కాలనీ, విజయవాడ | ఈక్విటీ మరియు రూ.2/– | 1,00,000 | 11234901 - 11334900 |

పైన పేర్కొన్న సెక్యూరిటీలకు సంబంధించి ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ ఉంటే, వారు ఈ తేదీ నుండి 30 రోజులలోపు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో తమ క్లెయిమ్‌ను, దానికి మద్దతుగా తగిన డాక్యుమెంట్స్‌తో పాటుగా దాఖలు చేయవలెను. లేనిచో కంపెనీ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా సెక్యూరిటీలను ప్రతిపాదిత బదిలీదారు(ల) పేరున బదిలీ చేస్తుంది.
మహ్మద్ ఇబ్రహీం పాషా
కంపెనీ సెక్రటరీ,
అంజని ఫుడ్స్ లిమిటెడ్
ప్రదేశం: భీమవరం, ఆంధ్రప్రదేశ్
తేది: 22/12/2025


# మైసిగండి గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

**కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు**
**ప్రతి ఇంటికీ చేరాలి**
**ముఖ్య అతిథులు - ఎంపీ మల్లు రవి,**
**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**
**మైసిగండి గ్రామ గ్రామపంచాయతీ**
**ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా సర్పంచ్**
**ప్రేమ జవహర్ లాల్**



**మహేశ్వరం డిసెంబర్ 22( నినాదం) :** మైసిగండి గ్రామపంచాయతీ ను తెలంగాణ రాష్ట్రంలోనే అమ్మ వారి ఆశీస్సులతో ఆదర్శంగా నిలవాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ జాటావత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్ అన్నారు. మైసిగండి ఉప సర్పంచ్ కేతావత్ హీరా సింగ్ నాయక్ లకు ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానిక నాయకులు పెద్దలు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం కడ్తాల్ పట్టణ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాయికంటి బిక్షపతి గారు, ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి మరియు వార్డు సభ్యులు ఘన విజయం సాధించిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు పాల్గొన్నారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి ముఖ్యంగా కావలసిన ప్రభుత్వ హాస్పిటల్, జూనియర్ కళాశాల, ప్రయాణికుల బస్టాండ్ వంటివి ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీలు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డ్స్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాలన్నీ కడ్తాల్ పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కడ్తాల్ పట్టణ అభివృద్ధికి రాబోయే రోజుల్లో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరుసామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ఈ ఘన విజయం అని పేర్కొన్నారు. సర్పంచ్ రాయికంటి బిక్షపతి గారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన కడ్తాల్ పట్టణ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు అనుగుణంగా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పారదర్శక పాలన అందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. వార్డు సభ్యులందరి సమిష్టి సహకారంతో కడ్తాల్ పట్టణాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 14 వార్డుల జనరల్ అభ్యర్థులు, మహిళల పెరుమాళ్ల లక్ష్మమ్మ మల్లయ్య, నూర్జహాన్ బేగం జాంగిర్ బాబా, కర్రోళ్ల కృష్ణవేణి రమేష్, ఎర్రోళ్ల రాఘవేందర్, చేగురి మమత మహేష్, భానుకిరణ్, కొప్పు వసంత, దుడ్డు పులమ్మ, గణేష్ గౌడ్, మంకీ మహేష్, ముత్తి కృష్ణ, విజయ్ రాథోడ్, రవి కుమార్ నాయక్, మరియు పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మండల పార్టీ అధ్యక్షుడు బిచ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు మాలే మల్లేష్ గౌడ్, గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మా నాయక్, సేవాదల్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ వేణు పంతులు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, చెందోజి, సత్యం యాదవ్, జహంగీర్ అలీ, మాలే మల్లేష్, జహంగీర్ బాబా, రామచంద్రనాయక్, బుచ్చయ్య, కృష్ణ, మల్లయ్య, శ్రీను, చేగురి మహేష్, రమేష్, నరేష్ నాయక్, ఇమ్రాన్ బాబా, కాల వెంకటేష్, మంకీ మహేష్, రాజేందర్ గౌడ్, మోగిల మహేష్, శ్రీకాంత్, మహేష్, నరేష్, సోమరాజు సందీప్, వినీల్ నాయక్, శ్రీను, శ్రీశైలం, లక్ష్మణ్, మల్లేష్, రాఘవులు నరసింహ, రాజు, రవీందర్, పత్య నాయక్, జంగయ్య, చంద్రయ్య, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు



**ఖమ్మం, డిసెంబర్ 22(నినాదం):** ఈ నెలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామ సర్పంచ్ల ఎన్నికల్లో విజయం సాధించిన వ్యక్తులు పదవి బాధ్యతలు చేపట్టారు. సోమవారం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలంలో ఉన్న 37 గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు నూతన పాలకవర్గాంతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారి చేత ప్రమాణ స్వీకారం చేయించి, నూతన సర్పంచులకు బాధ్యతలు అందించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఆయా గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యాలయానికి కొత్త రంగులు అందించి, ముస్తాబులు చేయించారు. నూతన పాలకవర్గానికి పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి వారి అనుచరులతో కలిసి గ్రామాల్లో ఆహ్లాదిక వాతావరణం చోటు చేసుకునే విధంగా డాన్సులు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ శాఖ వారు ముందస్తు చర్యలు చేపట్టారు.

## చాందావత్ రమేష్ బాబు అను నేను...

### విజయలక్ష్మి నగర్ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం





**ఇల్లందు, డిసెంబర్ 22 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చాందావత్ రమేష్ బాబు సోమవారం సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాజు ఆధ్వర్యంలో సెక్రటరీ రజనీకాంత్ ముందుగా సర్పంచ్ రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం చేసి పంచాయతీ నుండి వారికి పూలమాల వేసి సాలువగప్పి సన్మానించారు. రమేష్ కు ముద్రగడ సన్మానం తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా విజయలక్ష్మి నగర్ పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన రమేష్ బాబును టిడిపి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ ఘనంగా సన్మానించారు. వీరితోపాటు ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లను సాల్వ తో సన్మానించారు తర్వాత గ్రామపంచాయతీ ప్రజలు గ్రామ పెద్దలు సర్పంచ్ వార్డ్ మెంబర్లను సాల్వా తో సన్మానించరు ఈ సందర్భంగా ముద్రగడ వంశం మాట్లాడుతూ, అధికార పార్టీతోపాటు, స్థానికంగా బలంగా ఉన్న సిపిఐ పార్ట బలంగా ఉన్నప్పటికీ మా పార్టీ బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించిన ఓటర్లందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని రమేష్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, టీడీపీ నాయకులు భూక్యా రమేష్, మాటేలా రత్నాకర్, రాందాస్, శ్రీహరి, గోపాలకృష్ణ, రాజు గౌడ్, రాజేష్, శ్రీవెద్, ప్రశాంత్, బిఆర్ఎస్ నాయకులు తాండ్ర నాగరాజు, చిన్నారి, ఇషాక్, కాశీ కుమార్, కృష్ణవేణి, సిపిఎం నభి, కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, సామ్రాట్, పూనెం మధు, విజయ్, సిపిఐ బొబ్బిశెట్టి సత్యనారాయణ, తాండ్ర లక్ష్మినారాయణ, గుగులోత్ కృష్ణ, పార్టీ తేజవత్ లాలు, తుడుందెబ్బ నాయకులు రమణాల లక్ష్మయ్య, వట్టం కన్నయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కారేగాం తాండ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 22 (నినాదం):** చందూర్ మండలం కారేగాం తాండా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన డా. రమావత్ లాల్ సింగ్, ఉపసర్పంచ్ తారాచంద్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా మహిళ వార్డు సభ్యులు ఇందిరమ్మ కానుకగా ఇచ్చిన చీరలతో ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### ప్రకృతి పరిరక్షణపై అవగాహన
### కలెక్టర్ జితేష్ వి. పాటిల్
### ఏరు ఉత్సవాలలో భాగంగా
### విజయవంతంగా ఫారెస్ట్ వాక్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్22(నినాదం):** ఏరు రివర్ ఫెస్టివల్ ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, జిల్లాలోని సహజ వనరులు, అటవీ సంపద ఆధారంగా పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఫారెస్ట్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని ఫారెస్ట్ వాక్‌ను ప్రారంభించారు. అటవీ ప్రాంతాల గుండా సాగిన ఈ వాక్ యువతకు ప్రకృతితో నేరుగా మమేకమయ్యే అవకాశం కల్పించిందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతం కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి ప్రశాంతంగా సమయం గడపడానికి అనువైన మంచి పిక్నిక్ స్పాట్‌గా, అలాగే పర్యటించడానికి అద్భుతమైన సహజ ప్రదేశమని తెలిపారు. అడవులు, కొండలు, సెలయేర్లు, సహజ వృక్ష సంపద కలగలిసి ఉన్న ఈ ప్రాంతం భవిష్యత్తులో జిల్లాకు ప్రధాన పర్యాటక కేంద్రంగా ఎదిగే అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి సహజ సుందర ప్రాంతాలను యువత పెద్ద సంఖ్యలో సందర్శించి, వాటి విశిష్టతను సమాజంలోని ఇతరులకు తెలియజేస్తూ పర్యాటకంగా అభివృద్ధి చెందే విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఫారెస్ట్ వాక్ సందర్భంగా పాల్గొన్న యువత అడవిలోని సహజ అందాలు, సెలయేర్లు, వెదురు గుంపులు, వివిధ రకాల పండ్లు, ఔషధ మొక్కలు, వృక్షజాలం, జీవ వైవిధ్యానికి సంబంధించిన అంశాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో అడవుల పాత్ర ఎంత కీలకమో ఈ వాక్ ద్వారా అవగాహన కలిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాల్గొన్న యువత హస్తల వీరన్న స్వామి దర్శనం చేసుకొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ముగించారు. ప్రకృతి, ఆధ్యాత్మికత రెండూ కలిసిన ఈ కార్యక్రమం యువతకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూ అభివృద్ధి సాధించడమే లక్ష్యమని, ఇందుకు యువత భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎన్.సి.సి %ం% ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్లాసులు నిల్.. ఫీజులు ఫుల్..

### మర్కోడు అక్షర ఒకేషనల్ కాలేజీలో నిబంధనలకు నీళ్లు..
### గేదెలు, వడ్ల కుప్పలకు ఆవాసంగా ప్రాంగణం
### చదువుకు ఆమడదూరంలో విద్యార్థులు
### అధికారుల అండదండలతో అధిక ఫీజులు వసూళ్ళు
### పక్కా పాస్ పేరుతో విద్యార్థులను మోసం
### డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ తేజ్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్22(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో అక్షర ఒకేషనల్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహించకుండా విద్యార్థుల వద్ద నుండి ఫీజులు రాబడే లక్ష్యంగా నడుపుతున్నారని, కాలేజీ ప్రాంగణం గేదెలకు, వడ్ల కుప్పలకు ఆవాసంగా మారిందని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ తేజ్ అన్నారు. కాలేజీ నిర్వహణ సోమవారం పరిశీలించిన డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ తేజ్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులను కాలేజీలో జాయిన్ చేసుకొని, వారికి క్లాసులు నిర్వహించకుండా చదువులకు దూరం చేసి వారి వద్ద నుండి వచ్చే ఫీజులే లక్ష్యంగా కాలేజీ నడుపుతున్నారన్నారు. పైగా ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ కోసం సెల్ఫ్ సెంటర్ నిర్వహిస్తున్నారని, లెక్చరర్స్, స్టాఫ్ లేకుండా కాలేజీ నడవక పోవడంతో విద్యార్థులు కాలేజీ విద్యకు దూరమవుతున్నారన్నారు. కాలేజీలో ఎం.ఎల్.టి, ఇ.టి, సి.ఎస్.ఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్), ఎం.పి.హెచ్.డబ్ల్యూ (నర్సింగ్) కోర్సులు నడుస్తున్నాయని, కాలేజీలో క్లాసులు లేకుండా ప్రాక్టికల్స్ లేకుండా నర్సింగ్ విద్యార్థులకు ట్రైనింగ్ లేకుండా కోర్సు పూర్తయ్యే నాటికి విద్యార్థులకు ఫేక్ చదువు సర్టిఫికెట్లు అందిస్తున్నారన్నారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, స్థానిక ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఉపయోగం లేకుండా పోయిందన్నారు. అధికారుల అండదండలతోనే కాలేజీ యాజమాన్యం వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే ఫేక్ చదువు చెప్తూ కాలేజీ నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కాలేజీలకు సరైన ఫ్యాకల్టీ ఉపాధ్యాయులు లేకుండా, విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకుండా, చదువు చెప్పకుండా వారి వద్ద నుండి ఫీజుల రూపంలో ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా నిర్వహిస్తున్నారని అన్నారు. కాలేజీ నడవకపోవడంతో గేదెలు కట్టేసుకోవడానికి, వరి వడ్లు ఆరబెట్టుకోవడానికి కాలేజీ ప్రాంగణాన్ని ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, ఒకేషనల్ బోర్డు, స్థానిక ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీ మండలాల్లో ఒకేషనల్ కళాశాల పేరుతో విద్యార్థులను దోపిడి చేస్తున్నారని, వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.


## ప్రజలకు అందించిన సేవలే శాశ్వతం

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
### పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్22 (నినాదం):** ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందించిన సేవలు, చేసిన అభివృద్ధి శాశ్వతంగా నిలిచివుంటాయన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలో విద్యానగర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన పాలకవర్గం, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో సామాజిక సమతుల్యత, ఐక్యతను కాపాడుకోవడం పాలకవర్గ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో పని చేస్తేనే ప్రజాప్రతినిధులకు శాశ్వత గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో పాలకవర్గం క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సర్పంచి భూక్య శాంతి శ్రీ, ఉప సర్పంచి వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు.

## కొలువుదీరిన పాలకవర్గాలు



**పాలేరు, డిసెంబర్ 22 (నినాదం):** నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలవర్గాలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణాస్వీకారం లో పాల్గొన్నారు. బోదులబండ లో జరిగిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణాస్వీకారంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పాల్గొన్నారు. సభ్యులతో ప్రమాణం చేయించారు. ఆయా పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, పలు చోట్ల పంచాయతీ కార్యదర్శులు సభ్యులతో ప్రమాణాస్వీకారం చేయించారు. కోనాయిగూడెం పంచాయతీ ప్రమాణాస్వీకారం కు కాంగ్రెస్ కు చెందిన వార్డు సభ్యులు గైర్వజరయ్యారు. ఆయా గ్రామాలలో జరిగిన పంచాయతీ ప్రమాణాస్వీకారంలో సంబురాలు నిర్వహించారు. అనంతరం పంచాయతీ పాలకవర్గాల తొలి సమావేశంను నిర్వహించారు.

## కెసిఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం, రాష్ట్రనాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు



**ఖమ్మం, డిసెంబర్ 22(నినాదం):** టిడిపి అధినేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బిఆర్ఎస్ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని జిల్లా టిడిపి నేతలు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అసత్యపు మాటలపై మండిపడ్డారు తెలంగాణ సెంటిమెంట్ అడ్డం పెట్టుకుని తెలంగాణ ప్రజలను అమరవీరులను బూటకపు మాటలతో పదేళ్లు మోసం చేసిందే కాక మళ్లీ మాయ మాటలు చెప్పి చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర పాలనలో లోపాలున్నాయనడం సిగ్గుచేటని అన్నారు, ఉమ్మడి పాలనలో తెలంగాణ లో డౌలప్ చెందిన నగరాలు ఇప్పటికీ చూస్తే చంద్రబాబు అభివృద్ధి ఏంటో తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుసు అని అన్నారు, బిఆర్ఎస్ నాయకులు ఇలా అసత్యపు మాటలు అనుచిత వ్యాఖ్యలు చేయబట్టే తమ పార్టీ తుడిచి పెట్టుకుపోయిందని, చంద్రబాబు పేరు ఎత్తందే మీ పార్టీ మనుగడ ఉండదని పదే పదే ఇలా ప్రెస్ మీట్ పెట్టి అబద్ధాల మాటలు నిజం చేయాలని తెలంగాణలో తెలుగుదేశంపార్టీ ఉండొద్దని కుట్ర చేస్తున్నారని అన్నారు, ఈసారి 2028 సంవత్సరంలో తెలంగాణలో కూడా టీడీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇకనైనా బూటకపు మాటలు అసత్యపు ప్రచారాలు మానుకొని నిజమైన ప్రతిపక్ష పార్టీ అసెంబ్లీ కి వెళ్ళి ప్రభుత్వంతో పని చేయించుకోనే పనిలో ఉండాలని హితవు పలికారు, అదేవిధంగా నిన్న ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా వారి అభిమానులు బైక్ ర్యాలీ చేసి డీజే పాటలతో సంబరాలు చేసుకునేది చేసుకోక తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి జై జగన్ డౌన్ డౌన్ చంద్రబాబు అని నినాదాలు, వికృత చేష్టలు చేసిన సంగతి విధితమే.. దీనికి సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకులు అంతా కలిసి పాదయాత్రగా వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్ లో బైఠాయించి రాస్తారోకో చేసి ఫిర్యాదు చేయడం జరిగింది, కావున టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎక్కడ రాజకీయ ఘర్షణలు పడవద్దని శాంతి భద్రతలకు విగాథం కలిగించకూడదని సమన్వయం పాటించాలని అన్నారు. పోలీసులకు పిర్యాదు చేశాం కనుక చట్టం తనపని తాను చేసుకు పోతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, నాగండ్ల మురళి, వాసిరెడ్డి భాస్కరరావు, రాజేశ్వరి, మందపల్లి రజిని, నున్నా నవీన్, ప్యారిస్ వెంకన్న, గుడెపిన్ని నాగేశ్వరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, కూచిపూడి జై, నల్లమోతు సత్యనారాయణ, కొలికొండ మురళి, తదితరులు ఉన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోళ్లు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### 90 శాతం రైతులకు ధాన్యం డబ్బులు జమ
### సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 22 (నినాదం):** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఖమ్మం జిల్లాలో సజావుగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపా రు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలుపై వివరాలను సంబంధి త అధికారులతో అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు జిల్లాలో సజా వుగా జరుగుతుందని, 90 శాతం రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేసామని, డిసెంబర్ చివరి నాటికి చాలా వరకు మండలాల్లో కొను గోలు ప్రక్రియ ముగుస్తుందని తెలి పారు. మధిర, ఎర్రుపాలెం, బోనక ల్, వైరా మండలంలోని కొన్ని గ్రా మాలలో సంక్రాంతి వరకు కొను గోలు జరిగే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో 331 ధా న్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 43 వేల 236 మంది రైతుల నుంచి సుమారు 601 కోట్ల విలువ గల 2 లక్షల 51 వేల 847 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 37 వేల 373 మంది రైతులకు 530 కోట్లకు పైగా నిధులు చెల్లిం పులు చేశామని అన్నారు. జిల్లాలో 22 వేల 83 మంది రైతుల దగ్గర నుంచి సన్న వడ్లు కొనుగోలు చేసి 68 కోట్ల 33 లక్షల 86 వేల 400 రూపాయలు బోనస్ క్రింద అందిం చామని అన్నారు. జిల్లాలో మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకా శం ఉందని కలెక్టర్ తెలిపారు. రాబో యే రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కు సైతం పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి వినియోగించే 320 వాహనాలలో జి.పి.ఎస్. ట్రాకర్ ఏర్పాటు చేయా లని కలెక్టర్ సూచించారు. వ్యవసా య శాఖ పరిధిలో అనేక అంశాల లో ఖమ్మం జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓ. లు, ఇతర సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జి ల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవకుడిగా పనిచేస్తా..

### రేగళ్ల పెద్ద తండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ
### సర్పంచ్‌గా లావుడ్యా పూర్ణ ప్రమాణ స్వీకారం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 22(నినాదం):** లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల పెద్దతండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా లావుడ్యా పూర్ణ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కూడా పంచాయతీ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో పూర్ణ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో గ్రామానికి ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తానని స్పష్టం చేశారు. సర్పంచ్ అనే పదవిని అధికారంగా కాకుండా, ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించి పనిచేస్తానని అన్నారు. “నేను మీకు సర్పంచ్ మాత్రమే కాదు.. మీ సేవకుడిని. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా జీవిత లక్ష్యం. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయను” అని లావుడ్యా పూర్ణ హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యాలు, విద్య%-%వైద్య రంగాల మెరుగుదలతో పాటు పేద, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత, రైతుల సమస్యల పరిష్కారం తన ప్రాధాన్యత అని వెల్లడించారు. గ్రామపంచాయతీని పారదర్శకంగా, ప్రజాభిప్రాయంతో నడిపిస్తానని, ప్రతి నిర్ణయంలో గ్రామసభను కేంద్రంగా ఉంచుతానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా పని చేస్తానని, ప్రజల సహకారం ఉంటే రేగళ్ల పెద్దతండాను ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం 1వ వార్డు నూనావత్ శారద, 2వ వార్డు భూక్యా సునీత (ఉప సర్పంచ్), 3వ వార్డు భూక్యా శ్రీను, 4వ వార్డు అజ్మీరా సునీత, 5వ వార్డు మెంబర్ దారావత్ శాంతి, 6వ వార్డు దారావత్ సురేష్, 7వ వార్డు దారావత్ మణి, 8వ వార్డు గొగ్గెల సుధీర్ లను ఘనంగా సన్మానించారు. సర్పంచ్, ఉపసర్పంచ్ లను మురళీకృష్ణ న్యూరో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మురళీకృష్ణ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, యువత, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రతి గ్రామానికి నిధులు సమకూర్చే బాధ్యత నాది

### నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో
### డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం, డిసెంబర్ 22(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ మండలంగా రఘునాధపాలెం మండలాన్ని తీర్చిదిద్దే బాధ్యత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీసుకున్నారని రాష్ట్ర యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. సోమవారం మండలంలో నూతనంగా సర్పంచులు బాధ్యతలు తీసుకున్న పిముట వారి వారి గ్రామాలకు వెళ్లి నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో తుమ్మల ఇచ్చినా వాగ్దానంతో పాటు, గ్రామాల్లో మీరు ఇచ్చిన వాగ్దానం సైతం నెరవేర్చే బాధ్యత మంత్రి తుమ్మల తీసుకుంటున్నారని అన్నారు. గ్రామాల్లో మౌలిక వస్తువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు సమకూర్చే బాధ్యత తాను సైతం తీసుకొని వాటిని మీ దొర ప్రజలకు చేరే విధంగా తాను ప్రయత్నం చేస్తానని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని తద్వారా గ్రామలు అభివృద్ధి చెందాలంటే అన్ని పక్షాలు ఒకటిగా ఉండాలని అన్నారు. ఆయన వెంట ఏం సి చైర్మన్ హనుమంతరావు, మాజీఏ ఏం సి చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ఖమ్మం నగరపార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, ఆయా గ్రామ ఎన్నికల ఇన్చార్జులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.





# బెల్టు షాపుల బెల్ట్ తీయండి

### ఆదాయం కాదు..

### ప్రజల ఆరోగ్యం ముఖ్యం

### అధికారులతో సిఎం చంద్రబాబు





**అమరావతి, డిసెంబర్ 25(నినాదం):** లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా థామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

## రాజధాని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు

### జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం

### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



**గుంటూరు, డిసెంబర్ 25(నినాదం):** జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ? అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర్ణయం తీసుకుంటామన్నారు.

## కడపవాసులకు పండగే..

### సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ కడప వరకూ పొడిగింపు

### కేంద్రం వద్ద ప్రతిపాదన..



**కడప, డిసెంబర్ 25(నినాదం):** మైసూరు రేణిగుంట వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కడప వరకూ పొడిగించాలంటూ కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. ఈ విషయమై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అలాగే మచిలీపట్నం ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలుకు ముద్దనూరులో స్టాపింగ్ ఇవ్వాలని కోరారు. వైఎస్ అవినాష్ రెడ్డి అభ్యర్థనపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. మరోవైపు మైసూరు రేణిగుంట రైలును కడప వరకూ పొడిగించాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. కడప జిల్లావాసులకు తీపికబురు. మైసూరు రేణిగుంట వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును కడప వరకూ పొడిగించాలంటూ కేంద్ర ప్రభుత్వం వద్దకు ప్రతిపాదన చేరింది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి .. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి ఈ విషయం మీద వినతి పత్రం సమర్పించారు. మైసూరు - రేణిగుంట వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను కడప వరకూ పొడిగించాలని.. అలాగే మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలుకు ముద్దనూరు రైల్వేస్టేషన్‌లో స్టాపింగ్ కల్పించాలని కేంద్ర మంత్రిని కోరారు. మైసూరు - రేణిగుంట - మైసూరు వీక్లీ స్పెషల్ ట్రైన్ ప్రస్తుతం రేణిగుంట వరకూ నడుస్తోంది. అయితే ఈ రైలును కడప వరకూ పొడిగించాలని కడప ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు.

## వాసు పోస్టింగ్.. ఊస్టింగ్!



**కడప, డిసెంబర్ 25(నినాదం):** కడప: రాజకీయ నేతలు అనుక్షణం సేవాభావం కలిగి ఉండాలి. సమాజ శ్రేయస్సుపై అంకితభావంతో మెలగాలి. చెప్పే మాటల్లో నిజాయితీ, ఆచరణలో చిత్తశుద్ధి కన్పించాలి. అప్పుడే ప్రజల్లో మెప్పు, ఆయా రాజకీయ పార్టీల్లో పరపతి ఉంటుంది. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే అంతే స్పీడ్‌గా తిరోగమనం చవిచూడాల్సి వస్తుంది. టీడీపీ నేత శ్రీనివాసులరెడ్డి తీరే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. వాసు వ్యవహారశైలితో విసిగిపోయిన టీడీపీ అధిష్టానం తాజాగా జిల్లా బాధ్యతల నుంచి తప్పించింది. జిల్లా తెలుగుదేశం పార్టీలో రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి కింగ్ పిన్... పార్టీ యావత్తు తన చుట్టే తిరిగేది. నియోజకవర్గాల్లో తాను సూచించిందే ఫైనల్. ఇది పదేళ్ల క్రితం మాట. క్రమేపీ తప్పించుకునే ధోరణి అలవాటు చేసుకున్నారు. ఉన్న కేడర్‌లో నమ్మకం సన్నగిల్లింది. కడప పార్లమెంటు పరిధిలో కీలక నేతగా ఉన్న ఆయన, కేవలం కడప అసెంబ్లీ నియోజకవర్గానికి పరిమితం కావాల్సి వచ్చిందని విశ్లేషకులు వివరిస్తున్నారు. పోనీ కడప నియోజకవర్గంలో కూడా పార్టీ కేడర్‌కు భరోసాగా నిలిచారా?అంటే అదీ లేదు. అంతర్గతంగా పైచేయి సాధించాలనే తపనతో ఎన్నో ఏళ్లుగా టీడీపీ కోసం అంటిపెట్టుకొని వస్తున్నవారిని వ్యూహాత్మకంగా దెబ్బతీశారు. చివరికి కార్పొరేషన్ పాలకమండలిలో టీడీపీ పరువు నిలిపిన ఏకై క కార్పొరేటర్ ఉమాదేవి కుటుంబానికి రాజకీయంగా ముప్పుతిప్పలు పెట్టారు. ఎన్నికలకు ముందు సర్వస్వం టీడీపీనే అనుకున్న వారిని క్రమేపి దూరం చేసుకుంటూ వచ్చారని పరిశీలకులు పేర్కొంటున్నారు.

**ఒంటెత్తు పోకడలు...దౌర్జన్యకర ఘటనలు**

టీడీపీ అధికారంలోకి వచ్చాక పార్టీలో తాను చెప్పిందే వేదం, తన మాటే శాసనం అన్నట్లు వాసు వ్యవహరించారు. కడప గడపలో వైరిపక్షానికి చెందిన రెండు బార్లు బలవంతంగా లాక్కున్న ఘటన తెరపైకి వచ్చింది. మూడు దశాబ్దాలుగా మద్యం వ్యాపారంలో తలమునకలైనప్పటికీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని సదరు మద్యం వ్యాపారి వాపోవడం గమనార్హం. టీడీపీ కేడర్‌పై అంతర్గతంగా పైచేయి సాధించాలనే తపనే ఇలాంటి దౌర్జన్యకర ఘటనలను ప్రోత్సహించేలా చేసిందని విశ్లేషకుల మాట. ఇలాంటి చర్యలతో విసిగిపోయిన టీడీపీ కేడర్ పొరుగు నియోజకవర్గానికి చెందిన పుత్తా నరసింహారెడ్డి వద్దకు క్యూ కట్టారు. వివిధ రూపాల్లో నిరసనలు పాటించడం, కమలాపురానికెళ్లి మరీ పుత్తాకు మొరపెట్టుకుంటూ వచ్చారు. ఈ పరిణామాలను సరిదిద్దుకోవాలనే ఆలోచన లేకపోవడంతో అధిష్టానం వద్ద మరింత చులకన కావాల్సి వచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కడపలో నిర్దిష్ట అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టలేకపోయారు. ఎంతసేపు వైరిపక్షంపై కక్ష సాధింపు రాజకీయాలకు పరిమితం అయ్యారు. ఇలాంటి ఘటన లన్నీ కూడా అధ్యక్ష పదవి తొలగింపునకు ప్రధాన కారణమయ్యాయని పరిశీలకులు వివరిస్తున్నారు.

**టీడీపీ అధ్యక్షుడిగా భూపేష్**



కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల సుబ్బరామిరెడ్డి (భూపేష్‌రెడ్డి)ని ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ప్రధాన కార్యదర్శిగా జబీబుల్లా (ప్రొద్దుటూరు)ను నియమించారు. కాగా భూపేష్ జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్‌పై ఆశలు పెట్టుకుంటే చిన్నాన్న ఆదినారాయణరెడ్డి పొత్తులో భాగంగా బీజేపీ టికెట్ దక్కించుకున్నారు. విధిలేని పరిస్థితుల్లో ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవాల్సి వచ్చింది. గ్రూపు రాజకీయాలకు, అంతర్గత విభేదాలకు తావు లేకుండా ఉండేందుకే తాజాగా జిల్లా అధ్యక్ష పదవి అప్పగించి ఉంటుందని రాజకీయ వేత్తలమాట. పైగా అధిష్టానం రిమోట్ కంట్రోల్ ద్వారా పార్టీని చక్కదిద్దేందుకు కట్టబెట్టారని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు.

## ఉపాధిహామీ పథకంలో మార్పు సరికాదు

### వెంటనే కేంద్రానికి ఎపి లేఖ రాయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

**విజయవాడ, డిసెంబర్ 25(నినాదం):** ఉపాధిహామీ చట్టం స్థానంలో జీరాంజీ పథకం తీసుకురావడం సరికాదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, పేదలు, గ్రామీణ కూలీలు ఎక్కువమంది ఉన్నారని, కొత్త పథకం వల్ల వారందరికీ ఉపాధి పోతుందని తెలిపారు. రాయలసీమలోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ గతంలో ఆకలిచావులు ఉండేవని, ఉపాధిహామీ వల్ల తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం 50 రోజులు దొరుకుతున్న పనికి గ్యారంటీ లేకుండా పోతుందని పేర్కొన్నారు. నూతన నిబంధనల వల్ల రాష్ట్రంపై రూ.3000 కోట్ల భారం పడుతుందని వివరించారు. అయినా టిడిపి, వైసిపి నాయకులు నోరెత్తడం లేదని విమర్శించారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతోపాటు, రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని కోరారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు సోమవారం ఆందోళనకు దిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ చేపట్టిన చట్ట సవరణను వ్యతరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి.

## బిర్యానీ తిన్న

## మత్స్యకారులకు ఫుడ్ పాయిజనింగ్

**కాకినాడ, డిసెంబర్ 25(నినాదం):** కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతంలో విషతుల్య ఆహారం కలకలం రేపింది. తీర ప్రాంతానికి చెందిన కొందరు మృత్సకారులు అస్వస్థతకు గురవ్వడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఉప్పాడ తీర ప్రాంతానికి చెందిన 8 మంది మత్స్యకారుల సమూహం ఇటీవల చేపల లోడింగ్ కోసం బైరవపాలెం వెళ్లారు. తిరిగి వచ్చే సమయంలో ఆకలేసి తాళ్లరేవు సమీపంలో గల ఓ హోటల్లో బిర్యానీ ఆరగించారు. ఫుడ్ పాయిజన్ కావడంతో.. అస్వస్థతకు గుర్రై వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో వారిని యు.కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు స్థానికులు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అయితే.. అక్కడి వైద్యులు వీరిని పరీక్షించిన తర్వాత ప్రమాదమేమీ లేదని నిర్ధారించారు. దీంతో బాధితులు సహా వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం.. వారు పిఠాపురంలో చికిత్స పొందుతున్నారు.

## ఉగాధికి నంది నాటకోత్సవాలను నిర్వహించే ఆలోచన






### ఎపిలో నిర్మించే చిత్రాలకు రాయితీలు ఇస్తాం

### జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ్ ఉత్సవాలు

### పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేశ్

**అమరావతి, డిసెంబర్ 25(నినాదం):** వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వీటిని తిరిగి అత్యంత వేడుకగా నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు. జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి కందుల ఆవిష్కరించారు. అనంతరం సినీ పరిశ్రమ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏపీలో షూటింగ్ జరుపుకొనే చిత్రాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం ఉంటుంది. నంది అవార్డులు.. నంది నాటకోత్సవాలు జరగాలి. నాటకాన్ని సినిమానూ సమానంగా చూడాలని సీఎం పలుమార్లు చెబుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారానికి త్వరలో సినిమాటోగ్రఫీశాఖ ఓ సమావేశం నిర్వహించనుంది. కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఏ రకమైన ఆలోచన చేయాలి? వాళ్ల ఇబ్బందులను తొలగించాలన్న దానిపై ఇందులో మాట్లాడతాం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ వర్గాలేవీ పాల్గొనడం లేదు. వారితో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వారికి వివరిస్తామని మంత్రి దుర్గేశ్ వివరించారు. బడ్జెట్‌ను బట్టి సినిమాకు సహకారం అందించాలని ఒక ఆలోచన ఉంది. అలాగే ఏపీలో షూటింగ్ చేసిన సినిమాలకు ఇంకొంత సపోర్ట్ చేయాలి. థియేటర్ల నుంచి ఆదాయం తగ్గుతోంది కాబట్టి, ప్రస్తుతం ఉన్న విధి విధానాల ప్రకారం అత్యధిక బ్జడెట్ సినిమాలకు సహకారం అందిస్తున్నాం. ఇక్కడ రెండు వాదనలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నటీనటుల పారితోషికం కాకుండా సినిమా బ్జడెట్ ఎక్కువగా ఉంటే ఆ సినిమాకు సహకారం ఇవ్వాలని ఒక వాదన నడుస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికంతో కలిపితే సినిమా బ్జడెట్ అవుతుందన్న మరో వాదన కూడా ఉంది. ఈ రెండింటికీ మధ్యే మార్గంగా ఎలా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. ఏపీలో ఎక్కువగా షూటింగ్ సినిమాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం అని మంత్రి వివరించారు.

## ఎంజి నరేగాకు తూట్లు పొడవడం దారుణం

### జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

### ఆర్ఎసెస్ భావజాలంతో పనిచేస్తున్న మోడీ

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగిన లెఫ్ట్ పార్టీలు



**విజయవాడ, డిసెంబర్ 25(నినాదం):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టం స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి -జి రాం జి 2025 (వికసిత్ భారత్-గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజివికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ తో అంటకాగుతున్న మోడీ ప్రభుత్వం మరోసారి మహాత్ముని హత్యగావించిందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య విద్వేషం సృష్టించింది చాలదన్నట్లుగా మరోసారి మతాలను ప్రతిబింబించే విధంగా చట్టాలకు పేర్లు పెడుతూ బీజేపీ ప్రజల్లో మరోసారి మత వైషమ్యాలను సృష్టించాలని చూస్తుందన్నారు. మహాత్ముని్ని అవమానిస్తున్న బిజెపినీ నిలదీయడంలో కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి వైఫల్యం చెందిందన్నారు. జి రామ్ జి బిల్లు రద్దు చేసే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ?. మోడీ, అమిత్ షాలు ప్రజల్లో మహాత్మా గాంధీ పేరు వినపడకూడదనే కుట్ర చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. కరువు ప్రాంతాలలో ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ తప్పుబట్టారు. కొత్త చట్టం రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కూటమినేతలు తమ స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారంటూ ధ్వజమెత్తారు. నేరేగా స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు గ్రామీణ ప్రాంత రైతు కూలీల పక్షాన నిలబడి చిత్తశుద్ధితో పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. ఈ ధర్నాలో ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరామ్, ఎస్ యు సి ఐ నాయకులు సుధీర్, న్యూ డెమోక్రసీ నేత రామకృష్ణ, లిబరేషన్ నాయకులు ఈశ్వర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు బోయి సత్య బాబు, పివి ఆంజనేయులు, కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి వ్యవహారం

### చెవిరెడ్డిని విచారించిన సిట్

**అమరావతి, డిసెంబర్ 25(నినాదం):** టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సోమవారం విచారించింది. విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న చెవిరెడ్డిని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విచారించారు. కల్తీ నెయ్యి కుంభకోణం జరిగిన సమయంలో టీటీడీ బోర్డు సభ్యుడుగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు అనుమతి ఇవ్వడంతో సోమవారం విచారణ చేపట్టారు. విచారణలో అప్పట్లో నెయ్యి కాంట్రాక్టును మార్చిన అంశం, ఆ నిర్ణయం వెనుక ఉన్న కారణాలు, సంబంధిత వ్యక్తులతో జరిగిన చర్చలపై సీబీఐ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఈ వ్యవహారానికి సంబంధించి కీలక సమాచారాన్ని చెవిరెడ్డి నుంచి సేకరించినట్లు సమాచారం. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వరుస కేసుల్లో ఆయనపై విచారణ కొనసాగుతుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కల్తీ నెయ్యి కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.


## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు, డిసెంబర్ 25(నినాదం):** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో ఛైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

## జెన్ జి వ్లాగన్ స్వాతి రోజుకు పవన్ అభినందనలు

- ఆమె సాహస యాత్రలపై డిప్యూటీ సిఎం ఆరా



**అమరావతి, డిసెంబర్ 25(నినాదం):** :దేశవ్యాప్తంగా బైక్‌పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్ జి వ్లాగర్ స్వాతి రోజాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఆమె చేస్తున్న సాహన యాత్ర గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ని స్వాతి రోజా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించినప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం పవన్ కల్యాణ్‌ని కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కల్యాణ్ పంచుకున్నారు.


సంపాదకీయం

## సవాళ్లు
# ఎవరి ప్రయోజనాల కోసం !

రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్లు విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్‌-ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్‌ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచింది.

# భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

### ఇరు దేశాల మధ్య కుదరిన ఒప్పందం



**న్యూఢిల్లీ,డిసెంబర్22(నినాదం):** భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్- న్యూజి లాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదుర్చుకున్నది ఏడవ ఒప్పందం. '9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఃూగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగుపరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్‌ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

# అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

### 25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి



**తిరుమల, డిసెంబర్ 25(నినాదం):** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్చుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారత దేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరించారు. ఈ అంశాన్ని సౌహార్ధపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

# రన్‌వేపై నేలపై కూర్చుని పరీక్ష

### ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్



**భువనేశ్వర్, డిసెంబర్ 22(నినాదం):** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.

### ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో
# దెబ్బతిన్న రెండు నౌకలు

**మాస్కో, డిసెంబర్ 22(నినాదం):** ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రెండు నౌకలు దెబ్బతిన్నట్లు రష్యా అధికారులు సోమవారం తెలిపారు. డ్రోన్ దాడిలో రెండు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నౌకల్లో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంతంలోని నల్ల సముద్ర తీరంలో ఉన్న వోల్నా గ్రామంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడిందని క్రాస్నోడార్ ప్రాంతానికి చెందిన కార్యనిర్వాహక ప్రధాన కార్యాలయం టెలిగ్రామ్‌యాప్‌లో పేర్కొంది. నల్లసముద్రంలోని వోల్నా టెర్మినల్ వద్ద ఉన్న నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా ఖాళీ చేయించామని తెలిపింది. డ్రోన్ దాడితో 1,500 చదరపు మీటర్ల వరకు మంటలు వ్యాపించాయని, స్థానిక కాలమానం 2.00 గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ తరచుగా క్రాస్నోడార్ ప్రాంతంపై విరుచుకుపడుతోందని రష్యా ఆర్మీ తెలిపింది. శుద్ధి కర్మాగారాలు, ఇంధన గిడ్డంగులు, ఓడరేవులు మరియు వైమానిక స్థావరాలను లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేస్తోందని పేర్కొంది.నల్లసముద్ర ప్రాంతం రష్యా ఇంధన ఎగుమతులు మరియు సైనిక వ్యూహాలకు ముఖ్యమైన కేంద్రంగా ఉంది. క్రిమియా సరిహద్దులో, దక్షిణ ఉక్రెయిన్‌లోని డ్రోన్ పరిధిలో ఉంది. నల్లసముద్ర ప్రాంతంలోని వోల్నా గ్రామం రష్యాకు కీలకం. ఇది 2014లో ఉక్రెయిన్ నుండి విలీనం చేయబడిన క్రిమియన్ ద్వీపకల్పానికి ప్రధాన భూభాగాన్ని అనుసంధానిస్తుండటంతో పాటు కెర్చ్ జలసంధిపై ఉన్న క్రిమియన్ వంతెనకు దగ్గరగా కూడా ఉంటుంది.

# నేడు జాతీయ రైతు దినోత్సవం



భారత వ్యవసాయం: ప్రాముఖ్యత, సవాళ్లు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని భారత దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ దివస్)ను ఘనంగా జరుపుకుం టారు. మన జీవితాలకు ఆధారమైన రైతుల సేవలను గౌరవించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం. భారతదేశ ఐదవ ప్రధానమంత్రి కి. శే. శ్రీ చౌదరి చరణ్ సింగ్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజును రైతు దినోత్సవంగా ప్రకటించారు. తొలి కిసాన్ దివస్‌ను 2001 సంవత్సరంలో నిర్వహించారు.

**దేశంలో రైతు ప్రాముఖ్యత**

"రైతు యొక్క పది వేళ్ళు బురదలోకి వెళ్లితేనె మన ఐదు వేళ్ళు నోట్లోకి వెళుతాయి" అనేది ఎంత సత్యమో ఆకలి తీర్చే ఆధారం రైతన్న అనేది అంతే సత్యం."అన్నదాత సుఖీభవ" అనే నినాదం రైతు విలువను మరింత ఇనుమడిస్తుంది. రైతు సంతోషంగా ఉంటే దేశం సంతోషంగా ఉంటుంది. కోట్లాది మంది ప్రజల ఆకలి తీర్చడంలో రైతుల పాత్ర అమూల్యం.అందుకే రైతును దేశానికి వెన్నెముక అన్నారు పెద్దలు. దేశ అవసరాలకే కాకుండా, భారతదేశం విదేశాలకు కూడా ఆహార పదార్థాలను ఎగుమతి చేస్తోంది. ధాన్యాలు, పప్పులు, కూరగాయలు, పండ్లు వంటి ఆహార పంటల ఉత్పత్తి ద్వారా దేశీయ రైతులు జాతి ఆహార భద్రతకు బలమైన పునాది వేస్తున్నారు.

**రైతు-ఆహారం భావన**

రైతు ఆహారం అంటే నేరుగా పొలం నుంచి వచ్చే స్వచ్ఛమైన, పోషక విలువలున్న ఆహారం. ఇది మధ్యవర్తులు లేకుండా రైతు నుంచి వినియోగదా రుడికి చేరే ఆహార వ్యవస్థ. సంప్రదాయ వంటకాలు, స్థానిక పంటలు, సేంద్రియ మరియు సహజ పద్ధ తుల్లో పండిన ఆహారం ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడుతుంది. అలాగే రైతులకు సరైన ధర లభించేందుకు, పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఉపకరిస్తుంది.

**భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం**

భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో వ్యవసా య రంగం వాటా గతంతో పోలిస్తే తగ్గుతున్న పుటికీ, దేశ ఆర్థిక వ్యవస్థలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వాటా సుమారు 18.2% గా ఉంది. పారిశ్రామిక, సేవల రంగాల వేగవంతమైన వృద్ధి కారణంగా ఈ శాతం తగ్గింది. అయినప్పటికీ, దేశ జనాభాలో సుమారు 42.3% మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం వ్యవసాయమే. 2022-23లో వ్యవసాయ వృద్ధిరేటు 3.5%గా ఉండగా, ఆహార ధాన్యాల ఉత్పత్తి 329.7 మిలియన్ టన్నులకు చేరింది.

**రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు**

వ్యవసాయ రంగంలో అత్యంత విషాదకరమైన సమస్య రైతు ఆత్మహత్యలు. అప్పుల భారం, పంట నష్టం, గిట్టుబాటు ధరలు లేకపోవడం, నీటి వనరుల కొరత, నకిలీ విత్తనాలు వంటి సమస్యలు రైతులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. అధిక వడ్డీకి ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్న రుణాలు తీర్చలేక రైతులు నిస్సహాయ స్థితికి చేరుతున్నారు.

**ప్రభుత్వ చర్యలు**

ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. రుణమాఫీ, తక్కువ వడ్డీ రుణాలు, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, పీఎం కిసాన్ యోజన, తెలంగాణలో రైతుభరోసా వంటి పథకాలు రైతులకు భరోసా కల్పిస్తున్నాయి. అలాగే పెట్టుబడి ఖర్చు తగ్గించేందుకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు.

భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న అత్యంత విషాదకరమైన సమస్య రైతుల ఆత్మహత్యలు. అన్నదాతగా పిలవబడే రైతు, అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాలు తీసుకోవడం సామాజిక మరియు ఆర్థిక సంక్షోభానికి నిదర్శనం.

**ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు:**

అప్పుల భారం: పంట పెట్టుబడి కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీకి అప్పులు చేయడం, అవి తీర్చలేక ఒత్తిడికి లోనవ్వడం ప్రధాన కారణం

పంట నష్టం: అకాల వర్షాలు, కరువు కాటకాలు, తెగుళ్ల వల్ల పంటలు చేతికి రాకపోవడం రైతును కోలుకోలేని దెబ్బ తీస్తుంది

**గిట్టుబాటు ధర లేకపోవడం:** పండించిన పంటకు మార్కెట్‌లో సరైన ధర లభించకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాదు

**నీటి వనరుల కొరత:** భూగర్భ జలాలు అడుగంటిపోవడం, సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడం వల్ల మెట్ట ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

నకిలీవిత్తనాలు మరియు ఎరువులు: నాణ్యత లేని విత్తనాల వల్ల పంట దిగుబడి తగ్గి రైతు నష్టపోతున్నాడు.

**రైతులు -ఉద్యమాలు**

ఒకప్పుడు రైతు ఉద్యమాలు భూసంస్కరణ లాంటి వాటిని సాధించిన చరిత్ర ఉంది. నేటి రైతు ఉద్యమాలు గిట్టుబాటు ధరలు,కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు, వ్యవసాయ విధానాలపై దృష్టి సారిస్తున్నాయి.

**ఆధునిక వ్యవసాయ సాంకేతికత**

నేటి వ్యవసాయం సాంకేతికతతో ముడిపడి ఉంది. డ్రోన్లు, సెన్సార్లు, శాటిలైట్ ఇమేజరీ, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక పద్ధతులు "ఖచ్చితమైన వ్యవసాయం" కు దోహదపడుతున్నాయి. ఇవి నీరు, ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, దిగుబడి మరియు లాభాలను పెంచుతున్నాయి. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు రైతులకు మార్కెట్ సమాచారం, సలహాలను అందిస్తున్నాయి.

**ముగింపు**

జాతీయ రైతు దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదుబి రైతు జీవితాన్ని అర్థం చేసుకుని, వారి సమస్యలకు పరిష్కార మార్గాలు వెతకాల్సిన రోజు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. వ్యవసాయం, సాంకేతికత, ప్రభుత్వ మద్దతు, ప్రజల సహకారం కలిసి రైతును ఆర్థికంగా, సామాజికంగా బలపరిస్తేనే భారతదేశం సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది.రైతే రాజు కావాలని కోరుతూ...


సుఖీభవ..!సుఖీభవ..!

అన్నదాత సుఖీభవ..!!



**-వ్యాసకర్త**
**బి.ప్రభాకర్ రెడ్డి,**
**ప్రభుత్వ ఉపాధ్యాయుడు**
**(టీ బి ఎస్ ఎఫ్ అధ్యక్షులు, భూపాలపల్లి )**
**7539975383**

# కవితా కళానిధి బలిజేపల్లి



**డిసెంబర్ 23...**
**బలిజేపల్లి లక్ష్మీకాంతం జయంతి**

కాలం ఎదైనా, ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. 20 వ దశ కారంభంలో ఒకరు నాటకీకరించిన కథనే స్వీకరించి పలువురు అనువదించ డం, అదే కథనే నాటకాలుగా రాయడం జరిగింది. నాటకాలలో పద్యాలకు, పాటలకు ప్రాధాన్యత అధికంగా ఇచ్చిన కాలమది. ఈ విధంగా పలు పలువురు రచయితలు అత్యధికంగా రాసి ప్రదర్శనలకు అవకాశం కల్పించిన నాటకం సత్య హరిశ్చంద్ర. అందునా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి హరిశ్చంద్ర నాటకం మిగుల ప్రజాదరణ పొందింది.ఎందరో నాటక రచయితలకు సినిమా నిర్మాత దర్శకులకు స్ఫూర్తిని కలిగించిన లక్ష్మీకాంత కవి గురించి తెలియ పరిచే చిరు ప్రయత్నం ఇది.బలిజేపల్లి లక్ష్మీకాంతం లేదా లక్ష్మీకాంత కవి (డిసెంబరు 23, 1881 - జూన్ 30, 1953) స్వాతంత్ర్య సమరయోధులు, అవధాని, నాటక రచయిత, రంగస్థల, సినిమా నటులు. "తిరమై సంపదలెల్ల వెంట నౌకరీతిన్"...'మాయామేయ జగంబె నిత్యమని, సంభావించి'... 'చతురంభోధి పరీత భూధరణీ రక్షాదక్ష' ... సాగిరావు ఏరికిన్ ఏసరికి యేపాటు విధించెనో... "దళమౌ పయ్యెదలో నడం గియు...లాంటి హరిశ్చంద్ర నాటకంలోని పద్యాల మాధుర్యాన్ని ఒకసారైనా ఆస్వాదించని తెలుగు నాటక అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇవి అన్నీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి విరచిత 'సత్య హరిశ్చంద్రీయము' నాటకం లోనివే.

భారతీయ భాషల్లో 'హరిశ్చంద్ర' నాటకానికి ఒక ప్రత్యేక స్థానముంది. మూకీ యుగంలో నాలుగు సార్లు, టాకీ యుగంలో ఇరవై సార్లు వెండి తెర కెక్కిన ఒకే ఒక కథ ఇది. 1913లో చలనచిత్ర పితామహుడు దాదా సాహెబ్ ఫాల్కే 'రాజా హరిశ్చంద్ర' సినిమాను పూర్తిస్థాయి మూకీ చిత్రంగా మరాఠీలో నిర్మిం చిన తరవాత అదే కథను 'సత్య వాది రాజా హరిశ్చంద్ర' పేరుతో మరాఠీలోనే 1917లో లఘు చిత్రంగా నిర్మించారు. ఇదే మూల కథను 'సత్యవాది రాజా హరిశ్చంద్ర' పేరుతోనే రుస్తుంజీ ధోతీవాలా కూడా బెంగాలీ భాషలో నిర్మించాడు. తెలుగులో 1935లో ఒకసారి 1956లో మరొక సారి 1965లో చివరి సారి హరిశ్చంద్ర సినిమా వచ్చింది. ఇన్నిసార్లు ఇదే కథను సినిమాగా మలచడానికి కారణం... ఆ నాటికే ముందే ఆ నాటకం ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేయడమే. ఆ నాటక కర్త కవితా కళానిధి బలిజేపల్లి కావడం తెలుగు వాళ్లకు గర్వకారణం. ఆ నాటకంలోని పద్యాలు, సంభాష ణలు నాడు వెలుగు వారి నోళ్లలో నిరంతరం నానుతునే ఉండేవి.1935లో తెలుగు తొలిటాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద' నిర్మించిన స్టార్ ఫిలిం కార్పొరేషన్ సంస్థ 'హరిశ్చంద్ర' సినిమాను తెలుగులో నిర్మించి నప్పుడు బలిజేపల్లి నాటకాన్ని స్ఫూర్తిగా తీసుకోవడం గమనార్హం. ఆ చిత్రానికి మాటలు, పాటలు, పద్యాలు బలిజేపల్లి కవే సమ కూర్చడం విశేషం. 1936లో అదే ఈస్ట్ ఇండియా కంపెనీ వారు సి. పుల్లయ్య దర్శకత్వంలో 'సతీ అనసూయ', 'ధృవ విజయము' జంట సినిమా లను నిర్మించారు. ఈ చిత్రాల నిర్మాణం కలకత్తాలోనే జరిగింది. ఈ చిత్రాలకు కథ, మాటలు, పాటలు, పద్యాలు రాసేందుకు బలిజేపల్లిని చిత్తజల్లు పుల్లయ్య కలకత్తాకు ఆహ్వానించారు. తెలుగులో వచ్చిన తొలిబాలల చిత్రం ధృవ విజయం కావడం విశేషం.1938లో జయా ఫిలిమ్స్ సంస్థ చిత్రపు నరసింహారావు దర్శకత్వంలో తొలి చిత్రంగా 'కృష్ణ జరాసంధ' సినిమాను నిర్మించింది. వేలూరి శివరామశాస్త్రి రచించిన కథకు బలిజేపల్లి పాటలు, పద్యాలు సమకూర్చారు. 1939లో జగదీశ ఫిలిమ్స్, అధినేత వై.వి.రావు (యరగుడిపాటి వరద రావు) దర్శకత్వంలో 'మళ్ళీ పెళ్లి' అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రానికి మాటలు, పాటలు బలిజేపల్లి రాశారు.1921-23 ప్రాంతాల్లో కాళ్ళకూరి నారాయణ రావు వరకట్న పిశాచిని నిరసిస్తూ 'వరవిక్రయం' అనే నాటకాన్ని రచించారు. ఆ నాటకానికి బలిజేపల్లి మాటల తోబాటు అందుకు అవసరమైన పాటలు కూడా రచించి మంచి స్క్రిప్టును తయారు చేశారు. పుల్లయ్య కోరికమీద అందులో బలిజేపల్లి పిసినిగొట్టు భూస్వామి 'సింగరాజు లింగరాజు' పాత్రను పోషించారు.1940లో బలిజేపల్లి ఎ.వి.ఎం వారు నిర్మించిన 'భూకైలాస్', న్యూటన్ స్టూడియో తరపున వై.వి.రావు నిర్మాణ దర్శకత్వంలో వచ్చిన 'విశ్వమోహిని' సినిమాలకు సంభాషణలు సమకూర్చారు. శ్రీజగదీశ్ సంస్థ బ్యానర్ మీద దర్శకనిర్మాత సమర్పించిన రెండవ చిత్రం 'విశ్వమోహిని'. ఈ చిత్రానికి మాటలు, పాటలు సమకూర్చింది బలిజేపల్లి లక్ష్మీకాంతం. 1942లో "జీవన్ముక్తి" చిత్రానికి మాటలు పాటలు సమకూర్చిన బలిజేపల్లి 'రాజగురు' పాత్రను పోషించారు. బుర్రకథను ఆధారం చేసుకొని బాలనాగమ్మ' చిత్రాన్ని నిర్మించగా, బలిజేపల్లి అద్భుతమైన కథను సమకూర్చి, దానికి సంభా షణలు, పాటలు రాశారు. ఇందులో బలిజేపల్లి నవభోజరాజు పాత్రను పోషించడం విశేషం. 1944లో శ్రీజగదీష్ ఫిలిమ్స్ వై.వి.రావు 'తహసిల్దార్' అనే చిత్రాన్ని నిర్మించగా బలిజేపల్లి 'సీతయ్య', 'పానకాలు' అనే రెండు పాత్రలను పోషించారు.బలిజేపల్లి రచించిన నవల 'బ్రహ్మరథం' ఆధారంగా1947లో శ్రీవెంకట్రామా పిక్చర్స్ బ్యానర్ మీద మీర్జాపురం రాజావారు ప్రథమ కానుకగా చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వంలో 'బ్రహ్మరథం' చిత్రాన్ని నిర్మించగా, చిత్రానికి కథ, మాటలు, పాటలు బలిజేపల్లి సమకూర్చారు. బలిజేపల్లి కథ, మాటలు, పాటలు సమకూర్చి నటించిన చివరి సినిమా 'రక్షరేఖ' (1949). ఆర్. పద్మనాభన్ నిర్మించి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి, అంజలీదేవి, కస్తూరి శివరావు, వంగర వెంకటసుబ్బయ్య, కనకం, గంగారత్నం ముఖ్య తారాగణం. ఇందులో బలిజేపల్లి ప్రతాప మహారాజు పాత్రను పోషించారు. అక్కినేని ఆయన కొడుకు సుధాకరుడుగా నటించారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్**
**9440595494**

# మీ మెదడుకు మీరే శత్రువు అవుతున్నారా

**ఈ తప్పులతో జ్ఞాపకశక్తి గల్లంతే..**

మన శరీరంలో అత్యంత కీలకమైన, సున్నితమైన అవయవం మెదడు. ఇది మనం నిద్రపోతున్నప్పుడు కూడా విశ్రాంతి లేకుండా పనిచేస్తూనే ఉంటుంది. అయితే మనకు తెలియకుండానే మనం చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు మెదడు పనితీరును దెబ్బతీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జ్ఞాపకశక్తి తగ్గడం, ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలకు కారణమయ్యే ఆ 5 ప్రమాదకరమైన అలవాట్లు ఏమిటో ఇప్పుడు చూద్దాం.



**నిద్రను నిర్లక్ష్యం చేయడం**

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది నిద్రను త్యాగం చేస్తున్నారు. కానీ నిద్ర లేకపోవడం వల్ల మెదడు కణాలకు తీరని నష్టం జరుగుతుంది. మనం నిద్రపోతున్నప్పుడు మెదడు రోజంతా సేకరించిన సమాచారాన్ని భద్రపరుస్తుంది. వ్యర్థాలను శుభ్రం చేస్తుంది. నిద్ర తగ్గితే మెదడు మొద్దుబారిపోయి అల్జీమర్స్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

**అతిగా ఒత్తిడికి లోనవ్వడం**

చిన్నపాటి ఒత్తిడి పనులను త్వరగా పూర్తి చేయడానికి సహాయపడవచ్చు.. కానీ నిరంతర ఒత్తిడి మెదడుకు విషం లాంటిది. ఒత్తిడి పెరిగినప్పుడు శరీరంలో కార్టిసాల్ అనే హార్మోన్ విడుదలవుతుంది. ఇది మెదడులో జ్ఞాపకశక్తికి కేంద్రమైన హిప్పోకాంపస్ అనే భాగాన్ని దెబ్బతీస్తుంది. దీనివల్ల విషయాలను త్వరగా మర్చిపోవడం, నిర్ణయాలు తీసుకోవడంలో తడబడటం వంటివి జరుగుతాయి.

**శారీరక శ్రమ లేకపోవడం**

వ్యాయామం కేవలం కండరాల కోసమే కాదు మెదడు చురుగ్గా ఉండటానికి కూడా అవసరం. మనం వ్యాయామం చేసినప్పుడు మెదడుకు రక్త ప్రసరణ పెరిగి, తగినంత ఆక్సిజన్ అందుతుంది. ఇది కొత్త మెదడు కణాలు పుట్టడానికి సహాయపడుతుంది. రోజంతా ఒకే చోట కూర్చుని ఉండటం వల్ల మెదడు పనితీరు నెమ్మదిస్తుంది.

**జంక్ ఫుడ్ - అధిక చక్కెర**

మనం తినే ఆహారం మెదడు ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, అధిక చక్కెర ఉన్న స్వీట్లు, సోడాలు మెదడులో వాపును కలిగిస్తాయి. ఇవి మెదడులోని న్యూరాన్ల మధ్య సమాచార మార్పిడిని అడ్డుకుంటాయి. తెలివితేటలు పెరగాలంటే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉండే వాల్‌నట్స్, చేపలు, ఆకుకూరలు తీసుకోవడం ఉత్తమం.

**డిజిటల్ వ్యసనం**

గంటల తరబడి స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియాలో గడపడం వల్ల మెదడుపై తీవ్రమైన భారం పడుతుంది. ముఖ్యంగా రాత్రివేళ మొబైల్ నుంచి వచ్చే నీలి కాంతి మెదడును నిద్రపోనివ్వదు. ఇది ఏకాగ్రతను దెబ్బతీయడమే కాకుండా, మెదడును ఎప్పుడూ అలసిపోయినట్లు చేస్తుంది. మెదడు ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. సరైన నిద్ర, పౌష్టికాహారం, ఒత్తిడి లేని జీవనం అలవాటు చేసుకుంటే వృద్ధాప్యంలో కూడా మీ మెదడు 20 ఏళ్ల యువకుడిలా చురుగ్గా పనిచేస్తుంది.

# చలికాలంలో న్యాచురల్ హీటర్

చిన్నగా కనిపించే నువ్వుల్లో కొండంత ఆరోగ్యం దాగి ఉంది. ముఖ్యంగా చలికాలంలో శరీర రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి నువ్వులు ఎంతో దోహదపడతాయి. కేవలం ఆహార రుచిని పెంచడమే కాకుండా, శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తూ పలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి మనల్ని కాపాడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

శరీరానికి వెచ్చదనం.. రోగాలకు విరుగుడు!
ఆయుర్వేదం ప్రకారం నువ్వులకు వేడినిచ్చే గుణం ఉంది. అందుకే శీతాకాలంలో వీటిని తీసుకోవడం వల్ల శరీరం లోపల వెచ్చగా ఉంటుంది. ఇది జలుబు, దగ్గు వంటి కఫ సంబంధిత వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. అలసట, బలహీనతను తగ్గించడంలో నువ్వులు అద్భుతంగా పనిచేస్తాయి. అందుకే ఆయుర్వేదంలో వీటిని "సర్వ దోషహార" అని పిలుస్తారు.

మెరిసే చర్మం.. యవ్వన కాంతి!
నువ్వులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ముడతలు తగ్గి, చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. చర్మ రంగును మెరుగుపరచడంలోనూ నువ్వులు కీలక పాత్ర పోషిస్తాయి.


గుండెకు రక్షణ.. కొలెస్ట్రాల్‌కు చెక్!
నువ్వుల్లో ఉండే అసంతృప్త కొవ్వు ఆమ్లాలుశరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీనివల్ల రక్తపోటు నియంత్రణలో ఉండటమే కాకుండా.. గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాలు తగ్గుతాయి.



మహిళలకు, వృద్ధులకు ఒక వరం
ఎముకల బలం: నువ్వుల్లో కాల్షియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.
రక్తహీనత దూరం: ఇందులో ఉండే ఇనుము రక్తహీనత సమస్యను నివారిస్తుంది. మహిళలకు ఇది ఎంతో మేలు చేస్తుంది.
జీర్ణక్రియ మెరుగు: పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోయి జీర్ణ వ్యవస్థ సాఫీగా సాగుతుంది.
కీళ్ల నొప్పులకు చెక్: నువ్వుల నూనెతో మర్దన చేయడం వల్ల కండరాల బలహీనత తగ్గి శరీరానికి శక్తి లభిస్తుంది.
చలికాలంలో నువ్వుల లడ్డూలు, నువ్వుల చట్నీ వంటి రూపాల్లో వీటిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

## చలికాలంలో వీటిని తిన్నారో
# సమస్యలు కొని తెచ్చుకున్నట్లే





**ఆమ్లా క్యాండీ:** ఉసిరిలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుందని అందరూ ఆమ్లా క్యాండీలను తింటారు. కానీ ఇవి చక్కెర పాకంలో నానబెట్టి తయారు చేస్తారు. అధిక చక్కెర వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. తాజా ఉసిరిని తురిమి పప్పులు, చట్నీలు లేదా సలాడ్లలో వేసుకోండి. చక్కెర లేని సహజ పోషకాలను పొందండి.

**చ్యవన్‌ప్రాష్:** రోగనిరోధక శక్తి పెంచుతుందని చాలామంది చ్యవన్‌ప్రాష్‌ను వాడుతుంటారు. కానీ ఇందులో చక్కెర శాతం చాలా ఎక్కువ. తాజా పండ్లు, కూరగాయల కంటే ఇందులో యాంటీఆక్సిడెంట్లు తక్కువగా ఉంటాయి. వేడివేడి ఇంటి వంటలు, కూరగాయల సూప్‌లు తాగండి. ఇవి ఎటువంటి చక్కెర లేకుండా శరీరానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి.

**డ్రై ఫ్రూట్స్ లడ్డులు:** చలికాలంలో శక్తి కోసం డ్రై ఫ్రూట్స్ లడ్డులు తినడం ఆనవాయితీ. కానీ వీటిలో నెయ్యి, బెల్లం కలపడం వల్ల కేలరీలు భారీగా పెరుగుతాయి. ఒక్కో లడ్డులో దాదాపు 200 కేలరీలు ఉంటాయి. ఇది శరీరంలో కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. లడ్డుకు బదులుగా ఒక చిన్న గుప్పెడు నట్స్ తీసుకోండి. కేలరీలు పెరగకుండా పోషకాలు అందుతాయి.

**రెడీ-టు-ఈట్ ప్యాకేజ్డ్ సూప్‌లు:** ప్యాకెట్లలో దొరికే ఇన్‌స్టంట్ సూప్‌లు కేవలం 2 నిమిషాల్లో తయారవుతాయి. కానీ ఇవి అత్యంత ప్రమాదకరం. వీటిలో సోడియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి శరీరం ఉబ్బేలా చేస్తుంది. ఇంట్లోనే కూరగాయలు, కాయధాన్యాలతో తాజా సూప్‌లను తయారు చేసుకోండి. ఇవి శరీరానికి వేడిని, ఫైబర్‌ను అందిస్తాయి. నెయ్యి అతిగా వాడటం: నెయ్యి ఆరోగ్యకరమైనదే కానీ చలికాలంలో మనం శారీరక శ్రమ తక్కువగా చేస్తాం కాబట్టి మోతాదు మించకూడదు. అధిక నెయ్యి వాడటం వల్ల శరీరంలో కేలరీలు పేరుకుపోయి బరువు పెరుగుతారు. నెయ్యి వాడకాన్ని పరిమితం చేసి, సమతుల్యమైన, తేలికపాటి ఆహారం తీసుకోవడంపై దృష్టి పెట్టండి.

## సాస్ ముంచుకుని తింటున్నారా?
# ఈ వ్యాధుల బారిన పడటం ఖాయం!



చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి వంటకంలోనూ టొమాటో కెచప్ వాడటం ఇప్పుడు ఫ్యాషన్‌గా మారింది. అయితే, నిపుణుల హెచ్చరికల ప్రకారం ఈ సాస్ ఆరోగ్యానికి ఏమాత్రం మేలు చేయదు. ఇందులో ప్రొటీన్ లేదా ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు సున్నా. పదుల సంఖ్యలో ఆరోగ్య సమస్యలు తెచ్చిపెట్టే ఈ కెచప్ వల్ల కలిగే 7 ప్రధాన దుష్ప్రభావాలు ఇవే..

**1. పోషకాల లేమి**
కెచప్‌లో శరీరానికి కావాల్సిన మైక్రోన్యూట్రియెంట్స్ ఉండవు. ఇది కేవలం రుచి కోసం మాత్రమే పనికొస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు ఇందులో అస్సలు కనిపించవు.

**2. గుండె సంబంధిత సమస్యలు**
దీని తయారీలో వాడే 'ఫ్రక్టోజ్ కార్న్ సిరప్' శరీరంలో ట్రైగ్లిజరైడ్స్ పెరిగేలా చేస్తుంది. దీనివల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది.

**3. ఊబకాయం - ఇన్సులిన్ నిరోధకత**
అధిక చక్కెర మోతాదు వల్ల శరీర బరువు వేగంగా పెరుగుతుంది. ఫలితంగా ఊబకాయం రావడమే కాకుండా, ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి డయాబెటిస్ బారిన పడే ప్రమాదం ఉంది.

**4. ఎసిడిటీ - మంట**
టొమాటో కెచప్‌లో సిట్రిక్ యాసిడ్, మాలిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు ఉంటాయి. ఇవి కడుపులో మంటను, ఎసిడిటీని పెంచుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కెచప్‌నకు దూరంగా ఉండటం శ్రేయస్కరం.

**5. కీళ్ల నొప్పులు**
ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు శరీరంలో ఇన్ఫ్లమేషన్ (వాపు) కలిగిస్తాయి. కెచప్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

**6. కిడ్నీలో రాళ్లు**
కెచప్‌లో సోడియం (ఉప్పు) శాతం చాలా ఎక్కువ. ఇది మూత్రంలో క్యాల్షియం స్థాయిని పెంచుతుంది. దీనివల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది.

**7. అలర్జీలు**
టొమాటోలలో ఉండే హిస్టమైన్ల వల్ల కొందరికి అలర్జీలు వచ్చే ఛాన్స్ ఉంది. కెచప్ తిన్న తర్వాత తుమ్ములు రావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్త పడాలి.

అమ్మ చేసే టొమాటో పచ్చడి లేదా ఇంట్లో తయారు చేసుకున్న తాజా సాస్ ఎప్పుడూ మేలే. కానీ బయట దొరికే రసాయనాలతో కూడిన కెచప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండటం అవసరం.

## విటమిన్-డి లోపం ఉంటే
# ఎలాంటి సమస్యలొస్తాయి?

**లోపాన్ని ఎలా పోగొట్టాలి?**
శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి రకరకాల విటమిన్లు అవసరం. కానీ తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల శరీరంలో విటమిన్ లోపం ఏర్పడుతుంది. ఈ రోజుల్లో విటమిన్ డి లోపానికి సంబంధించిన అనేక ఉదంతాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఈ విటమిన్ లోపం వల్ల శరీరంలో కండరాలు, ఎముకల బలహీనతకు సంబంధించిన సమస్యలు వస్తాయి. దీని లోపం వల్ల జుట్టు రాలడంతోపాటు కొన్ని సందర్భాల్లో మానసిక సమస్యలు తలెత్తుతాయి. అటువంటి పరిస్థితిలో విటమిన్ డి లోపం లక్షణాలు, కారణాలు, నివారణ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో విటమిన్ డి లోపం ఉంటే, అది కీళ్ల నొప్పుల సమస్యను కలిగిస్తుంది. కీళ్లే కాకుండా శరీరంలో అనేక రకాల సమస్యలు ఉంటాయి. విటమిన్ డి లేకపోవడం వల్ల శరీరం బలహీనత గురించి ఫిర్యాదు చేస్తుంది. వ్యక్తి మరింత అలసిపోయినట్లు అనిపిస్తుంది. శరీరం మెరుగైన రోగనిరోధక శక్తికి విటమిన్ డి చాలా ముఖ్యమైనది. దాని లోపం వల్ల మనకు కూడా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

**విటమిన్ డి లోపం పెద్ద సమస్య:**
ప్రస్తుత రోజుల్లో విటమిన్ డి లోపం పెద్ద సమస్య అని ఢిల్లీ సీనియర్ డాక్టర్ కవల్జిత్ సింగ్ చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య ప్రతి రెండవ వ్యక్తిలో కనిపిస్తుంది. సూర్యరశ్మిని తీసుకోకపోవడం, ఆహారంపై శ్రద్ధ చూపకపోవడం వల్ల శరీరంలో విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. ఈ విటమిన్ లోపం మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. మంచి ఎముక, కీళ్ళు, జుట్టు, మానసిక ఆరోగ్యానికి విటమిన్ డి అవసరం. కానీ ఈ రోజుల్లో తిండి, పానీయాల పట్ల శ్రద్ధ చూపడం లేదు. దీని కారణంగా, విటమిన్ డి లోపం ప్రారంభమవుతుంది.




**లోపాన్ని ఎలా అధిగమించాలి**
సాల్మన్, ట్యూనా, ఆరెంజ్ జ్యూస్, డైరీ, మొక్కల ఆధారిత పాలు, గుడ్డు సొనలు విటమిన్ల ఉత్తమ వనరులు అని డాక్టర్ కవల్జిత్ సింగ్ చెప్పారు. మీరు ఈ ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోవాలి. శరీరంలో విటమిన్ డి లోపం ఉంటే అప్పుడు వైద్యుడిని సంప్రదించండి. డైట్‌తో పాటు కొన్ని మందులు కూడా తీసుకోవాలని డాక్టర్ మీకు సలహా ఇస్తారు.

# నినాదం మార్కెట్

## స్టాక్స్, బంగారం, గత 40 ఏళ్లలో ఏది ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చింది?.. దేనిలో ఇన్వెస్ట్ చేయడం బెస్ట్!



ఈ మధ్య కాలంలో ఫ్యూచర్ కోసం డబ్బులు దాచుకోవాలని చాలా మంది ఆలోచిస్తున్నారు. అందుకే డబ్బులను ఎక్కడైనా ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నారు. కాని డబ్బు ఎక్కడ సేఫ్టీ ఉంటుంది, దేనిలో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ రాబడి వస్తుంది,, ఎలా పెట్టుబడి పెట్టాలి అనేది చాలా మందికి ఒక గందరగోళం. డిపాజిట్ ప్లాన్లు స్వల్పకాలిక పెట్టుబడికి అనుకూలంగా ఉంటాయని అందిరికీ తెలుసు. కానీ, దీర్ఘకాలిక పెట్టుబడికి ఏవి బెస్ట్‌గా ఉంటాయి. స్టాక్స్‌లు సామాన్యులకు ఇష్టమైన పెట్టుబడి ఆప్షన్స్ అయినప్పటికీ.. ఈ మధ్య కాలంలో భారీగా పెరిగిన బంగారం ధరలు జనాలను బాగా అకర్షించాయి. దీంతో చాలా మంది గోల్డ్‌పై ఇన్వెస్ట్ చేయాలనుకుంటారు. అయితే ఈ మూడింటిలో ఇప్పటి వరకు ఏవి మంచి లాభాలు ఇచ్చాయో చూద్దాం.

వైట్ ఓక్ క్యాపిటల్ అనే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ అండ్ అడ్వైజరీ సంస్థ ప్రకారం. గత 1985 నుండి 2015 వరకు 40 సంవత్సరాలలో బంగారం, సెన్సెక్స్, లు ఎంత వినియోగదారులకు ఎన్ని లాభాలు తెచ్చిపెట్టాయో అంచనా వేసింది. ఈ సంస్థ పరిశీలనలో ఈ మొత్తం కాలంలో డబ్బు విలువ ఎంత తగ్గింది అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంది. ఉదాహరణకు మీరు 1985లో బంగారం లేదా స్టాక్స్ లో రూ. 100 పెట్టుబడి పెడితే మీకు ఎంత లాభం వచ్చేది. ప్రస్తుతం ఆ పెట్టుబడి విలువ ఎంత ఉంటుంది? ఈ మొత్తం కాలంలో డబ్బు విలువ ఎంత తగ్గిందో వైట్‌ఓక్ క్యాపిటల్ తన నివేదికలో పేర్కొంది.


1985లో మీరు ఇన్వెస్ట్ చేసిన రూ.100 విలువ ఇదే
బంగారం: రూ. 6,518
బ్యాంక్ డిపాజిట్: రూ. 2,100
సెన్సెక్స్: రూ. 13,484
ద్రవ్యోల్బణం: రూ.1,478

1985లో ఒక రూపాయి విలువ ఇప్పుడు 14-15 రూపాయలు. అంటే ఇప్పుడు 100 రూపాయల విలువ 1,478 రూపాయలు. ఇది ద్రవ్యోల్బణ ప్రభావాన్ని సూచిస్తుంది. అంటే ఈ ద్రవ్యోల్బణ రేటు కంటే ఎక్కువ రాబడిని ఇవ్వగల పెట్టుబడులు దీర్ఘకాలిక పెట్టుబడికి మంచివని అర్థం. పైన పేర్కొన్న సమాచారం ప్రకారం, బ్యాంకు డిపాజిట్లు ద్రవ్యోల్బణం కంటే స్వల్పంగా మాత్రమే ఎక్కువ రాబడిని ఇచ్చాయి. సెన్సెక్స్ ఎక్కువగా పెరిగినప్పిటికి.. మధ్యలో కొన్ని సంవత్సరాలు తగ్గంది. దీనితో పోల్చితే, బంగారం ధర ఎప్పికప్పుడూ పెరుగుతూనే వచ్చింది. ఈ 40 ఏళ్లలో బంగారం 10-12వద్ద పెరిగినట్టు వైట్ ఓక్ క్యాపిటల్ పేర్కొంది.

## ఇక ఫాస్టాగ్‌తో అన్ని చెల్లింపులు చేయవచ్చా?

ఇప్పటి వరకు టోల్ ప్లాజాల వద్ద ఆగకుండా చెల్లింపులు చేయడం గురించి మాత్రమేనని అందరికి తెలుసు. హైవేలపై ప్రయాణించేటప్పుడు మీరు వేగాన్ని తగ్గించాల్సిన అవసరం లేదు. టోల్ ప్లాజా వద్దకు రాగానే ఆటోమేటిక్‌గా ఫాస్టాగ్ నుంచి డబ్బులు కట్ అవుతాయి. దీంతో వాహనదారులు టోల్ వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేదు. వాహనం టోల్ ప్లాజా వద్దకు రాగానే చెల్లింపు స్వయంచాలకంగా తీసివేసుకుంటుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వం టోల్‌లకు మాత్రమే పరిమితం చేయాలనుకోవడం లేదు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ బహుళార్థసాధక డిజిటల్ చెల్లింపు వ్యవస్థగా అభివృద్ధి చేస్తోంది. భవిష్యత్తులో పార్కింగ్, పెట్రోల్, ఈవీ ఛార్జింగ్, ఇతర ప్రయాణ సౌకర్యాల చెల్లింపులకు విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోందని సమాచారం. గత ఆరు నెలలుగా ట్రయల్స్ జరుగుతున్నాయని, అవి విజయవంతమయ్యాయని తెలుస్తోంది. దీనివల్ల డిజిటల్ మోసాలు తగ్గుతాయని, ఫాస్ట్ ట్యాగ్ వాలెట్ లాగా పనిచేస్తుందని అధికారులు చెబుతున్నారు. దీని అర్థం ప్రయాణ సమయంలో చిన్న, పెద్ద చెల్లింపుల కోసం వేర్వేరు యాప్‌లు లేదా నగదు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.

## కొత్త సంవత్సరంలో మీరు
# 3 పనులు తప్పక చేయండి



నూతన సంవత్సరం కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి అవకాశాన్ని తెస్తుంది. ముఖ్యంగా సంవత్సరంలో మొదటి జీతం వచ్చినప్పుడు మీ ఆర్థిక జీవితాన్ని సరైన దిశలో నిర్దేశించుకోవడానికి ఇది సరైన సమయం. ప్రజలు తరచుగా జీతం అందుకున్న వెంటనే తమ ఖర్చులను ప్లాన్ చేసుకోవడం ప్రారంభిస్తారు. కానీ మూడు ముఖ్యమైన పనులు ప్రారంభం నుండి పూర్తయితే మీరు కష్ట సమయాల్లో కూడా డబ్బు అప్పుగా తీసుకోవలసిన అవసరం ఉండదు. కొత్త సంవత్సరం మొదటి జీతంతో ప్రారంభించాల్సిన ఆ మూడు ముఖ్యమైన పనుల గురించి తెలుసుకుందాం.

**1. అత్యవసర నిధి:**
మీ జీతం అందుకున్న తర్వాత మీరు చేయవలసిన మొదటి పని అత్యవసర నిధిని సృష్టించడం. అత్యవసర నిధి అంటే ఉద్యోగం కోల్పోవడం, వ్యాపార నష్టాలు, కుటుంబ వైద్య అత్యవసర పరిస్థితి లేదా పెద్ద దురదృష్టం వంటి ఊహించని సమస్యల విషయంలో ఉపయోగించగల డబ్బు మొత్తం. అత్యవసర నిధిని కలిగి ఉండటం వలన మీరు డబ్బు అప్పుగా తీసుకోకుండా లేదా మీ ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా బీమా పాలసీని కోల్పోకుండా కాపాడుతుంది.
రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం! ప్రతి ఒక్కరి దగ్గర కనీసం ఆరు నెలల జీతానికి సమానమైన అత్యవసర నిధి ఉండాలని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. అవసరమైతే వెంటనే డబ్బును పొందగలిగేలా ఈ నిధిని పొదుపు ఖాతా, లిక్విడ్ ఫండ్ లేదా స్వల్పకాలిక స్థిర డిపాజిట్లలో ఉంచడం ఉత్తమం.

**2. మీ జీతంలో కనీసం 20% పెట్టుబడి పెట్టండి:**
రెండవ అతి ముఖ్యమైన దశ పెట్టుబడి అలవాటును పెంపొందించుకోవడం. ప్రతి ఒక్కరూ తమ నెలవారీ ఆదాయంలో కనీసం 20% పెట్టుబడి పెట్టాలని ఆర్థిక నియమాలు నిర్దేశిస్తాయి. మీ జీతం రూ.20,000 అయితే కనీసం రూ.4,000 ఆదా చేసి పెట్టుబడి పెట్టండి. మీ ఆదాయం పెరిగేకొద్దీ మీ 20% పెట్టుబడి మొత్తం స్వయంచాలకంగా పెరుగుతుంది. మీరు ఈ డబ్బును %ాశ్రా%లు, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, %=ఇ, ఖీఇ, ూాఖీ% లేదా %ా×జ% వంటి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. ముందుగానే పెట్టుబడి పెట్టడం ప్రారంభించడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే కాంపౌండింగ్ మాయాజాలం మీ చిన్న పొదుపులను దీర్ఘకాలికంగా గణనీయమైన నిధిగా మార్చగలదు.

**3. ఆరోగ్య బీమా:**
మూడవ అతి ముఖ్యమైన దశ ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం. నేటికీ చాలా మంది దీనిని అవసరమైన ఖర్చుగా పరిగణించరు. కానీ వైద్య అత్యవసర పరిస్థితి ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు. వైద్య ఖర్చులు చాలా ఎక్కువగా మారాయి. ఒకే ఒక పెద్ద అనారోగ్యం సంవత్సరాల పొదుపును తుడిచిపెట్టేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరు హెల్త్ ఇన్సూరెన్స్‌ను తీసుకోవడం చాలా ముఖ్యం. మీ తల్లిదండ్రులు వృద్ధులైతే, వారికి ఆరోగ్య బీమా మరింత ముఖ్యమైనది అవుతుంది. సరైన ఆరోగ్య బీమా కలిగి ఉండటం వలన బీమా కంపెనీ వారి చికిత్స ఖర్చును భరిస్తుంది. మీ పొదుపును రక్షిస్తుంది. అందుకే కొత్త సంవత్సరం మొదటి జీతం నుండి ఆరోగ్య బీమాను మీ ఆర్థిక ప్రణాళికలో భాగంగా చేసుకోండి.

## జనవరి 1 నుంచి భారీగా పెరగనున్న
# ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర!




ఏథర్ ఎనర్జీ తన అన్ని ఎలక్ట్రిక్ స్కూటర్ మోడళ్ల ధరలను రూ.3,000 వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెరిగిన ధరలు జనవరి 1, 2026 నుండి అమలులోకి వస్తాయి. పెరుగుతున్న ముడిసరుకు ఖర్చులు, విదేశీ మారక ద్రవ్యంలో హెచ్చుతగ్గులు, ప్రపంచ మార్కెట్లో కీలకమైన ఎలక్ట్రానిక్ భాగాల ధరలు పెరుగుతున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. డిసెంబర్‌లో ఏథర్ స్కూటర్ కొనాలనుకునే కస్టమర్లు ఈ పెరిగిన ధరను నివారించవచ్చు. కంపెనీ కొనసాగుతున్న ఎలక్ట్రిక్ డిసెంబర్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ ఆఫర్ ఎంపిక చేసిన నగరాల్లో రూ.20,000 వరకు విలువైన ప్రయోజనాలను అందిస్తుంది. వీటిలో తక్షణ క్రెడిట్ కార్డ్ డిస్కౌంట్లు, నగదు ప్రోత్సాహకాలు, ఎంపిక చేసిన మోడళ్లపై ఉచిత 8 సంవత్సరాల పొడిగించిన బ్యాటరీ వారంటీ 70 ఉన్నాయి.

**కంపెనీ ఈ మోడల్‌ను విక్రయిస్తుంది:**
అథర్ ప్రస్తుత ఉత్పత్తి శ్రేణిలో 450 సిరీస్ పెర్ఫార్మెన్స్ స్కూటర్లు, రిజ్టా ఫ్యామిలీ స్కూటర్లు ఉన్నాయి. 450 సిరీస్ మల్టీ-మోడ్ ట్రాక్షన్ కంట్రోల్, మ్యాజిక్ ట్విస్ట్, గూగుల్ మ్యాప్స్ నావిగేషన్, డాష్‌బోర్డ్‌లో వాట్సాప్, కాల్, మ్యూజిక్ కంట్రోల్స్ వంటి కనెక్టివిటీ ఫీచర్లతో వస్తుంది. ఇటీవల అమ్మకాలలో 200,000 యూనిట్లను దాటిన రిజ్టా స్కూటర్, 56 లీటర్ల నిల్వ స్టోరేజీ, స్కిడ్ కంట్రోల్, ఫాల్ సేఫ్టీ, ఎమర్జెన్సీ స్టాప్ సిగ్నల్ వంటి భద్రతా లక్షణాలను అందిస్తుంది. ఏథర్ ఎనర్జీని తరుణ్ మెహతా, స్వాప్నిల్ జైన్ 2013లో స్థాపించారు. ఈ కంపెనీ తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను 2018లో ప్రారంభించింది. ప్రస్తుతం కంపెనీ తన రెండు ఉత్పత్తి లైనప్‌లలో మొత్తం తొమ్మిది వేరియంట్‌లను అందిస్తోంది. ఏథర్ స్కూటర్లు భారతదేశం అంతటా ఉన్న కంపెనీ అనుభవ కేంద్రాలలో అలాగే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి.

# చౌకైన ప్లాన్‌తో 50 రోజుల వ్యాలిడిటీ

ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి బిఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్‌తో ముందుకు వచ్చింది. రోజు 2 GB డేటా, అపరిమిత కాలింగ్, మరెన్నో పొందు తారు. ప్రస్తుతం ప్రైవేట్ మొబైల్ కంపెనీలు రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను మళ్లీ పెంచడానికి సిద్ధమవుతున్నాయి. ఆ సమయంలో ప్రభుత్వ యాజ మాన్యంలోని భారత్ సంచార్ నిగమ్ లిమి టెడ్ తన వినియోగదారులకు ఉపశమనం కలిగించడానికి చొరవ తీసుకుంది. బీఎస్ ఎన్ఎల్ తక్కువ ధరలకు ప్రయోజనాలను అందిస్తుందని హామీ ఇచ్చే కొత్త రీఛార్జ్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఈ ప్లాన్ దాదాపు 50 రోజుల పాటు చెల్లుతుంది. పరిమిత బడ్జెట్‌లో ప్రయోజనాల కోసం చూస్తున్న వినియోగదారులకు ఈ ప్లాన్ చాలా ఆకర్షణీయంగా పరిగణిస్తారు.




**రూ.347 ప్లాన్ ప్రయోజనాలు ఏమిటి?**
బీఎస్ఎన్ఎల్ దాని రూ.347 రీఛార్జ్ ప్లాన్ గురించి వివరాలను పంచుకుంది. ఇది ముఖ్యంగా ఎక్కువ డేటాను ఉపయోగించే, తరచుగా కాల్స్ చేయాల్సిన వినియోగదారుల కోసం. ఈ ప్లాన్ భారతదేశం అంతటా అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. ముఖ్యంగా రోమింగ్‌లో ఉన్నప్పుడు కూడా కాల్‌లకు అదనపు ఛార్జీలు లేవు. దీని అర్థం మీరు దేశంలో ఎక్కడ ఉన్నా ఎటువంటి ఇబ్బంది లేకుండా కాల్స్ చేయవచ్చు. వారి బడ్జెట్‌లో ఉండాలనుకునే వారికి ఈ ప్లాన్ ఒక బలమైన ఎంపిక. ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్ వినియోగదారులకు రోజుకు 2జిబి హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో దాదాపు 100జిబి డేటాను ఇస్తుంది. ఇది సాధారణ ఇంటర్నెట్ వినియోగం, సోషల్ మీడియా, వీడియో స్ట్రీమింగ్, ఆన్‌లైన్ పనికి సరిపోతుంది. అంతేకాకుండా ఈ ప్లాన్ రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లను కూడా అందిస్తుంది. అందువల్ల డేటా, కాలింగ్, మెసేజింగ్ అనే మూడు అవసరాలను ఒకే రీఛార్జ్‌లో కవర్ చేస్తుంది.

**ఈ ప్లాన్ ప్రైవేట్ కంపెనీల కంటే ఎందుకు చౌకగా..**
ఈ బీఎస్ఎన్ఎల్ ప్లాన్‌ను ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోల్చి చూస్తే తేడా స్పష్టంగా కనిపిస్తుంది. 56 రోజుల చెల్లుబాటుతో ప్రైవేట్ కంపెనీల ప్లాన్‌ల ధర తరచుగా రూ. 500 లేదా అంత కంటే ఎక్కువ. ఇంతలో బీఎస్ఎన్ఎల్ రూ.347 ప్లాన్ దాదాపు రూ.150 వరకు తగ్గింపుతో ఉంటుంది. అయితే దాని చెల్లుబాటు కొన్ని రోజులు తక్కువ. తక్కువ ధరకు దాదాపు అదే ఫీచర్లను అందిస్తున్న ఈ ప్లాన్.. పెరుగుతున్న రీఛార్జ్ ఖర్చుల గురించి ఆందోళన చెందుతున్న వినియోగదారులకు ఆకర్షణీయంగా ఉండవచ్చు.

## సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 22 (నినాదం) :** మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ క ృష?నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ కు సన్మాన కార్యక్రమం మరియు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సన్మాన కార్యక్రమ అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ఈ కార్యక్రమము సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టాస్కా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎం.వి రామచంద్రమూర్తి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు సంబంధించి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సీనియర్ సిటిజన్స్ కార్యవర్గం ఎమ్మెల్యేని, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తొమ్మిది మంది సీనియర్ సిటిజన్స్ కి గౌరవ సన్మానం చేయడం జరిగింది. మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాలనీ అధ్యక్షులు మోర మల్లారెడ్డి, కేఎన్ఎస్సిడబ్ల్యుఏ మాజీ అధ్యక్షులు నర్ర సుఖేందర్ రెడ్డి, కేఎన్ఎస్సిడబ్ల్యుఏ ప్రధాన సలహాదారు పి. లక్ష్మారెడ్డి, హేమంత్ రెడ్డి, లయన్ పి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.


## కాక వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్



**వికారాబాద్, డిసెంబర్ 22 (నినాదం):** మాజీ కేంద్ర మంత్రి, దివంగత నాయకులు శ గడ్డం వెంకటస్వామి కాక వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కాక వెంకటస్వామి కేవలం ఒక నాయకుడే కాదని, లక్షలాది మంది కార్మికుల, నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఒక సాధారణ కార్మికుడి స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలకు గూడు కల్పించడం కోసం ఆయన చేసిన క ృషి మరువలేనిదని, వేలాది మందికి విద్యను అందించడం ద్వారా సమాజంలో వెలుగులు నింపారని ఎస్పీ వివరించారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ఆయన చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుతంగా మెలగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు కె.డేవిడ్ విజయ్ కుమార్, అంజాద్ పాషా లు,పి.సురేష్ లు, ఆర్ఎస్ఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొని కాకాకి నివాళులు అర్పించారు.

## గనుగుమర్ల తండా గ్రామపంచాయితీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం



**మహేశ్వరం డిసెంబర్ 22 (నినాదం) :** కల్వకుర్తి నియోజిగవర్గం,కడ్తాల్ మండల పరిధిలోని గనుగుమర్ల తండా నూతన సర్పంచ్ బాణవత్ సేవ్యా నాయక్,ఉప సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్ గారి తో పట్టు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఉప సర్పంచ్ లక్పతి నాయక్ గారు మాట్లాడుతూ..మన గ్రామానికి రేవంత్ సర్కార్,మన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సమక్షంలో మన గ్రామానికి అభిరుద్ధి చేస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కారిక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి బిక్యా నాయక్,మాజీ జేపీటీసీ దశరథ్ నాయక్,మాజీ సర్పంచ్ హంష మోత్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ శారద పాండు నాయక్,మాజీ వార్డు సభ్యులు,నాయకులు, యువకులు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేక్నంపూర్ డివిజన్‌ను మార్చకుండా కొత్త డివిజన్లను పెంచండి ఎర్రోళ్ల వేణు కుమార్



**రాజేంద్రనగర్ డిసెంబర్ 22 (నినాదం) :** నెట్టపూర్ డివిజన్ ను మార్చకుండా కొత్త డివిజన్లో పెంచండి అని ఎర్రర్ల వేణు కుమార్ అన్నారు సోమవారం. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసానికి వెళ్లి నేక్నంపూర్ డివిజన్ పేరును మార్చకుండా కొత్త డిజైన్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశామన్నారు. ఈసందర్భగా వేణు కుమార్ మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా విభజించి జిహెచ్ఎంసి లో విలీనం చేశారన్నారు. మణికొండ డివిజన్, నేక్నంపూర్ డివిజన్ గా విభజించారు. మణికొండలో నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేసి మణికొండ, నేక్నాపూర్, డివిజన్ల పేర్లను మార్చకుండా కొత్త డివిజన్ ల పేర్లు డివిజన్లుగా ఏర్పాటు చేయాలని అన్నారు. నేక్నంపూర్ డివిజన్ పేరు మార్చకుండా చూడాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తెలియజేయడంతో స్పందించిన ఆయన డివిజన్లో పేర్లను మార్చకుండా కొత్త డివిజన్ల ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నమని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వేణు కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, శంకర్ సింగ్, ఆనంద్ రావు, శివక ృష? ,నిహాంత్ ,సీమ రాణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల విడిది ముగించుకొని ఢిల్లీకి పయనమైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము





**మేడ్చల్ మల్కాజిగిరి, కలెక్టరేట్ డిసెంబర్ 22 (నినాదం):** ఈనెల 17న శీతాకాల విడిది కై హైదరాబాద్ వచ్చి వివిధ కార్యక్రమాలలో పాల్గొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరిగి ఢిల్లీకి బయలుదేరారు. సోమవారము రోజున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పంచాయతీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు (ఐఏఎస్)., మహేష్ భగవత్(ఐపీఎస్)., మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి(ఐఏఎస్)., హకీంపేట ఎయిర్ఫోర్స్ స్టేషన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు ఘనంగా వీడ్కోలు తెలిపారు అనంతరం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ఢిల్లీకి బయలుదేరారు.

# నందా నగర్ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ నందా నగర్ లోని క ృష?వేణి టాలెంట్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలను విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శనశాలను సందర్శించారు. అనంతరం కె ఎం ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థులకు నేషనల్ మ్యాథమెటిక్స్ డే శుభాకాంక్షలను తెలియజేశారు.గొప్ప మ్యాథమెటిషియన్ శ్రీనివాస రామానుజన్ జన్మదినం డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఆయన చిన్న వయసులోనే గణితశాస్త్రంను అందులోని సమస్యలను అందరికీ అర్థమయ్యేలా సులభ పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తీర్చిదిద్దారన్నారు. శ్రీనివాస రామానుజన్ భారతదేశంలోనే గంట శాస్త్రజ్ఞుడిగా పేరెన్నిక గన్నాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్, ప్రిన్సిపల్ శ్రీ రామారావు, మ్యాథమెటిక్స్ అధ్యాపకురాళ్లు సౌజన్య, నీలవేణి, ప్రత్యూష, శివకుమారి, అధ్యాపకులు పార్వతి, స్వర్ణ, ఫిజికల్ ట్రైనర్ కిరణ్ సాగర్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్వాల్, డిసెంబర్ 22 (నినాదం) :** రామ్ నగర్ లోని ఎల్ సద్దాయి చర్చ్ లో జరుపుకున్న మినీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ శాంతులతో, సోదర భావంతో, ప్రేమానురాగాలు, పంచుకుంటూ జీవనము కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో డోలి రమేష్, పాస్టర్ శోభ, అరవింద్, అనీష్ ,అరవింద్, విక్టర్, సందీప్, సిద్దు, ముత్తు లక్ష్మి, వరలక్ష్మి, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ పాలకవర్గాలకు ఘన సన్మానం



**చేవెళ్లడిసెంబర్ 22( నినాదం):** చేవెళ్ల మండల పరిధి గొల్లగూడ, కమ్మెట గ్రామాల్లో సోమవారం కొలువుదీరిన నూతన పంచాయతీ పాలకవర్గం సభ్యులు సర్పంచ్‌లు చెవుల నిర్మలనర్సింహులు, ముంద్రిక పద్మమ్మక ృష?గౌడ్, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు యువ నాయకులు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనం లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ... కొత్తగా నియమితులైన పంచాయతీ పాలకులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయాలని, సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పనలో అలుపెరుగని పోరాటం చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టివిఆర్ మోడల్ హైస్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

### పలు రకాల గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించిన విద్యార్థులు





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని పివిఆర్ మోడల్ హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా టివిఆర్ మోడల్ స్కూల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా గణితశాస్త్రం సమస్యలను అత్యంత సులభంగా విద్యార్థులు అర్థం చేసుకొని గణిత సమస్యలు సులువుగా పరిష్కరించే విధంగా రామానుజన్ చూపిన విధానాలు ఎంతగానో దోహదపడతాయి. రామానుజన్ జన్మదిన వేడుకల్లో భాగంగా గణితం మెలికలు ఆధారంగా విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన విద్యార్థులు అతి సులభమైన పద్ధతులలో గణిత సమస్యలు పరిష్కరించే విధంగా గణిత ప్రాజెక్టులను( నమూనాలను) తయారుచేసి మాథ్స్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించారు. సుమారు 100 పైగా గణిత నమూనాలతో ఎగ్జిబిషన్ నిర్వహించి పలువురుని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సందర్శించి ఇటువంటి అవకాశం కల్పించినందుకు పీవీఆర్ విద్యాసంస్థల యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంతో సంతోషం వ్యక్తపరిచారు. ప్రాజెక్ట్ లో పాల్గొన్న విద్యార్థులు గణిత శాస్త్రంలో ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని గణిత సమస్యలను మరింత సులభంగా పరిష్కరిస్తూ విద్యార్థులు గణితశాస్త్రం పై పట్టు సాధించే విధంగా తమ వంతు క ృషి చేస్తామన్నారు. ఇందులో నైపుణ్యం చూపించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీవీఆర్ అకాడమీ డైరెక్టర్ టి. వంశీ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉదయ్, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వంశిరెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రంలో ప్రావీణ్యం సాధించే విధంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఇతర విద్యార్థులకు ఎంతగానో దోహదపడే విధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రదర్శనలలో విద్యార్థులు చూపిన ప్రతిభను గుర్తించి తను కూడా కొన్ని విషయాలు నేర్చుకోవడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు కొన్ని ప్రాజెక్టు చూసి గణితం ఇలా కూడా నేర్చుకోవచ్చా అనే ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారని పేర్కొన్నారు. ఈ పద్ధతిలో గణితం చాలా సులభంగా అర్థమవుతుంది అని తెలియజేశారు.

## అక్షర గళం" ప్రజల గళంగా పాత్రికేయరంగంలో మంచి పేరు గడించాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ మహదేవపురంలో సీనియర్ జర్నలిస్ట్ గోలిపల్లి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "అక్షర గళం" టీవీ, దినపత్రిక ప్రధాన కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ "ప్రజల గళమే అక్షరగళం"గా ఈ సంస్థ అభివ ృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మాక్సూద్ అలీ, బోయిని మహేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రీజీ శక్తి స్టాల్ ప్రపంచ దేశానికి గుర్తింపు





**మహేశ్వరం, డిసెంబర్ 22 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో అద్భుతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో రెండో రోజు నిర్వహించిన యోగా, వేదపఠనం, సంగీత నాధ ధ్యానం అందరినీ అకట్టున్నాయి. యోగా మాస్టర్ వెంకటేశ్ బ ృందం యోగాసనాలను అద్భుతంగా ప్రదర్శించి యోగాపై ధ్యానులకు చక్కటి అవగాహన కల్పించారు. అనంతర యోగాతో కలుగు లాభాలను వివరించారు. అనంతరం మాస్టర్లు చైతన్య, తేజలు వేధపఠనం చక్కగా గావించి ధ్యానులకు మంచి వేదజ్ఞానం అందించారు. ఆ తర్వాత పండిట్ సంజయ్ సింగ్ బ ృందం సంగీత నాధ ధ్యానం ఎంతో అద్భుతంగా నిర్వహించి ధ్యానులను ఆనందంలో ఒలలాడించారు. ఈ అఖండ సామూహిక ధ్యానంలో ధ్యానులు మూడు గంటల పాటు ఎంతో శ్రద్ధగా ధ్యానం చేసి చక్కటి అనుభూతికి లోనయ్యారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని మహేశ్వర మహా పిరమిడ్ లో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో ప్రదర్శిస్తున్న ఏవీలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. పత్రీజ ధ్యాన మహాయాగంలో రెండో రోజు ఉత్తర అమెరికాలో నిర్మిస్తున్న ఓమేగా పిరమిడ్, రంగారెడ్డి జిల్లా నాగార్జునసాగర్ కు సమీపాన గల శ్రీతిరుమలనాధపిరమిడ్ నాధ ధ్యానమహాక్షేత్రం, హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ లో గల గురుస్థాన్, మహబూబ్ నగర్ జిల్లా బసవాయిపల్లిలో గల సైలెంట్ వ్యాలీ, ద్రోణగిరి పర్వత శ్రేణుల్లో గల మహావతార్ బాబాజీ పిరమిడ్ ఏవీలను ప్రదర్శించారు. అనంతరం పిరమిడ్ నిర్వాహకులు తాము చేస్తున్న ధ్యాన, యజ్ఞ కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. రంగారెడ్డి జిల్లా కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో నిర్వహిస్తున్న జ్ఞాన సభ కార్యక్రమం అత్యంత జ్ఞానదాయకంగా, ఆహ్లాదకరంగా కొనసాగుతోంది. పత్రీజీ ధ్యాన మహాయాగంలో రెండో రోజు నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు జి.సి బాలాజీ, నరేంద్రఆసూరీ, రేవతి, కరి శివ, వల్లూరి శివరామక ృష?లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జన సాంగత్యం అనే అంశం గురించి విపులంగా చర్చించారు. సజ్జన సాంగత్యం అంటే ఏమిటీ, ఎందుకు చేయాలి? సజ్జన సాంగత్యం వలన భయాలు ఎలా పోతాయి? అనే విషయాల గురించి వక్తలు చక్కగా వివరించారు .ఈ భవనసాగరం నుంచే దాటించే నౌక, సజ్జన సాంగత్యం అని స్పష్టం చేసారు. అలాగే సజ్జన సాంగత్యం ద్వారా మనసు, బుద్ధి చైతన్యవంతం అవుతాయని తెలియజేసి ధ్యానులకు చక్కటి జ్ఞానాన్ని అందించారు.

## ప్రపంచ మానవ శాంతి కోరుకునే మతం క్రైస్తవం మతం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మియాపూర్ డివిజన్ పరిధిలోని బికె ఎనక్లేవ్ కాలనీలో గల రాక్ చర్చిలో మియాపూర్ డివిజన్ కు చెందిన పాస్టర్లతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం లో ముఖ్యఅతిథిగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ సర్వ మతాలను సమానంగా తమ ప్రభుత్వం చూస్తుందని ఆయన అన్నారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు వివిధ చర్చిల పాస్టర్స్ తమకు ఉన్న సమస్యలు పై తమ ద ృష్టికి తీసుకు రావడం జరిగిందని, పీఏసీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ సహకారంతో సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కు చెందిన పాస్టర్లు స్వామి, సాల్మన్ రాజు, ప్రశాంత్ రాణి, బాలరాజు, సుకుమార్, ఫిలిప్, విజయ్ కుమార్, బెంజమిన్, ఝాన్ సామ్యూల్, విల్సన్, తండా విజయ్ కుమార్, రామోజీ నాయక్, జి ఫిలిప్, సువార్త రాజు, డేవిడ్, జాన్ రాజు, ఇజ్రాయెల్, శేఖర్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్పేట్ డివిజన్ సాయి నగర్ కాలనీ బెరాకా చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో గల బెరాకా చర్చి లో పాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీక్రిస్టమస్ వేడుకలలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ముఖ్య అతిథి పి ఎస్ సి చైర్మన్ శాసనసభ్యులు అరికెపూడి గాంధీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రమేష్ పాస్టర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని మీ అందరి మధ్యలో కేక్ కట్ సెమి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని %ూాజ% చైర్మన్ గాంధీ అన్నారు. శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని .పండుగను చక్కటి వాతావరణం లో శాంతి యుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిదంగా క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి చర్చిల వద్ద అన్ని రకాల వసతులు ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించాడని చర్చి నిర్వాహకులు తెలిపారు.అన్ని మతాల వారి పండగలకు ప్రాధాన్యతనిస్తూ సోదరభావంతో ఐక్యమత్యంగా ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి పేద వారికీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని అది ప్రతి పేదవాడికి చేరాలా క ృషి చేస్తానని గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదేశ్ కుమార్, నిఖిల్, పాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# గరిగంటి శ్రీధర్ అనే నేను...

### విలాసాగర్ లో కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గం
### ప్రమాణ స్వీకారం చేయించిన ఎంపీఓ





**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సోమవారం గరిగంటి శ్రీధర్ (శ్రీకాంత్) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు సర్పంచ్ గా గెలిచిన శ్రీధర్ తో పాటు పాలకవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి సుమారు 200 మంది గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శ్రీధర్ రిజిస్టర్లో సంతకం పెట్టి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచుగా గెలిచానని మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. నిష్పక్షపాతంగా ఏ స్వార్థం లేకుండా పార్టీలకు అతీతంగా సుపరిపాలన ఇస్తానని వ్యక్తిగత కక్షలకు తావు లేకుండా గ్రామ పెద్దల ఆశీర్వాదం పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా విలాసాగర్ గ్రామాన్ని తీర్చిదిద్దుతానని తెలిపారు. మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఆదరించిన మీ అందరికీ పాదాభివందనాలు అంటూ వారికి నమస్కరించారు. గ్రామ సమస్యలపై నేరుగా తనను సంప్రదించవచ్చునని కచ్చితంగా 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానని మరొకసారి హామీ ఇచ్చారు. పార్టీలకు కుల మతాలకు అతీతంగా సేవ చేస్తానని పాలకవర్గం అండదండలతో అభివృద్ధి విషయంలో రాజీపడకుండా గ్రామాన్ని తీర్చిదిద్దుతానని తెలిపారు. మా పాలకవర్గానికి గ్రామస్తులు సహాయ సహకారాలు అందించాలని సకాలంలో పంచాయతీకి కట్టాల్సిన పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు. నేను నాయకుడిని కాదని మీ సేవకుడు నీ అని అది గుర్తుపెట్టుకుని ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకొని రావాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరెల్లి దివ్య పంచాయతీ సెక్రెటరీ విష్ణు గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు గ్రామస్తులు వార్డు సభ్యులు మోరే మధు బొంగోని గణేష్ రాచపల్లి శైలజ రాచపల్లి రంజిత్ వేల్పుల లక్ష్మి గరిగంటి లింగమూర్తి అరెల్లి గణేష్ రాచపల్లి ప్రశాంత్ ఉండాడి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం) :** కిట్టి పార్టీ అంటే ఎంజాయ్ ఒకటే కాదని వారు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని జమ్మికుంట గోల్డెన్ కిట్టి పార్టీ నిర్వాహకులు నిరూపించారు. సోమవారం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. గోల్డెన్ కిట్టి పార్టీ నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతిరోజు పని ఒత్తిడి తో ఉండే మహిళలు నెలలో ఒకరోజు అందరు కలిసి సరదాగా జరుపుకునే పార్టీని కిట్టి పార్టీగా పిలుచుకోవడం జరుగుతుందని సరదాలే కాకుండా సేవ చేయాలనే సంకల్పంతో సోమవారం అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ అందించడం జరిగిందన్నారు.

# ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చి దిద్దుతాం

### పల్లెల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ మార్క్ కనపడాలి
### అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం
### నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం):** గ్రామాల్లో నెలకున్న సమస్యలకు,వాటి పరిష్కారానికి వారధిగా గ్రామ సర్పంచుల పాలన కొనసాగించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.సోమవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల గ్రామాల్లో నూతనంగా కొలువుదిరిన గ్రామ పంచాయతీల పాలకవర్గ నూతన ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని,సమస్యలపై ఈ ప్రాంత బిడ్డగా తన దృష్టికి తీసుకొస్తే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ఎక్కువ నిధులు కేటాయిస్తామని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి జరిగిందనీ గ్రామాల్లో కూడా అదే రకమైన పాలన కొనసాగించాలని అన్నారు. గ్రామాలలోని సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పాలకవర్గం స్పందిస్తూ ప్రజా సమస్యలు తీర్చాలని అభివృద్ధి కోసం నిధుల కోసం సీఎంతో సహ మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు రావడానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధంపై పాలకవర్గం దృష్టి సారించాలని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ప్రజా పాలన కొనసాగించాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారికి ప్రభుత్వంపై ప్రజాపాలనపై నమ్మకం కలిగే విధంగా సేవలు అందించాలని సూచించారు. వీణవంక మండలంలోని ఆమదాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన శ్రీ రామోజీ చంద్రమౌళి ఉపసర్పంచ్ పాటు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రణవ్ వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబును విమర్శిస్తే పుట్టగతులు ఉండవు




**కరీంనగర్, డిసెంబర్ 22(నినాదం):** రాష్ట్రం విడిపోయిన తర్వాత 10 సంవత్సరాలు తెలంగాణకు సీఎం గా పని చేశావు. తెలంగాణ ప్రజలకు ఏం చేశావు నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయి కేసీఆర్ . నీవు రాజ్యమేలిన 10 ఏళ్లలో తెలంగాణకు ఏం న్యాయం చేసావు కేసీఆర్, తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసి నీ కుటుంబానికి తెలంగాణ రాష్ట్రాన్ని దోచి పెట్టావు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేసి ప్రజలను ముంచినవు ఫామ్ హౌస్ లో పడుకుని వస్తూ, వస్తూ తోలు తీస్తా అంటే తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరు కేసీఆర్. ఇంకా నీవు ఉద్యమం ముసుగులో ఉన్నావు అని కలలు కంటున్నావు కెసిఆర్ నీవు ఉద్యమ నాయకుడు కావు. తెలంగాణను దోచి నీ కుటుంబానికి దోచి పెట్టావు. నీ కుట్రలు కుతంత్రాలు గజకర్ణ గోకర్ణ మంత్రంతో కాలం గడపా లని చూసావు, ప్రస్తుత పరిస్థితిలో నీ కుటుంబానికి దోచిపెట్టిందంత ప్రజలు గమనించారు కెసిఆర్ నువ్వు దోచిందంతా ప్రజలు కక్కించే ప్రయత్నంలో ఉన్నారు. కెసిఆర్ నిన్ను నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు ఎవరూ లేరు. నువ్వు ఫామ్ హౌస్ విడిచిపెట్టి మళ్ళీ బయటికి ఎందుకు వచ్చావు ఏమో చేస్తా అని వస్తే ప్రజలు నీకు అన్నీ చేస్తారు. ఆంధ్రప్రదేశ్ జలదోపిడికి వివాదం చేసిందని కేసీఆర్ దోపిడీ ముసుగు తీసి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. 10 ఏళ్లలో రెండు లక్షల కోట్ల సాగునీటి రంగంపై ఖర్చు చేశామన్నారు. కానీ కృష్ణా నదిపై ఉన్న బీమా నెట్టెంపాడు, కోయిలసాగర్ కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి డిండి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టులో ఒక ప్రాజెక్టు అయిన పూర్తి చేసావా కేసీఆర్ అని అడుగుతున్నా., జలవివాదాల గురించి అసెంబ్లీలో చర్చిద్దాం అంటే పిరికిపందల ఎందుకు పారిపోతున్నావు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమం నడిపిన వాడికి పిరికిపందల పారి పోవడం ఎందుకు. కెసిఆర్ నువ్వు పారిపోతే పిరికిపంద అంటున్నారు తెలంగాణ ప్రజలు. కెసిఆర్ నువ్వు చంద్రబాబు నాయుడు శిష్యుడివి నీ కుట్రలు కుతంత్రాలు పిచ్చితనం తెలిసి కూడా మంత్రి పదవి చంద్రబాబు నాయుడు ఇచ్చారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గోదావరి నీటికి వాడుకోవాలని కృష్ణా నీటిని గోదావరిలో అనుసంధానం చేసి నందుకు అప్పుడు సిబిఎన్ ను కేసీఆర్ ఎందుకు మెచ్చుకున్నారు ప్రజలకు చెప్పాలి. కెసిఆర్ చంద్ర బాబు నాయుడు గురించి మాట్లాడితే నువ్వు హీరో అయిదామనుకుంటున్నావా, కెసిఆర్ నువ్వు తెలంగాణలో జీరో అయిపోయినావు. నువ్వు ఏం చేస్తావని ప్రజల్లోకి వస్తున్నావు. అన్ని ఎన్నికలలో ఓడిపోయిన నీకు సిగ్గు రావడం లేదు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పుడు చంద్రబాబు నాయుడు హీరో. త్వరలో రానున్న ఎన్నికలలో కూటమి కలిసి నిన్ను జీరో చేసి అదో పాతలోకానికి నీ పార్టీని తొక్కే ప్రయత్నం చేస్తున్నాం.

### కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన
# డిప్యూటీ డిఎంహెచ్ఓ



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం):** జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం టీం బి ఆధ్వర్యంలో సోమవారం జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం లోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది,ఈ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సందర్శించారు.ది ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ కంటి చూపు సమస్య రాకుండా ఉండాలంటే ఆకుకూరలు,గుడ్లు, చిలగడ దుంపలు, క్యారెట్లు,విటమిన్ సి నిమ్మ,బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, చిక్కుళ్ళు మనం తినే ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని తద్వారా కంటిచూపు మెరుగుపడుతుందని ఎవరికైనా కంటిచూపు సమస్య వస్తే ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే కంటి పరీక్షలు చేసుకోని కంటిని సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు,ఈ శిబిరంలో దృష్టిలోపం గల 20 మంది విద్యార్థులకు కంటి అద్దాల కొరకు ఆర్డరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ మొగిలి, ఆప్తమాలిక్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ,ప్రిన్సిపాల్ సుప్రియ, ఫార్మసిస్ట్ పుష్పాంజలి, ఏఎన్ఎంలు ప్రమీల,ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేసే బిజెపి కుట్రలను తిప్పికొట్టండి



**కరీంనగర్, డిసెంబర్ 22(నినాదం):** గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎంతోమంది పేదలకు ఉపాధి కల్పిస్తూ పేదరికం దూరం చేస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు తొలగించడం అంటే గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేయడమే అని కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్యారడైజ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన ధర్నా ఉద్దేశించి ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర కన్వీనర్ జోజి రెడ్డి,జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆర్.వి.ప్రసాద్ మాట్లాడుతూ, జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దుచేసి ఎంజైరేగా చట్టాన్ని యథావిధంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వలసలు , పేదరికం నిర్మూలించబడినాయి , అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో పేద ,మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కి ఇబ్బంది లేకుండా సంవత్సరంలో వంద రోజులు పని కల్పించడం జరిగింది.ఇట్లాంటి పథకానికి నిధులు కేటాయించకుండా, పేరు మారుస్తూ నెమ్మదిగా ఎంజైరేగా చట్టాన్ని ఎత్తి వేసేందుకు బిజెపి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కావున చట్టాన్ని కాపాడుట కొరకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ బి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాజుగౌడ్, బి. రాములు యాదవ్, సత్యారావ్, అజిత్ సాగి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

### మైనారిటీ స్కూల్లో
# గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం):** శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా సోమవారం ఇందిరానగర్ జమ్మికుంట మైనారిటీ స్కూల్,టీజీఎంఆర్ఎస్, జమ్మికుంట గర్ల్స్ 1 లో ఘనంగా గణితశాస్త్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా, పదవ తరగతి విద్యార్థిని సమీరా తండ్రి పేరు సుభాన్. అను విద్యార్థిని గణితశాస్త్ర టాలెంట్ టెస్ట్ లో మండలం రెండవ ర్యాంకు సాధించడం కాకుండా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైనందుకు ఉపాధ్యాయురాల్లు సమీరాను అభినందించారు. పిజిటి గణితశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎన్ లావణ్య, మాట్లాడుతూ. ప్రతి ఏటా డిసెంబర్ 22న శ్రీనివాస రామానుజన్ జయంతి రోజు పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవంగా ప్రతి స్కూల్లో జరుపుకుంటారని అందులో భాగంగా సోమవారం రోజున జమ్మికుంట మైనారిటీ గర్ల్స్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఒక పండుగలా వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశ్విని, పిజిటి గణిత శాస్త్ర బోధకులు ఎన్ లావణ్య, టీజీటీ గణిత శాస్త్ర బోధకులు, మమత, హేమలత, మరియు చిత్ర లేఖన బోధకులు స్వప్న, లతోపాటు స్కూల్ కోఆర్డినేటర్ శ్రీవాణి, కాలేజీ కోఆర్డినేటర్ స్వాతి,లు పాల్గొన్నారు

# కోరుట్ల సాయి జీనియస్ హైస్కూల్లో గణితశాస్త్ర దినోత్సవం






**కోరుట్ల, డిసెంబర్ 22:** కోరుట్ల పట్టణం భీమునిదుబ్బలోని సాయి జీనియస్ హై స్కూల్లో సోమవారం గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన పలు చిత్రాలు, గణిత నమూనాల ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు, గణితశాస్త్ర అభివృద్ధికి ఆయన చేసిన అమూల్యమైన కృషి, సాధించిన విశేష విజయాల గురించి వివరించారు. అలాగే విద్యార్థులు కష్టంగా భావించే గణితాన్ని సులభంగా ఎలా నేర్చుకోవాలి, గణితశాస్త్ర సిద్ధాంతాలపై అవగాహన ఎలా పెంచుకోవాలో సూచనలు చేశారు. ఇందులో భాగంగా గణిత నమూనాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చౌకి సుధా మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై మరింత ఆసక్తిని పెంపొందించుకొని భవిష్యత్తులో మంచి ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### గణిత పితామహుడు
# శ్రీనివాస రామానుజన్



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం)** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి. రమేష్ అధ్యక్షతన సోమవారం ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. వ్యక్తి ఎదుగుదలకు పేదరికం అడ్డుకాదని దానికి రామానుజన్ జీవితమే ఒక ఆదర్శ ప్రాయమన్నారు. గణితం లో పట్టు సాధిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి లోఖండే రవీందర్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్. గణేష్, అకాడమీ సమన్వయకర్త డాక్టర్. రాజేంద్రం, భౌతిక శాస్త్ర విభాగాధిపతి వి.కిరణ్ కుమార్ అధ్యాపకులు ఉమకిరణ్ డాక్టర్ మాధవి, రాజకుమార్, డాక్టర్ ఎంబాడి రవి, పీ. శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్, సుష్మ, డాక్టర్ శ్రీనివాస్, దీనా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన నూతన సర్పంచులు

**మల్యాల, డిసెంబర్ 22( నినాదం):** ఈనెల 14న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 19 గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు విజయం సాధించగా సోమవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయించగా పదవి బాధ్యతలు చేపట్టారు. మల్యాల సర్పంచిగా బోట్ల జయ- ఉపసర్పంచ్ కటకం వినయ్, తాటిపల్లి సర్పంచ్ గా మెట్టుపల్లి లత- ఉప సర్పంచ్ గా కంచర్ల లక్ష్మణ చారి, గుడి పేట సర్పంచిగా ఇట్టిరెడ్డి శ్వేత - ఉపసర్పంచ్ గా గొట్టె అనిత, సర్వాపూర్ సర్పంచ్ గా జంగిలి హనుమంతు- ఉప సర్పంచ్ గా బనక పర్శయ్య, నూక పల్లి సర్పంచ్ గా చెవుల మద్ది శ్రీనివాస్- ఉప సర్పంచ్ గా కనకట్ల ఉషా లక్ష్మి, ఓబులాపురం సర్పంచ్ గా గ్యాదం కుమార్ -ఉప సర్పంచ్ గా పొన్నం మల్లేశం గౌడ్, బలవంతపూర్ సర్పంచ్ గా తైదల కరుణ -ఉప సర్పంచ్ గా జంగిలి శ్రీశైలం, లంబాడి పల్లి సర్పంచ్ గా మరాటి సంధ్యారాణి- ఉప సర్పంచ్ గా కొండవేని శంకర్, తక్కలపల్లి సర్పంచ్ గా చీకట్ల లత -ఉపసర్పంచ్ కందుల వినోద్, మ్యాడం పెల్లి పల్లి సర్పంచ్ గా దం అంజయ్య- ఉప సర్పంచ్ గా కొక్కెర మల్లేశం యాదవ్, మానాల సర్పంచ్ గా బలమూరి పాపారావు- ఉప సర్పంచ్ గా ఎడిపెల్లి జమున, రాజారం సర్పంచ్ గా గుర్రం విజయ్ కుమార్- ఉప సర్పంచ్ బక్క శెట్టి శ్రీనివాస్, పోతారం సర్పంచిగా కొండపలకల గోదాదేవి- ఉప సర్పంచ్ గా కోరే రాజ లింగయ్య, రామన్నపేట సర్పంచిగా వకులభరణం మౌర్య- ఉప సర్పంచ్ గా పోచమ్మల ప్రవీణ్ ,మద్దుట్ల సర్పంచిగా సంకుర్తి తిరుపతి -ఉప సర్పంచ్ గా ఎదలాపురం రాజు, గొర్రెగుండం సర్పంచ్ గా సుంకే అంజలి- ఉపసర్పంచ్ గా మేరుగు అనిల్, రాంపూర్ సర్పంచ్ గా బద్దం సంధ్య - ఉపసర్పంచ్ గా దున్నపోతుల మహేష్ ,ముత్యంపేట సర్పంచ్ గా దారం ఆదిరెడ్డి- ఉప సర్పంచ్ గా కందరి ముత్యం రెడ్డి ,లు బాధ్యతలు చేపట్టారు.

### వార్డు సమస్యల
# పరిష్కారానికి కృషి చేస్తా
### -చిన్న వయసులోనే వార్డు సభ్యుడిగా గెలిచిన మధు




**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం) :** జమ్మికుంట మండలం విలాసా గర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒకటవ వార్డు నుండి అతి చిన్న వయసు లో వార్డు సభ్యుడిగా గెలిచిన మోరే మధు. 25 సంవత్సరాల వయసులో వార్డు సభ్యుడుగా గెలిచిన మధు మొదటిసారి గ్రామపంచాయతీ లో అడుగు పెట్టారు. సోమ వారం జరిగిన ప్రమాణ స్వీకారో త్సవంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్లు మధు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, మొదటిసారి ఒకటో వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వాడు అభివృద్ధి కొరకు పాలకవర్గంతో కలిసి పని చేస్తానని నాపై నమ్మకంతో గెలిపించిన కాలనీవాసులకు అండగా ఉంటానని తెలిపారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మధు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### పంచాయితీ పాలక వర్గానికి
# ఘన సన్మానం
### -అభినందించిన జక్కే వీరస్వామి గౌడ్



**జమ్మికుంట, డిసెంబర్ 22 (నినాదం):** జమ్మికుంట మండలం లోని తనుగుల గ్రామ పంచాయితీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా పాలక వర్గాన్ని బీసీ జెఏసి రాష్ట కన్వీనర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక జక్కే వీరస్వామిగౌడ్ ఘనంగా సన్మానించారు.తన స్వగ్రామంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన జక్కే కిరణ్ గౌడ్ ఉప సర్పంచ్ అంబాల సరిత రజినీకాంత్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భముగా వీరస్వామిగౌడ్ మాట్లాడుతు గెలుపు ఓటములు తగు సహజమని గ్రామ ప్రజల తీర్పును అందరు గౌరవించాలని అలాగే గ్రామ అభివృద్ధి విషయంలో బేషాజాలకు పోకుండా పార్టీలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నూతన పాలక వర్గానికి సూచించారు. ఈ రోజుల్లో రాజకీయాలు కలుషితం ఐపోయాయని యువత ఇది గమనించాలని ఓటు అనేది ప్రజాస్వామ్యం లో వ్యక్తి గత స్వేచ్ఛ అని మంచి నాయకులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని నోటుకు ఓటు అమ్ముకోకుండా ఆలోచించి ఓటు వేసిన రోజు మంచి నాయకులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతారన్నారు.

### బ్లూబెల్స్ స్కూల్‌లో
# జాతీయ గణిత దినోత్సవం




**కరీంనగర్, డిసెంబర్ 22(నినాదం)** స్థానిక హనుమాన్ నగర్‌లోని బ్లూబెల్స్ ఇన్నోవేటివ్ స్కూల్ లో డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయం తిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని 300కిపైగా గణిత నమూనాలు 150కిపైగా వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించి, వాటి విశేషాలను వివరించారు. సంఖ్యల మాయాజాలం, గణిత సూత్రాలు, ఆకృతులు, అలాగే రోజువారీ జీవితంలో గణిత వినియోగం వంటి అంశాలను విద్యార్థులు ఆకట్టుకునే విధంగా ప్రదర్శిం చారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి జంగ సునీత మనోహర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందిం చారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంపొం దించడం, తార్కిక ఆలోచనలను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జీవితం, ఆయన చేసిన విశేష కృషి గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ప్రదర్శనలను తిలకించి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకత, విజ్ఞానం, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

### ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై
# పూర్తి విశ్వాసంతో ఉన్నారు



**కరీంనగర్, డిసెంబర్ 22(నినాదం):** మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం తీవ్రంగా స్పందించడం జరిగింది. డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ, భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ అప్రతిహతంగా గెలవబోతుంది.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్లోబల్ సమిట్ ద్వారా రేవంత్ రెడ్డి ప్రతిష్ట మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయింది. వచ్చే ప్రతి ఎన్నికలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము అన్ని స్థానాలను కైవసం చేసుకుంటాము.బిఆర్ఎస్ పార్టీ తమ ఇంటిని చక్కదిద్దుకోవాలి, వారి ఇంటి కలహాలను తెలంగాణ ప్రజలపై రుద్ద వద్దు, కెసిఆర్ కుమార్తె కవిత కెసిఆర్ హయాంలో బీఆర్ఎస్ చేసిన అన్యాయాలను, అక్రమాలను బయటపెడుతుంది, దాని పై నోరు విప్పండి.కేటీఆర్, హరీష్ రావు చెరోవైపు బిఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూస్తున్నారు, కెసిఆర్ హడావుడిగా ఆ పార్టీని కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి విశ్వాసంతో ఉన్నారు, కెసిఆర్ ఎప్పుడు ఒప్పుకున్నా అసెంబ్లీని సమావేశపరిచి పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ చేసిన పనులపై, కాంగ్రెస్ ప్రజా పాలన పనులపై అన్ని స్థాయిల్లో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన రుణ మాఫీ పై కానీ, మేము చేసిన అభివృద్ధిపై గానీ, రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన దళిత బంధు పై కానీ చర్చించేందుకు మేము సిద్ధం. బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఏం ఎల్ ఏ ఆరెపల్లి మోహన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, పద్మకర్ రెడ్డి, పులి ఆంజనేయులు, చింతల కిషన్ పటేల్, ఆకారపు భాస్కర్ రెడ్డి, అరుణ్ కుమార్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

### నూతన సర్పంచ్‌లు
# బాధ్యతల స్వీకరణ




**వెల్గటూర్,డిసెంబర్22(నినాదం న్యూస్):** ఇటీవలే ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి వెల్గటూర్ మండలంలో గెలుపొందిన సర్పంచ్ లను ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాలక వర్గంచే సంతకాలు తీసుకుని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వెల్గటూర్ మండల కేంద్రంలో విజయం సాధించిన బండమీది కవిత గోపి మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచ్ లను,పాలక వర్గాలను ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా సత్కరించారు.

# సమన్వయంతో సహాయకచర్యలు చేపట్టాలి

## మోరంచపల్లి వాగులో విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్

### పర్యవేక్షించిన కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వరదల వంటి విపత్తుల సమయంలో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఏ) ఆదేశాల మేరకు సోమవారం మోరంచపల్లి వాగు పరిధిలో వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై నిర్వహించిన సమగ్ర మాక్ డ్రిల్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్‌తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరదలు రావడం, వాగులు ఉప్పొంగడం, ప్రజలు పశువులు నీటిలో చిక్కుకుపోవడం వంటి విపత్తు పరిస్థితుల్లో ప్రజలను, పశువులను కాపాడేందుకు ముందస్తు అవగహన కార్యక్రమం మాక్ డ్రిల్ ఎంతనానో ఉపయోగపడుతుందని తెలిపారు. వరదల సమయంలో జిల్లా యంత్రాంగం తక్షణమే ఎలా స్పందించాలి, వివిధ శాఖలు సమన్వయంతో సహాయక చర్యలను ఎలా అమలు చేయాలనే అంశాలపై ప్రత్యక్షంగా ప్రదర్శించారు. మోరంచపల్లి వాగులో వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యక్తులను, పశువులను సురక్షితంగా రక్షించే విధానాలు, నీటిలో కొట్టుకుపోయిన వారిని గుర్తించి బయటకు తీసుకురావడం, అవసరమైతే పరిసర కాలనీలను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలను మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. అలాగే అత్యవసర సేవలు తదితర అంశాలను వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, పోలీస్, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ పాల్గొని సహాయక చర్యలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధత, శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్ నిర్వహణ ద్వారా అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన అవగాహన పెరిగి, విపత్తు పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్ల తర్వాత గుడిబండలో ఎస్టి వార్డు మెంబర్ ప్రమాణ స్వీకారం



**కోదాడ/రూరల్ (నినాదం):** కోదాడ మండలం గుడిబండ గ్రామంలో గతంలో అన్ని కులాలకు ప్రాధాన్యత ఉన్న ఎస్టీ కులానికి ప్రాధాన్యత లేకపోయేది. కానీ ప్రస్తుతం 12వ వార్డు జనరల్ రిజర్వేషన్ రావడంతో అదే వార్డుకు చెందిన భూక్య సక్రు పోటీచేసి భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ క్రమంలోనే సోమవారం వార్డు మెంబర్గా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సక్రుకు వార్డు సభ్యులతో పాటు కుల సంఘం నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వార్డ్ అభివృద్ధితోపాటు గ్రామ అభివృద్ధిలో తప్పనిసరిగా సహకారం అందిస్తానన్నారు.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 22(నినాదం):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ లో సోమవారం గణిత విజ్ఞాన వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా ఘనంగా గణిత దినోత్సవం ను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత రావు మాట్లాడుతూ నిజ జీవితంలో గణితం అత్యంత ముఖ్యమైందని ప్రతి విషయంలో గణిత చతుర్విధ ప్రక్రియలు ఉపయోగపడతాయని, గణితం విజ్ఞాన శాస్త్రాలలో రాణి అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత రంగవల్లిని ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థినిలు ఆసక్తిగా గణిత చిత్రాలను ముగ్గులుగా చిత్రించి పాఠశాల ఆవరణాన్ని శోభాయమానం చేశారు. గణిత ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, ప్రసాదరావు, బాబురావు లను ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## గ్రామీణ అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రామీణ అభివృద్దే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం శాయంపేట మండలం శాయంపేట, పత్తిపాక, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాలతో పాటు చిట్యాల మండలం చల్లగరిగ, ఒడితల, రేగొండ మండల కేంద్రం, కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట, గణపురం మండలం బుద్దారం, గణపురం, చెల్పూర్, భూపాలపల్లి మండలం మొరంచపల్లి గ్రామాలల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో కొత్త సర్పంచ్, ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులచే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలకవర్గం నిత్యం పని చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య ఆరోగ్య రంగాల్లో ప్రజా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నలగొండ ప్రతినిధి డిసెంబర్ 22 (నినాదం):** విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోకుండా చదువు పట్ల ఆత్మవిశ్వాసం పెంచేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న కొందరు విద్యార్థులు మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు బాధ కలిగిస్తున్నాయని ,ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు నిరంతరం మానసిక అవగాహన కల్పించాలని విద్యార్థులపై విద్యాభారం, వ్యక్తిగత సమస్యలు, కుటుంబ పరిస్థితుల కారణంగా ఒత్తిడి పెరుగుతోందని పేర్కొంటూ, వాటిని అధిగమించే విధంగా కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనుభవజ్ఞులైన కౌన్సెలర్లను అందుబాటులో ఉంచి, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడే వాతావరణం కల్పించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాలయంలో రెండు నెలలకు ఒకసారివిద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచే అవగాహన కల్పించాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులు చిన్న వయసులో డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని, వారికి చదువు పట్ల మక్కువ చూపేలా చొరవ తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్లతో చైల్డ్ వెల్ఫేర్ మీటింగ్ పెట్టి పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ కల్పించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి జిల్లా అధికారులు పాల్గొ,న్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తా..





### సర్పంచ్ నక్క బంగారయ్య హామీ

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 22 (నినాదం):** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ హామీ ఇచ్చారు. సోమవారం గోపాల్ పేట మండలం పొలికేపహాడ్ గ్రామ సర్పంచ్ గా పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ కార్యదర్శి ఈశ్వరి సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్, ఉపసర్పంచ్ జంపన్న, వార్డు సభ్యులతో గ్రామస్తుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ముందుగా నూతన పాలకవర్గానికి గ్రామస్తులు, పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క బంగారయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామస్తులు తనపై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించానని, ఒక్కొక్కటి పరిష్కరిస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. మండలంలోనే పొలికేపహాడ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలో దిగి విజయం సాధించాలని చెప్పారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు



## గణితం ప్రపంచ గమనాన్ని మార్చింది

### ప్రిన్సిపల్ వి.వెంకటేషులు



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 22 (నినాదం):** గణిత శాస్త్రం ప్రపంచ గమనాన్ని మార్చిందని ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేశులు అన్నారు .సోమవారం గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల సెమినార్ హాల్ లో అధ్యాపకులు విద్యార్థులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సమస్య పరిష్కార నైపుణ్యంలో గణితశాస్త్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థుల జీవితంలో గణిత శాస్త్రం భాగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శాస్త్రి, గణిత శాస్త్ర అధ్యాపకులు సుఖేష్, మధుసూదన్, ఎల్లయ్య, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తుల సమస్యల పరిష్కారానికే మీ డబ్బు...మీ హక్కు...

### కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** క్లెయిమ్ చేసుకోని ఆస్తుల సమస్యల పరిష్కారం కోసం మీ డబ్బు మీ హక్కు పేరిట 3 నెలల ప్రత్యేక కార్యక్రమం డిసెంబర్ 24న జిల్లాలో ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అక్టోబర్ 4 న గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఇది 2025 అక్టోబర్ 01 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు మూడు నెలల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని తెలిపారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కార్యక్రమం ఆర్థికపరమైన ఆస్తులను ప్రజలు సరైన పద్ధతిలో క్లెయిమ్ చేసుకునేలా చూసుకోవాలన్న ప్రభుత్వ నిబద్ధతను అనుగుణంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దశలవారీగా జిల్లా స్థాయి శిబిరాలను నిర్వహిస్తున్నారని, డిసెంబర్ 24న కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉమ్మడి శిభిరం జరుగుతుందని, క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిభిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చుని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని ఎల్డిఎం తిరుపతిని ఆదేశించారు.

## ప్రతి విద్యార్థి రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ములుగుపల్లి హెచ్‌ఎం కైరిక సాంబశివరావు



**మహాముత్తారం, డిసెంబర్ 22(నినాదం):** గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని మహాముత్తారం మండలం ములుగు పల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంబశివరావు అన్నారు జాతీయ గణిత దినోత్సవం శ్రీనివాస రామానుజన్ జయంతిని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం గణిత ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణితం అంటే తార్కిక ఆలోచన అని సమస్యలను పరిష్కారం చూపే విధానం అని ప్రతి ఒక్కరూ గణితంలో పట్టు సాధించినట్లయితే విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం సుగుమం అవుతుందన్నారు. విద్యార్థులు గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టుకొని గణిత సమస్యలను సులభంగా పరిష్కారం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజను స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి గణితానికి ఉన్న ప్రాముఖ్యతను పెంచాలన్నారు. శ్రీనివాస్ రామానుజన్ నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాడని అన్నారు గణిత ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ గణితానికి సంబంధించి విద్యార్థులచే పలు మోడల్స్ చిత్రాలు చార్టు ప్రదర్శింపజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వాటిని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ అనిల్ నాయక్ సకరం నాయక్ కామీడి సతీష్ రెడ్డి సుంకు చంద్ర కల జి సుధాకర్ రెడ్డి పి ఈ టీ వెంకటేష్ ఆర్ట్ టీచర్ వెంకటేష్ సి ఆర్ పి బాపురెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవులు శాశ్వతం కాదు మనం చేసే పనులే శాశ్వతం





### సర్పంచులు వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకార మహోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, డిసెంబర్ 22 (నినాదం):** మునుగోడు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు చీకటిమామిడి కొంపెల్లి గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవంలో పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డ్ మెంబర్లకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉండాలని ఎన్నికలు అయిపోయాక అందరూ కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్న ఎవరు ఏ నాయకుని వెంట ఉన్నా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు... గ్రామంలో పార్టీలకతీతంగా నిరుపేదలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమాలు అందించడంలో సర్పంచులు ముందుండాలన్నారు. మన పార్టీ కాదు అవతల పార్టీ అని ఏ ఒక్కరు కూడా అర్హులైన నిరుపేదలను విస్మరించవద్దని కోరారు. గ్రామాల అభివృద్ధి లో ఎల్లప్పుడూ నా సహకారం, ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో క్రైమ్ రేట్ అత్యంత తక్కువగా ఉన్న నియోజకవర్గ మన మునుగోడు నియోజకవర్గం అని, ఎన్నికల అప్పుడే పార్టీలు రాజకీయాలని ఎన్నికల తర్వాత అందరూ సోదర భావంతో కలిసిమెలిసి పనిచేసుకోవాల్సిందేనని అటువంటి సోదర భావ వాతావరణాన్ని గ్రామాలలో నెలకొల్పేలా సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు ప్రయత్నించాలన్నారు... ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయామని ఇంట్లో కూర్చోకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రతి పని ప్రభుత్వమే చేయాలంటే ఆలస్యం అవుతుందని, గ్రామాలలో ఆర్థికంగా బలపడిన వ్యక్తులు తమ గ్రామాభివృద్ధి కోసం సమయం, నిధులు కేటాయించినట్లయితే గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలలో పేదరికం నిర్మూలించవచ్చని పిలుపునిచ్చారు. తమ సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లేముల ఆడపడుచును కొంపెల్లి గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు బ్రాహ్మణ వెల్లంల గ్రామం తరపున వెధిర బ్రదర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలన్నీ పెండింగ్లో ఉన్నాయని సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు సమస్యల పరిష్కారం కోసం కృతనిశ్చయంతో పనిచేయాలని కోరారు.

**నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. గ్రామానికి చెందిన నిరుపేదలైన మారగొని స్వామి, అనంత రమేష్ గార్లకు మంజూరైన ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తి కావడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా వెళ్లి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు నల్గొండ జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మండలాల గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తాం

### నూతన సర్పంచులు



**నూతనకల్,డిసెంబర్ 22 (నినాదం):** గ్రామాలలో నూతన సర్పంచ్ పాలకవర్గాలు కొలువుదీరాయి. ఈమేరకు ఇవాళ మండల వ్యాప్తంగా తాజాగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ గ్రామ సర్పంచులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని ప్రజా సమస్య ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధికి తీసుకుంటున్న విశ్వాసంతో ముందుకు వెళ్తామని అనంతరం వారందరినీ గ్రామస్తులు పూలమాలలు,శాలువాలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో సర్పంచులు నూతనకల్ మల్లికార్జున్,టిక్యతండా జ్యోతి సుధాకర్,సోమ్లతండా దీప శంకర్, బక్క హేమ్లతండా కృష్ణ నాయక్, పెదనెమిల లావణ్య మధుసూదన్ రెడ్డి,దిర్శనపల్లి లింగయ్య,ఎర్ర పాహడ్ లింగరాజు,ఎంకేపల్లి జయ కుమార్,మాచనపల్లి కోటేష్ నాయక్,మిర్యల శ్రీను,తాళ్ళసింగారం నాగలక్ష్మి గణేష్,చిల్పకుంట్ల నర్సమ్మ లక్ష్మయ్య, బిక్కుమళ్ళ మమతాదేవి అనుప్ రెడ్డి,లింగంపల్లి వెంకన్న, అలుగునూర్ నరేందర్,కొత్త తండా బానోత్ శ్రీను,ఎడవెల్లి సరిత, అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 23న ఫస్సై లైసెన్స్ అండ్ రిజిస్ట్రేషన్ మేళా

### జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి



**నల్లగొండ ప్రతి డిసెంబర్ 22 (నినాదం):** జిల్లాలో ఫస్సై లైసెన్స్ అండ్ రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార పరిరక్షణ (ఫుడ్ సేఫ్టీ) అధికారి వి.కిరణ్మయి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రకాల ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఫస్సై లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందేలా అవగాహన కల్పించడంతో పాటు, ఒకే చోట సులభంగా సేవలు అందించడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఈ మేళాలో కొత్త ఫస్సై రిజిస్ట్రేషన్లులైసెన్స్ నూతనీకరణ లైసెన్స్ మార్పులు అవసరమైన మార్గదర్శకాలు, సలహాలు అందించనున్నట్లు వెల్లడించారు. హెూటళ్ళు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, కిరాణా దుకాణాలు, మాంసం, చేపల విక్రయ కేంద్రాలు, పాల పాల ఉత్పత్తుల వ్యాపారులు, ఫుడ్ స్టాల్స్, వీధి ఆహార విక్రేతలు, క్యాటరింగ్ యూనిట్లు తదితర అన్ని రకాల ఆహార వ్యాపారులు ఈ మేళాకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, శ్రీనివాస్ నగర్ కాలనీ, నల్గొండ సమయం: ఉదయం 9.00 గంటల నుండి జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. లైసెన్స్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఆహార వ్యాపారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన పత్రాలతో మేళాకు హాజరై తమ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని ఆమె సూచించారు. కొంతమంది దళారులు, కన్సల్టెన్సీలు లేదా అనధికార సంస్థలు వ్యాపారుల వాస్తవ టర్నోవర్‌ను పరిగణనలోకి తీసుకోకుండా తప్పుగా ఫస్సై రిజిస్ట్రేషన్లు జారీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి అనధికార మార్గాల్లో పొందిన లైసెన్స్‌లు లేదా రిజిస్ట్రేషన్లు రద్దు చేయబడతాయని, అవి చెల్లుబాటు కావని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్గొండ జిల్లా ఆహార పరిరక్షణ విభాగం అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి విజయం తట్టుకోలేక విమర్శలు



**మిర్యాలగూడ డిసెంబర్ 22( నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఫలితాల్లో టిడిపి విజయాన్ని చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ సభలో రంగులు మార్చే ఊసరవల్లి కంటే ఎక్కువగా కేసీఆర్ గారడి మాటలు చంద్రబాబు నాయుడు గపై విమర్శలు చేశారని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ నాయకునిగా చెప్పుకొని తిరిగే కేసీఆర్ తన రాజకీయ భిక్ష ఎవరు పెడితే వచ్చింది ఎవరి దగ్గర మొదలైంది అన్న విషయం మరచి రాజకీయ ఉనికి కోసం అవసరానికి తగ్గట్టు తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు గారిని పొగడటం, ఓటు బ్యాంకు రాజకీయం కోసం తెలుగు ప్రజల మధ్య ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా తిట్టడం రంగులు మార్చే ఊసరవెల్లి కంటే ఘోరంగా బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ వ్యవహరిస్తున్నారని అభిప్రాయపడ్డారు నాయకులకు తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు అవకాశాలు కల్పించడం ద్వారానే మీరు ఈ స్థాయిలో ఉన్న సంగతి మర్చిపోవడం తగదన్నారు. అన్నం పెట్టిన చేయిని, ఎదుగుదలకు చేయూతనిచ్చిన మనిషిని మరిచిపోతే పుట్టగతులు ఉండవు అన్నారు.

# విజయవంతంగా విపత్తు నిర్వహణ మాకు ఎక్సర్సైజ్

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్22.(నినాదం):** నిర్మల్ పట్టణంలోని జివిఆర్ కాలనీలో సోమవారం, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ– ఎన్ఎండిఏ), రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నేతృత్వంలో విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఈ మాక్ ఎక్సర్సైజ్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. మాక్ ఎక్సర్సైజ్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. భారీ వర్షాలు, వరదలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షితంగా కాపాడేందుకు, ప్రజల భాగస్వామ్యం, అధికారుల మధ్య సమన్వయం కొరకు ఈ మార్క్ ఎక్సర్సైజ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విపత్తు పరిస్థితులు ఏర్పడినట్లు కృత్రిమంగా సృష్టించి, సహాయక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వరదలు, నదులు, ముంపు ఇండ్లలో చిక్కుకున్న ప్రజలను రక్షించుట, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రథమ చికిత్స అందించుట, ఆసుపత్రికి తరలించుట, పునరావాసం కల్పించుట, భోజనం, తదితర అంశాలను వాలింటర్ల భాగస్వామ్యంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, వివిధ శాఖల అధికారుల మధ్య సమన్వయం, ప్రజల భాగస్వామ్యం కొరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో విపత్కర పరిస్థితిలు ఏర్పడితే వాటిని ఎటువంటి నష్టం కలగకుండా సులభంగా అధిగమించవచ్చునని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, విపత్కర పరిస్థితుల్లో అప్రమత్తత, తక్షణ స్పందన, సహాయక చర్యలు, వైద్య సహాయం, పునరావాసం వంటి అంశాల ద్వారా ప్రాణ నష్టం నివారించవచ్చునని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సహకరించిన ప్రజలకు, ఎన్ సిసి విద్యార్థులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారులు ప్రభాకర్, శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు జీవరత్నం, నరసింహా రెడ్డి, రాజేందర్, శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**రామానుజన్ సేవలను కొనియాడిన కాగజ్ నగర్ డిగ్రీ కళాశాల బృందం**



**కాగజ్ నగర్ డిసెంబర్ 22(నినాదం) :** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం సంద ర్భంగా ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం రాజేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాప కులు, సిబ్బంది విద్యా ర్థులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఆదర్శప్రాయం రామానుజన్ జీవితం అని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు రామానుజన్ కటిక పేదరికం నుండి ప్రపంచం గర్వించదగ్గ స్థాయికి ఎదిగిన తీరును వివరించారు. లండన్ లో రాయల్ ఫెలోషిప్ సాధించడం ఆయన ప్రతిభకు నిదర్శనమని విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకుని తమ రంగాల్లో రాణించాలనిఅన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మి నరసింహం మాట్లాడుతూ,రామానుజన్ గణితాన్ని అవపోసన పట్టిన మహనీయుడని, ఒక సామాన్య ఉద్యోగి స్థాయి నుండి అంతర్జాతీయ ఖ్యాతి గడించడం భారతదేశానికే గర్వకారణమని కొనియాడారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శారద దత్తాత్రేయ కాంట్రాక్ట్ గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు, నాన్-టీచింగ్ స్టాఫ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, డిసెంబర్ 22 (నినాదం):** మాజీ కేంద్ర మంత్రి, పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా గోదావరిఖని జీఎం కార్యాలయం వద్ద ఉన్న కాకా వెంకటస్వామి విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లా డుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిగా కాకా వెంకటస్వామి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని అన్నారు. నిరుపేదల కోసం గూడు కల్పించడం, వారి అభ్యున్నతికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్‌లో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలి


**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు**



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్22 (నినాదం):** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ, ఏఆర్వోల తో ఎస్ఐఆర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోజుకు దాదాపు 10 వేల చొప్పున మ్యాపింగ్ ప్రక్రియను చేయాలని అన్నారు. వారం రోజుల లోపు మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయంలోపు ఈ ప్రక్రియ ముగించాలని పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటరు జాబితాలో సరిగా లేని ఓటర్ల ఫోటోలు గుర్తించి, ఫారం నంబరు 8 ద్వారా అసలైన ఫొటోలతో ఆధునీకరించాలని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియకు సరిపడినంత మంది సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ఈ విసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి వెంకటస్వామి

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**



**మంథని టౌన్ డిసెంబర్ 22( నినాదం):** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి కేంద్ర మాజీ మంత్రి దివంగత వెంకట స్వామి అని కాంగ్రెస్ పార్టీ మంథని మండల శాఖ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ కొనియాడారు. ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వర్గీయ (కాకా) గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయిలి ప్రసాద్ మాట్లా డుతూ తెలంగాణ ఏర్పాటులో కాకా కీలక పాత్ర పోషించారని తెలిపారు. హైదరాబాద్ లో ఇండ్లు లేని వేలది మందికి గుడిసెలు వేయించి పట్టాలు ఇప్పించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ప్రైవేట్ రంగంలో తొలిసారి పెన్షన్ స్కీమ్ తీసుకొచ్చారని ఆయన తెలిపారు. కాకా వెంకటస్వామి వారసులు గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలు కాక వారసత్వాన్ని ముందు తీసుకెళుతున్నారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు, యువనేత దుద్దిళ్ళ శ్రీను బాబులు ముఖ్య పాత్ర పోషించి పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. పెద్దపెల్లి ఎంపీగా మంథని నియోజకవర్గానికి ఎంపి నిధులను కేటాయించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు చేయాలని నాయకులు కోరారు. వెంకటస్వామి ఆనాడు సింగరేణి , ఎఫ్ సి ఐ కంపెనీలు నష్టాలలో కూరుకుపోతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి దానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి లాభాల బాట వేసినటువంటి మహానేత వెంకట స్వామివారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుడుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నూకల బానయ్య, కొండ శంకర్, ఐలి శ్రీనివాస్, పెంటరి రాజు, బండ కిషోర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి

**కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్**

**కొలువుదీరిన పాలకవర్గం**

**గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తా**





**సుల్తానాబాద్, డిసెంబర్ 22(నినాదం):** ప్రజలకు అందు బాటులో ఉండి గ్రామ అభివృ ద్ధికి కృషి చేస్తానని కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్ హామీ ఇచ్చారు. గ్రామ సమ స్యలు ఎ ప్పటికప్పుడు పరిష్కరి స్తానని అన్నారు. సుల్తానా బాద్ మండలం కాట్నపల్లి గ్రామ పంచాయతీ ప్రమాణస్వీకార కార్యక్ర మంలో భాగంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో తాహసిల్దార్ బషీరుద్దీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమా ణ స్వీకార అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ఆశీస్సులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చే యడమే లక్ష్యమని అన్నారు.

# మండలంలో కొలువుదీరిన కొత్త పాలకవర్గం

**కొత్తూరులో పాల్గొన్న మంత్రి**

**గ్రామాలల్లో పండుగ వాతావరణం**





**ధర్మారం డిసెంబర్ 22 (నినాదం) :** మండలంలో ఈరోజు గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది 29 గ్రామపంచాయతీలలో ఎన్నికలు రెండో విడతలో నిర్వహించారు. ఎన్నికలలో భాగంగా మూడు గ్రామపం చాయతీలు మాత్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒకటి నాయ కంపల్లె తండా, బంజరు పల్లె, బొట్ల వనపర్తి ,మిగతా 26 గ్రామపంచాయతీలకు ఎన్నికలు ఈనెల 14న జరిగాయి. ఈరోజు ఆయా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు నూతనంగా ఎన్నుకున్న సర్పంచులకు ఉపసర్పంచ్ లకు మరియు వార్డు సభ్యులకు ప్రమాన స్వీకారం చేయించారు. నంది మేడారంలో ఎండిఓ ప్రవీణ్ కుమార్ హాజరవగా కొత్తూరు గ్రామంలో ఎస్సీ ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ లకు ఆయన సూచించారు. మంత్రి అడ్లూరు తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి సీనియర్ నాయ కులు, ఆయా గ్రామాల సర్పంచులు స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిపి కార్మికులను సన్మానించిన సర్పంచ్ కనకయ్య



**ధర్మారం డిసెంబర్ 22 (నినాదం) :** మండలంలోని కిలవనపర్తి గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను కొత్త బట్టలు పెట్టి, శాలువాలతో సన్మానించి ఆయన యొక్క ఉదారత స్వభావాన్ని చాటుకున్నాడు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పని విధానాన్ని బట్టి గ్రామపంచాయతీకి మరియు గ్రామానికి తద్వారా సర్పంచ్ కి మంచి పేరు వస్తుందని, వారి యొక్క సేవలు వెలకట్టలేనివని సర్పంచ్ మోతే కనకయ్య ఈ సందర్భంగా అన్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకయ్య ఉప సర్పంచ్ మోతే కావ్య వెంకటస్వామి , వార్డుసభ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి పోలీస్ స్టేషన్ సందర్శన

**ఫిర్యాదుల తక్షణ పరిష్కారం పై స్పష్టమైన ఆదేశాలు**



**గోదావరిఖని, డిసెంబర్ 22 (నినాదం):** రామగుండం పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సందర్శించారు. పోలీస్ విధుల్లో పారదర్శకత పాటించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, బాధితులకు న్యాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసీపీ స్టేషన్ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి, నమోదు కేసుల రికార్డులు, ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలు, పెండింగ్ కేసులు పరిశీలించారు. ప్రజలతో, ఫిర్యాదు దారులతో పోలీస్ సిబ్బంది ప్రవర్తన, స్టేషన్ పరిధిలో నేరాల స్థితి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులలో చురుకుగా పాల్గొని, ప్రజలకు సకాలంలో సేవలందిం చాలన్నారు. ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీల్లో చురుకుగా నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్యారాణి పాల్గొన్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న కరీంనగర్ బాలుర 3 కళాశాల

**ప్రిన్సిపల్ పోరండ్ల చంద్రమోహన్**

**బహుమతులు అందజేయడానికి హాజరైన చొప్పదండి ఎమ్మెల్యే**



**సుల్తానాబాద్, డిసెంబర్ 22 (నినాదం):** సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి గ్రామ శివారు లోని మైనారిటీ గురుకుల కరీం నగర్ బాలురు 3 కళాశాల ఈ నెల 19 నుండి 21 వరకు కరీంనగర్ లోని బాయ్స్ 1లో జరిగిన మైనారిటీ గురుకు లా ల 3వ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ షిప్ కైవసం చేసు కుందని ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ తెలిపా రు.ఈ సందర్భంగా విద్యార్థులను, పీడీ అశోక్ పి ఈటీ మమత లను ప్రిన్సిపాల్ అభినందించారు. ఆదివారం బాయ్స్ 1లో కళాశాల ప్రిన్సిపాల్ మ హేష్ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చొప్పదండి నియోజక వర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, వి ద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా అవస రమని, తమ ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని అందులో భాగంగానే సీఎం కప్ పే రిట గ్రామ గ్రామాన క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆటల్లో గెలిచి నా విద్యార్థులకు బహు మతులు అందజేశారు. ఈ స్పోర్ట్స్ మీట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కరీంనగర్ బాలురు 3 కళాశాలకు ఛాంపియన్ షిప్ ట్రోఫిని అందజేసి, ప్రిన్సిపాల్, పీడీ, పీఈటి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో బాయ్స్ 1కళాశాల ప్రిన్సిపాల్ మహేష్,మైనారిటీ గురు కులాల జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ సు భాన్, మైనారిటీ గురుకులాల సమన్వయకర్త వి మల,విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా,ఇంతి యాజ్, అకాడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ మీ రాజ్, బాయ్స్ 3 కళాశాల ప్రిన్సిపాల్ పోరండ్ల చం ద్రమోహన్, ఇతర కళాశాల ప్రిన్సిపాల్స్ సురేష్, సంపత్, కుమారస్వామి, డిప్యూటీ వార్డెన్లు మహ మ్మద్ సైఫుద్దీన్, మహమ్మద్ ఉస్మాన్, పీడీ,పిఈ టిలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్

**గణిత శాస్త్రంలో సమస్యలకు పరిష్కారం చూపిన మహనీయుడు**

**ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి**



**మంథని టౌన్ డిసెంబర్ 22 (నినాదం):** గణిత శాస్త్రంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిన గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ అని కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి కొనియాడారు. సోమవారం మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గణితానికి చేసిన సేవలను గురించి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రము, అనంత శ్రేణులు, నిరంతర భిన్నాలు, త్రికోణమితి వంటి రంగాలలో శాస్త్రీయ శిక్షణ లేకపోయినా తనదైన శైలిలో గణిత సమస్యలకు పరిష్కారం కనుగొన్నారని తెలిపారు. రామానుజన్ నెంబర్ 1729 అని దీనిని రెండు విభిన్న విధాలుగా, రెండు ఘనాల మొత్తముగా వ్యక్తపరచవచ్చు అన్నారు. ఆయన అతి చిన్న వయసులో చనిపోవడం భారతదేశానికి తీరని లోటు అన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం గణిత ఉపాధ్యాయులందరికీ ఒక ప్రేరణ అన్నారు. అనంతరము ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి గణిత ఉపాధ్యాయులకు పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలందరూ గణితానికి సంబంధించి అనేక ప్రాజెక్టులను ప్రదర్శిం చారు. ఈ కార్యక్రమంలో అనేక గణిత సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పలువురుని అలరించారు. గణిత రంగోలి మ్యాథమెటిక్స్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా కార్యక్రమానికి గణిత ఉపాధ్యాయుడు దేవేందర్ ఆర్గనైజర్ గా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి. శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, పాఠశాల గణిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండేటి శంకర్**



**గోదావరిఖని, డిసెంబర్ 22 (నినాదం):** రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌పై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండేటి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధిని చూసి ప్రత్యర్థులు తట్టుకోలేక విమర్శలకు దిగుతున్నారని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతోందని, ఎమ్మెల్యే ప్రజల మధ్య ఉంటూ నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు సహించబోవని ఆయన హెచ్చరించారు.

# రేవంత్ ప్రజాపాలన చూసి కాంగ్రెస్లో చేరికలు బిజెపిని వీడి కాంగ్రెస్లో చేరిన యువకులు



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 22.(నినాదం):** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజాపాలనను చూసి ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారని నిర్మల్ నియోజకవర్గం ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. సోమవారం సోన్ మండలం న్యూ బొప్పారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సురేష్ ఆధ్వర్యంలో 100 మంది యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధానాన్ని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

# పెండి మండలంలో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలి

**నీతియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం ప్రత్యేక అధికారి శిల్పారావ్**



**నిర్మల్ ప్రతినిధి. (పెంబి) డిసెంబర్ 22.(నినాదం):** పెంబి మండలంలో నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రత్యేక అధికారి శిల్పా రావు అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ అమలు తీరుపై ఆమె జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు, పోషకాహారం, త్రాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు పెంబి మండలంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పెంబి మండల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆమె సూచించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పెంబి బ్లాక్‌లో అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి అన్ని రంగాల్లో పెంబి బ్లాక్‌ను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పెంబి బ్లాక్‌లో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించడం గర్వకారణమన్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల అంకితభావంతో ఈ కార్యక్రమం పెంబిలో విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు. అన్ని విభాగాల్లో పెంబి బ్లాక్‌ను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సమీక్షా సమావేశానికి ముందు కలెక్టరేట్‌కు వచ్చిన ప్రత్యేక అధికారికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లు కలెక్టర్ ఛాంబర్‌లో పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, డీఆర్డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో శంకర్, పశువైద్య శాఖ అధికారి బాలిక్ అహ్మద్, ఎల్డీఎం రామ్ గోపాల్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా మాక్ డ్రిల్ నిర్వహణ







## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### బొక్కలగడ్డ ప్రాంతంలో నిర్వహించిన మాక్ డ్రిల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 22 (నినాదం)**

విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం బొక్కలగడ్డ వద్ద జాతీయ విపత్తుల నిర్వహణ అధా రిటీ ఆదేశాల మేరకు నిర్వహించిన వరద ప్రమాదాల మాక్ డ్రిల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలో ని మున్నేరు నదికి భారీ వరదలు గత 2 సంవత్సరాలుగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎన్.డి.ఎం.ఏ. ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విపత్తుల నిర్వహణపై మా క్ డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఎ టువంటి చర్యలు తీసుకోవాలి, ప్ర జలను ఎలా సురక్షిత ప్రాంతాలకు తరలించాలి, ఎటువంటి సామాగ్రి సమకూర్చుకోవాలి వంటి అంశా లను దృష్టిలో పెట్టుకుని మాక్ డ్రిల్ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పశు సంవర్ధక, విద్యుత్, మున్సిపల్, పో లీసు, రెవెన్యూ శాఖ, అగ్నిమాపక, మత్స్య మొదలగు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో విప త్తు వస్తే ఎటువంటి చర్యలు తీసు కోవాలి అనే అంశం పట్ల మాక్ డ్రిల్ నిర్వహించినట్లు, దీని ద్వారా ఏ వైనా గ్యాప్స్ ఉంటే తెలుసుకొని వాటిని సరి చేసుకోవడం జరుగు తుందని, మాక్ డ్రిల్ విజయవం తంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. మున్నేరు నదికి గత రెండు సంవత్సరాలు గా భారీ వ రదలు వచ్చినప్పుడు ముందు జాగ్రత్త చర్యల క్రింద ప్రజలను సు రక్షిత ప్రాంతాలకు తరలించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవించ కుండా చర్యలు చేపట్టామని, జూన్ 2026 లోపు మున్నేరు నదికి రిటై నింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయ డం లక్ష్యంగా పనులు కొనసాగుతు న్నాయని అన్నారు.ఖమ్మం జనరల్ ఆస్పత్రి వద్ద వరదలలో ఎవరైనా చి క్కుకుంటే వారిని సంరక్షించి వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి ఎలా తరలించాలి అనే దాని పట్ల కూడా మాక్ డ్రిల్ చేపట్టామని అన్నారు.అంతకుముందు వరదల కారణంగా బొక్కలగడ్డ ప్రాంతం ముంపుకు గురవుతుందని సమా చారం అందుకున్న జిల్లా కంట్రోల్ రూమ్, సంబంధిత అధికారులను, రెస్క్యూ బృందాలను అలర్ట్ చేస్తూ స్థానికంగా ఉన్న ఆపద మిత్రల వా లంటీర్లను అప్రమత్తం చేసి స్థాని కంగా ఉన్న ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసి న పునరావాస కేంద్రాలకు తరలిం చడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో జరుగుతున్న మాక్ ఎక్స ర్సైజ్ లను టిజిఐసిసిసి సంచాల కుల కార్యాలయం నుండి జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ మే జర్ జనరల్ సుధీర్ బాల్, సంబంధిత అధికారులు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధి కారి చందన్ కుమార్, జిల్లా ఇరిగే షన్ అధికారి వెంకట్రాం, ఏదులా పురం మునిసిపల్ కమీషనర్ శ్రీని వాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సం స్థ సహాయ కమీషనర్ అనిల్కుమా ర్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తను హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 22 (నినాదం)**



తన భర్త దొంగతనంగా చెరువులో చేపలు పడుతున్నారని కొందరు పథకం ప్రకారం హత్యకు పాల్పడ్డారని వారిపై కేసులు నమోదు చేయాలని బాధితురాలు కామారెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం ఎల్లారాంతాండకు చెందిన జాదవ్ సంతోష్ ఈ నెల 14న పుల్కల్ చెరువులో శవమై తేలాడు. తన భర్త జాదవ్ సంతోష్ ను గ్రామానికి చెందిన అక్కమ బాలబోయి, పెద్దోళ్ళ చిన్నసాయిలు, చిన్నోల సాయిబోయి, నర్సబోయిలు, తదితరులపై దొంగతనంగా రాత్రివేళ తమ చెరువులో చేపలు పడుతున్నాడని చంపేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు బిచ్కుంద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే తన భర్త ఈతరాకుండా నీటమునిగి చనిపోయాడని ఎఫ్ఐఆర్ చేశారని వాపోయింది. తన భర్త మరణానికి కారకులైన వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్పీని కోరారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన అనంతరం కేసును విచారించి చర్యలు తీసుకుంటామని కోరారు.

# కొలువుదీరిన నూతన పాలకవర్గం

### ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం





**డోర్నకల్/మరిపెడ, డిసెంబర్ 22 (నినాదం)**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లోని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడంతో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాహోజీ గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా శంకర్ నాయక్,బాల్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ జరుపుల కాలు నాయక్, భూక్యా తండా గ్రామ సర్పంచ్ గా బోడ మంగిని, ఎల్లారిగూడెం గ్రామ సర్పంచ్ గా బానోత్ శాంతి,స్టేజి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా జాటోత్ అమీ,బీచ్ రాజ్ పల్లి గ్రామ జరుపుల పద్మ,ఉల్లేపల్లి గ్రామ సర్పంచ్ గా నవీలా కళమ్మ, వీరారం గ్రామ సర్పంచ్ గా గుండె రాములు,తండా ధర్మారం సర్పంచ్ గుగులోత్ బాబు,గాలివారి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా నా రెడ్డి కవితా సుదర్శన్ రెడ్డి,కొట్య తండా సర్పంచ్ గా తేజావత్ బాలాజీ,ఎల్లంపేట గ్రామ సర్పంచ్ గా గండి రాధమ్మ,గుండెపుడి గ్రామ సర్పంచ్ గా రవి కుమార్,అన్ని గ్రామాల ఉపసర్పంచ్లు,వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. సర్పంచ్ ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు తండాలను,గ్రామాలను అభివృద్ధి పరుచుకుంటామన్నారు. ఎన్నికల్లో ప్రజలు మాపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చినందుకుగాను,ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఇచ్చిన హామీని నెరవేర్చడానికి సర్వశక్తుల ప్రయత్నం చేస్తామన్నారు. మహబూబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,సీనియర్ కాంట్రాక్టర్ రామడుగు అచ్చుతారావు,మాజీ ఎంపీపీ వెంకన్న,బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాంబాబు,రవీందర్ నాయక్ నూతన పాలకవర్గ సర్పంచ్,ఉపసర్పంచులకు,వార్డ్ మెంబర్లకు సన్మానాలు చేస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధిపరిచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయని,రానున్న అసెంబ్లీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.సర్పంచుల విజయంలో సహకరించిన గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ,మండల నాయకులు పాల్గొన్నారు.





## బోయపల్లి సురేందర్
# అకాలమరణం ఊహించనిది

### కుమారుడి ప్రమాణస్వీకారం రోజే తండ్రి మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది
### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, డిసెంబర్ 22 (నినాదం):**



మునుగోడు నియోజకవర్గం. చండూర్ మండలం, తుమ్మలపల్లి మాజీ గ్రామ సర్పంచ్ బోయపల్లి సురేందర్ అకాల మరణం ఊహించనిదని, కుమారుడు బోయపల్లి సురేష్ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసే రోజే తన తండ్రి బోయపల్లి సురేందర్ మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న సురేందర్ కుమారుడు బోయపల్లి రమేష్, ఈనెల 11వ తారీకు పంచాయతి ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన సురేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేందర్ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు.. తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భార్యాభర్తలు ఇరువురు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం

**కోదాడ/అనంతగిరి, డిసెంబర్ 22 (నినాదం)**



అనంతగిరి మండలం లోని త్రిపురవరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు వినూత్న తీర్పు ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరూ వార్డు సభ్యులుగా ఎన్నికై ప్రత్యేక గుర్తింపు సాధించారు.పంచాయతీ ఎన్నికల్లో షేక్ దస్తగిరి దంపతులు పోటీలో నిలిచి విజయాన్ని అందుకున్నారు. భర్త షేక్ దస్తగిరి మూడవ వార్డు సభ్యుడిగా, భార్య రహేనా బేగం ఐదవ వార్డు సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఇరువురు దంపతులు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో విజయం సాధించినట్లుగా తెలిపారు .సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వీరిద్దరూ అధికారికంగా వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోన్న దురంధర్

ఈ ఏడాది కాంతారా చాప్టర్-1 రిషబ్ శెట్టిదే హవా అనుకున్నాం. ఆ మూవీనే 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రికార్డ్ చెదరదని ఫిక్సయిపోయాం. అంతేకాకుండా విక్కీ కౌశల్ ఛావాను కొట్టే చిత్రం ఈ ఏడాది బాలీవుడ్ రావడం కష్టమే అనుకున్నాం. మరికొద్ది రోజుల్లోనే ఈ సంవత్సరం ముగియనుందగా.. ఆ రెండు రికార్డ్స్ చెక్కు చెదరవని ఈ సినిమాలు తీసినవాళ్లు సైతం అనుకునే ఉంటారు. కానీ పెద్దగా అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్‌ను ఓ రేంజ్‌లో షేక్ చేస్తోంది ఆ సినిమా. డిసెంబర్ 5 తేదీకున్న మహిమో.. ఏమో గానీ ఈ ఏడాది బాక్సాఫీస్ లెక్కలను మాత్రం తారుమారు చేస్తూ దూసుకెళ్తోంది. ఇంతకీ ఆ సినిమాకు ఎందుకింత సక్సెస్ అయింది.. అదే ఈ సినిమాకు ప్లస్‌గా మారిందా? అనేది తెలుసుకుందాం. ఈ రోజుల్లో సినిమాలకు భారీ కలెక్షన్స్ రావడమంటే మామూలు విషయం కాదు. ఓటీటీలు వచ్చాక చాలామంది థియేటర్లకు వెళ్లడం తగ్గించేశారు. పెద్ద పెద్ద స్టార్స్ ఉంటే తప్ప థియేటర్స్ వైపు కన్నెత్తి చూడటం లేదు. ఇక చిన్న సినిమాలైతే అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నాయి. ఇలాంటి టైమ్‌లో ఎలాంటి బజ్ లేకుండా వచ్చిన దురంధర్ మాత్రం బాక్సాఫీస్ రికార్డులు తిరగరాస్తోంది. డిసెంబర్ 5న రిలీజైన ఈ చిత్రం 17 రోజుల్లోనే రూ.845 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్ల లిస్ట్‌లో రెండో స్థానంలో ఉన్న ఛావాను అధిగమించింది. ఇక మరో ఏడు కోట్లు వస్తే చాలు కాంతార చాప్టర్-1 రికార్డ్ బ్రేక్ చేయనుంది. సైలెంట్‌గా వచ్చిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఇంతలా దూసుకెళ్లడానికి కారణాలేంటి? గతంలో ఇలాంటి జోనర్‌లో చాలా సినిమాలు వచ్చినా దురంధర్ క్రేజ్ అందుకోలేకపోయాయి. కేవలం హిందీలో విడుదలై ప్రభంజనం సృష్టించడానికి అదొక్కటే ప్రధాన కారణమా? అనేది తెలుసుకుందాం. సాధారణంగా స్పై, గూఢచారి సినిమాలు యుద్ధాల నేపథ్యంలో తెరకెక్కిస్తుంటారు. వీటిలో కొన్ని ఫిక్షనల్.. అలాగే మరికొన్ని రియల్ వార్స్ కూడా ఉంటాయి. అలా వచ్చిన దురంధర్ డైరెక్టర్ కూడా పాకిస్తాన్ నేపథ్యంగా కథను ఎంచుకున్నారు. అక్కడ ఓ ప్రాంతంలోని ఉగ్రవాద నెట్‌వర్క్ ఆధారంగా దురంధర్ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు ఆదిత్య ధార్. ఈ మూవీలో భారతీయ ఏజెంట్ అయిన హంజా పాత్రలో రణ్‌వీర్ సింగ్ నటించారు. పాకిస్తాన్ టార్గెట్‌గా ఈ మూవీని తెరకెక్కించడం దురంధర్‌కు బాగా కలిసొచ్చినట్లు తెలుస్తోంది.



## శర్వానంద్ కొత్త మూవీ టీజర్ రిలీజ్

NINADAM CINEMA



గత కొన్నేళ్లుగా సరైన హిట్ అనేదే లేక ఇబ్బంది పడుతున్న తెలుగు హీరో శర్వానంద్.. ల్యాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. 'నారీ నారీ నడుమ మురారి' పేరుతో తీసిన సినిమా.. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలోకి రానుంది. తాజాగా టీజర్ రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో శర్వా సరసన సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర నిర్మించారు. టీజర్ చూస్తుంటే కామెడీ బాగానే ఉంది. విజువల్స్, మ్యూజిక్ కూడా ఆకట్టుకునేలా అనిపించాయి. కాకపోతే సంయుక్త, నరేశ్, సునీల్ డబ్బింగ్ ఏదో తేడాగా అనిపించింది. ఆఫీస్‌లో ఓ అమ్మాయిని ప్రేమించిన హీరో, హీరోయిన్‌తో పెళ్లికి సిద్ధమవుతాడు. కానీ ఇతడి టీమ్ లీడర్‌గా మరో హీరోయిన్ వస్తుంది. ఈమెకి హీరోకి గతంలో లవ్ స్టోరీ ఉంటుంది. మరి ఇద్దరు హీరోయిన్లలో హీరో ఎవరిని పెళ్లి చేసుకున్నాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. సంక్రాంతి బరిలో దీనితో పాటు చాలా సినిమాలు ఉన్నాయి. జనవరి 9న ప్రభాస్ 'రాజాసాబ్' రానుంది. ఇదే రోజున తమిళ డబ్బింగ్ మూవీ 'జననాయగణ్' పోటీలో ఉంది. 10వ తేదీన మరో తమిళ డబ్బింగ్ సినిమా 'పరాశక్తి' విడుదల కానుంది. 12వ తేదీన 'చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు', 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' రిలీజ్ కానున్నాయి.



## రెచ్చిపోయిన అభిమానులు.. సమంతకు చేదు అనుభవం!

ఇటీవల సెలబ్రిటీలపై అభిమానాన్ని హద్దులు దాటి చూపుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో నటి సమంత రూత్ ప్రభుకు చేదు అనుభవం ఎదురైంది. షోరూమ్ ప్రారంభోత్సవం అనంతరం కారులోకి వెళ్లే సమయంలో అభిమానులు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో తోపులాట జరిగింది. సెల్ఫీల కోసం ఎగబడటంతో ఆమె తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంతకు ముందు నటి నిధి అగర్వాల్ కూడా లులు మాల్ ఈవెంట్‌లో ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారు. వరుస ఘటనలపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సెలబ్రిటీల భద్రతపై నిర్వాహకులు మరింత బాధ్యతగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలి కాలంలో సెలబ్రిటీలపై అభిమానాన్ని వ్యక్తం చేసే తీరుపై తీవ్ర చర్చ జరుగుతోంది. అభిమానం పేరుతో కొందరు హద్దులు దాటి ప్రవర్తించడం వల్ల ప్రముఖ తారలు పబ్లిక్ ఈవెంట్లలో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తాజాగా అగ్ర కథానాయిక సమంతకు హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అలాంటి చేదు అనుభవమే ఎదురైంది. అంతకు ముందు నటి నిధి అగర్వాల్‌కు కూడా ఇదే తరహా ఘటన చోటు చేసుకోవడంతో, అభిమానుల ప్రవర్తనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## దృశ్యం 3 అప్‌డేట్..

సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'దృశ్యం 3' ఒకటి. దీని రెండు భాగాలు పలు భాషల్లో సత్తా చాటాయి. దీంతో మూడో పార్ట్‌పై ఆసక్తి నెలకొంది. తాజాగా దీని హిందీ వెర్షన్ విడుదల తేదీని అధికారికంగా వెల్లడించారు. అజయ్ దేవ్‌గణ్ హీరోగా అభిషేక్ పాఠక్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నట్లు టీమ్ వెల్లడించింది. వచ్చే ఏడాది అక్టోబర్ 2న ఇది విడుదల కానున్నట్లు తెలుపుతూ వీడియో పంచుకుంది. మరోవైపు దీని మలయాళం వెర్షన్ షూటింగ్ ఇప్పటికే పూర్తయిన విషయం తెలిసిందే. త్వరలోనే దాని విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది



### డిసెంబర్ 27న సల్మాన్ ఖాన్
## బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ టీజర్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. వార్ డ్రామా వస్తోన్న ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ చిత్రాంగద సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. భారత దేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ మూవీ వస్తోంది. తాజాగా ఈ మూవీ టీజర్‌కు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ టీజర్‌ను డిసెంబర్ 27న లాంచ్ చేయనున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్. ఈ మూవీలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో కనిపించబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. కాగా దీనిపై మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కాంబోలో వస్తోన్న తొలి సినిమా ఇది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787